# జ్ఞాన చంద్రుడు మరియు జ్ఞాన సితారల యొక్క మెరుపు...... 2-1-78

పిల్లలను సర్వ శ్రేష్ఠ అదృష్ట వంతులుగా, వర్తమానం మరియు భవిష్యత్తులో సింహాసనాధికారులుగా, పదమాపతులుగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు:-

బాప్‌దాదా తన ప్రియమైన (లవ్‌లీ) మరియు అదృష్టవంతులైన (లక్కీ) పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో అదృష్టం యొక్క సితార మెరుస్తు చూస్తున్నారు. సాకార సృష్టిలోని ఆత్మలు ఆకాశం వైపు చూస్తారు కానీ ఆకాశానికి కూడా అతీతంగా ఉండే బాబా సాకారీ సృష్టిలో భూమి యొక్క సితారలను చూడటానికి వచ్చారు. ఎలా అయితే చంద్రునితోపాటు సితారల యొక్క మెరుపు చాలా సుందరంగా అనిపిస్తుందో అలాగే బ్రహ్మ చంద్రుడు పిల్లలు అంటే నక్షత్రాలతో అలంకరించబడతారు. తల్లి స్నేహం, పిల్లల స్నేహం కంటే ఎక్కువ ఉంటుందా లేక పిల్లల స్నేహం తల్లి స్నేహం కంటే ఎక్కువ ఉంటుందా? అంటే బ్రహ్మకి ఎక్కువా లేక బ్రాహ్మణులకి ఎక్కువా? ఎవరికి ఎక్కువ? పిల్లలు ఆటలలో వడిపోతే తల్లిని మర్చిపోతారు. మరలా తల్లి యొక్క మమత పిల్లలకు జ్ఞాపకం చేయిస్తుంది అలాగే స్నేహం లేకపోతే పిల్లలకి ఏమీ ప్రాప్తి ఉండదు.

ఈరోజు అమృతవేళ విశేషంగా ఈ సమయంలో మధువనంలో సంఘటితంగా వచ్చిన ఆత్మలు బాబా యొక్క స్మృతితో పాటు బ్రహ్మ తల్లి యొక్క స్మృతిలో ఎక్కువగా ఉన్నారు. ఈరోజు వతనంలో కూడా సూర్యుడైన శివబాబా గుప్తంగా ఉన్నారు కానీ చంద్రుడు అంటే బ్రహ్మ పెద్ద తల్లి తన బ్రాహ్మణ పిల్లలను లేదా సితారలను కలుసుకోవటంలో లవలీనం అయ్యి ఉన్నారు. ఈరోజు వతనంలో ఏమి దృశ్యం ఉంది? తల్లి, తండ్రి మరియు పిల్లల యొక్క సంభాషణ సదా నడుస్తుంది కానీ ఈరోజు తల్లి తండ్రికి ఏమి సంభాషణ జరిగిందో తెలుసా?

ఈరోజు అమృతవేళ బ్రహ్మ విశేషంగా పిల్లల యొక్క స్నేహంలో ఉన్నారు ఎందుకంటే మధువనం సాకారి బ్రహ్మ యొక్క కర్మ భూమి, సేవా భూమి లేదా తల్లి, తండ్రి ఇద్దరు సాకారంలో పిల్లలను కలుసుకునే భూమి. ఇలా స్వయం యొక్క తనువు మరియు మనస్సు ద్వారా అలంకరింపబడిన ఈ భూమిపై ఉన్న మెరుపును చూసి ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబాకు లేదా తల్లికి సాకార రూపంలో ఉన్న సాకారి సృష్టి జ్ఞాపకం వచ్చింది. బ్రహ్మ అన్నారు - చంద్రుడు సితారలతో సమాన రూపంలో కలుసుకునే సమయం ఇంకా ఎంత ఉంది? అని. అంటే వ్యక్తం మరియు అవ్యక్త రూపం యొక్క కలయిక ఎంత వరకు అని. సమాధానం ఏమి లభించి ఉంటుంది?

బాబా చెప్పారు - అందరు తయారైపోయారు అని తల్లి చెప్పేంత వరకు అని. అందువలన బ్రహ్మాబాబాను పరిక్రమణకు పంపించారు. నలువైపుల చక్రం తిరుగుతు ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క ఆత్మీయతని చూసారు. అలా చక్రం తిరిగిన తర్వాత మరలా వతనంలో ఆత్మిక సంభాషణలో బ్రహ్మ అన్నారు - నా పిల్లలు లక్ష్యంలో నెంబర్ వన్, అందరు సమయం కోసం ఎదురుచూస్తున్నారు, సమయం వస్తే అందరు తయారైపోతారు అని. అప్పుడు బాబా అన్నారు-"రాజధాని తయారైపోయిందా?' అని. బ్రహ్మ ఈరోజు బ్రాహ్మణ పిల్లల వైపు తీసుకువెళ్తున్నారు. 16,108మాల తయారైపోయింది అని బ్రహ్మ చెప్పారు. బ్రాహ్మణుల సంఖ్య ఎంత అని చెప్తున్నారు? 50 వేల మందిలో 16,108 మంది రారా? మణులు తయారే, కానీ నెంబర్ వారీగా గ్రుచ్చటం యొక్క చివరి ఘడియ మిగిలి ఉంది. మణులు నిర్ణయించబడిపోయారు కానీ స్థానం నిర్ణయించబడలేదు.

Created by Universal Document Converter

స్థానంలో చివరి వారు కూడా ముందుకు వచ్చేస్తారు. ఇలా ఈరోజు బ్రహ్మాబాబా 16,108 మణులను అంటే సహయోగీ ఆత్మల అదృష్టం యొక్క రేఖను నిర్ణయించారు. అందువలననే భాగ్యవిధాత లేదా భాగ్యాన్ని పంచేవాడు అని బ్రహ్మనే అంటారు. మరియు స్మృతిచిహ్న రూపంలో కూడా జన్మదినం, నామకరణం, జన్మపత్రం కూడా బ్రాహ్మణులే తయారుచేస్తారు. ఈరోజు బ్రహ్మాబాబా 16,108 మణుల యొక్క నిశ్చితమైన అదృష్టాన్ని వినిపించారు. మీరందరు కూడా దానిలో ఉన్నారు కదా!

ఈరోజు విశేషంగా బ్రహ్మ ద్వారా దేశ, విదేశీ పిల్లల యొక్క మహిమ యొక్క గుణగానం జరుగుతుంది. ఎలా అయితే ఆదిలో వచ్చిన పిల్లల భాగ్యానికి మహిమ ఎలా ఉందో అలాగే అవ్యక్తరూపంలో పాలన తీసుకుంటున్న క్రొత్త పిల్లలకు కూడా అంత మహిమ ఉంటుంది. ఆదిలో ఎవరి జీవితం యొక్క ప్రత్యక్ష ప్రభావం లేదు, కేవలం ఒక బాబా యొక్క స్నేహమే ఉదాహరణ. భవిష్యత్తులో ఏమి అవుతుంది, ఇది కూడా స్పష్టంగా తెలియదు, గుప్తంగా ఉండేది కానీ ఆత్మలు దీపానికి పూర్తి ఆహుతి అయిపోయారు. ఇప్పుడు క్రొత్త పిల్లల ముందు అనేక జీవితాల యొక్క ఉదాహరణ ఉంది. ఆది, మధ్య, అంత్యాలు స్పష్టంగా ఉన్నాయి. 84 జన్మల జన్మపత్రం స్పష్టంగా ఉంది. పురుషార్థం మరియు ప్రాలబ్ధం రెండు స్పష్టంగా ఉన్నాయి కానీ బాబా అవ్యక్తంగా ఉన్నారు. బాబా యొక్క పాలన అవ్యక్తరూపంలో ఉన్నా కానీ వ్యక్తరూపం యొక్క అనుభవం చేయిస్తుంది. అవ్యక్తాన్ని వ్యక్తంగా అనుభవం చేసుకోవటం, సమీపంగా, తోడుగా ఉన్నట్లు అనుభవం చేసుకోవటం ఇదే క్రొత్త పిల్లల యొక్క అద్భుతం. ఎలా అయితే ఆదిలోని పిల్లలు అద్భుతాలు చేసారో అలాగే చివర వచ్చినా కానీ ముందుకు వెళ్ళిపోయే పిల్లలది కూడా అద్భుతమే. ఇలా అద్భుతం యొక్క గుణగానం చేస్తున్నారు. ఈరోజు యొక్క ఆత్మిక సంభాషణ విన్నారా?

నిందల మాలలు కూడా చాలా ఎక్కువగానే ఉన్నాయి. ఈ నిందల మాలలను బ్రహ్మాబాబా స్నేహ రూపంగా తయారుచేసుకుంటున్నారు. ఈ రోజు విశేషంగా బ్రహ్మాబాబా పిల్లల స్నేహంలో ఇమిడి ఉన్నారు అని చెప్పాను కదా! స్నేహ మూర్తిగా ఉంటూ కూడా డ్రామా అనే సీట్‌పై సెట్ అయ్యి ఉన్నారు. అందువలనే స్నేహాన్ని ఇముడ్చుకుంటున్నారు. మీరు కూడా సాగరుని పిల్లలు అంటే ఇముడ్చుకునేవారే కదా! చూపించగలుగుతున్నారు కూడా మరియు లీనం చేసుకోగలుగుతున్నారు కూడా! గుప్తంగా ఉంచటం మరియు ప్రత్యక్షం చేయటం రెండు మంచిగా తెలుసు కదా! ఎందుకంటే మీరు హీరో పాత్ర ధారులు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ రూపం కావాలంటే ఆ రూపాన్ని ధారణ చేయగలుగుతున్నారు అంటే పాత్రను అభినయించగలుగుతున్నారు. మంచిది.

**ఈవిధంగా సదా స్నేహి, సర్వ శక్తులతో సంపన్నులు, సదా అతీతంగా మరియు అతి ప్రియంగా ఉండేవారికి, సదా తమ మెరుస్తున్న అదృష్ట సితారను చూసుకునే సర్వ శ్రేష్ఠ అదృష్టవంతులకు, వర్తమానం మరియు భవిష్య సింహాసనాధికారులకు, పదమాపతులకు, సెకనులో స్వయాన్ని, సర్వులను పరివర్తన చేసే విశ్వకళ్యాణకారి పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# విదేశీ బాబా విదేశీ పిల్లలతో కలయిక.....7-1-78

అవినాశి సంతోషం లేక అతీంద్రియ సుఖం ఇచ్చేవారు, మాయ ప్రూఫ్‌గా తయారుచేసే బాప్‌దాదా విదేశీ పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు విదేశీ బాబా ఈ సాకార ప్రపంచంలో విదేశీ పిల్లలను కలుసుకోవటానికి వచ్చారు. ఇద్దరు విదేశీయులే. ఈరోజు విశేషంగా విదేశీ పిల్లలను కలుసుకునేటందుకు ఎందుకు వచ్చారు, మీ విశేషతను తెలుసుకుంటున్నారా? ఏ విశేషత కారణంగా బాబా కూడా విశేష రూపంలో వచ్చారు! విదేశీయులలో ఏ విశేషత ఉంది? బాబాకు తెలుసు, నా కల్పపూర్వం పిల్లలే ఈ వ్యక్త దేశంలో దూరంగా భిన్న భిన్న నామాలు, రూపాలు , ధర్మాలలోకి వెళ్ళిపోయారు వారే మరలా తిరిగి బాబాను, పరివారాన్ని కలుసుకునేటందుకు తమ అసలైన స్థానానికి చేరుకున్నారు అని. ఇలా అనుభవం అవుతుందా? మీకు ఎంతగా బాబాను, మీ పరివారాన్ని పొందిన సంతోషం ఉందో దాని కంటే ఎక్కువగా బాబాకు సంతోషంగా ఉంది. ఎందుకంటే పిల్లలే ఇంటికి శృంగారం అని బాబాకు తెలుసు. ఎలా అయితే ఏ వ్యక్తి కానీ, స్థానం కానీ శృంగారం లేకుండా మంచిగా అనిపించదో అదేవిధంగా బాబాకు కూడా పిల్లల యొక్క శృంగారం లేకుండా మంచిగా అనిపించదు. విదేశీ ఆత్మలలో ఒక విశేషత కారణంగా బాబాకు విశేషంగా ప్రేమ ఉంది. ఆ విశేషత ఏమిటి? భారతదేశంలో ఒక ఆట ఆడుతూ ఉంటారు, అది ఏమిటంటే ఏవో కొన్ని వస్తువులు బట్టలో దాచిపెడతారు. ఆ దాచి పెట్టిన వస్తువులను ఒకసారి తీసి పిల్లలకు చూపించి మరలా బట్టలో దాచి పెడతారు, అప్పుడు పిల్లల బుద్ధికి పరిక్ష పెడతారు, ఆ చూసిన వస్తువులు ఏమిటో, ఎన్నో చెప్పాలి. ఎవరు ఏ వస్తువులు ఎన్ని అనేది గుర్తు పెట్టుకుని చెప్తారో వారికి నెంబర్ లభిస్తుంది. ఇలా బుద్ధికి సంబంధించిన ఆట పిల్లల చేత ఆడిస్తారు అలాగే విదేశీ పిల్లలు కూడా రకరకాలైన ధర్మాలు, రకరకాలైన_ఆచారవ్యవహారాలు,_రకరకాలైన జీవిత విధానాలనే ఈ కవర్లలో దాచిపెట్టబడి ఉన్న బాబాని ఎవరు, ఎలా ఉంటారో అలా తెలుసుకున్నారు. ఈ బుద్ధి యొక్క అద్భుతం కారణంగానే విదేశీ పిల్లలతో బాబాకు విశేష స్నేహం ఉంది. అర్థమైందా?

ఈ బుద్ధి యొక్క ఆటలో కోట్లలో కొద్దిమందే పాస్ అయ్యారు, అటువంటి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. మీరందరుకూడా సంతోషిస్తున్నారా! బాబా ఎక్కువ సంతోషిస్తున్నారా లేక మీరు ఎక్కువ సంతోషిస్తున్నారా? సదా "పొందవలసిందేదో పొందాము" అనే సంతోషం యొక్క పాట పాడుతూ ఉండండి - ఈ సంతోషంలో ఉండటం ద్వారా ఏ విధమైన అలజడి, ఉదాశీనత రాదు అంటే మాయ ప్రూఫ్‌గా అయిపోతారు. మీ ఉదాహరణ బాప్‌దాదా అందరికీ చూపించే విధమైన మాయాప్రూఫ్‌గా అవ్వండి. ఇలా ఉదాహరణగా అయ్యారా? విశ్వం ముందు బాప్‌దాదా మమ్మల్ని పెట్టే విధంగా ఉదాహరణగా అయ్యాము అని ఎవరు అనుకుంటున్నారు? ఎవరెడీగా ఉన్నారా? రడీగా కాదు. ఎందుకంటే విదేశీ పిల్లలకు ఒక విశేష లిఫ్ట్ కూడా ఉంది అది ఏమిటంటే, స్వయాన్ని విశ్వం ముందు ప్రఖ్యాతి చేసుకుని బాబా పరిచయాన్ని ఇస్తున్నారు. ఈ సేవ చేయటం ద్వారా అదనపు మార్కులు లభిస్తాయి. ఇటువంటి సేవ చేసారా లేక చేయాలా? భారతవాసీయులు మిమ్మల్ని చూసి వీరు బాబాని గుర్తించారు కానీ మేము గుర్తించలేదు అని అర్థం చేసుకుంటారు. మీరు గ్రహించిన ముఖాన్ని చూసి భారతవాసీయులు మేము మా భాగ్యాన్ని పోగొట్టుకున్నాం అని పశ్చాత్తాప పడతారు. అందువలనే మీరందరు సేవకు



Created by Universal Document Converter

నిమిత్తులు. కండి. ఇప్పుడు ఢిల్లీ కాన్ఫరెన్స్‌లో కూడా విదేశాలనుండి వచ్చిన మీ పిల్లలందరిలో విశేషంగా ఏ ఆత్మను ఎవరు చూసినా ప్రతి ఒక్కరి ముఖం ద్వారా బాబా ద్వారా లభించిన అవినాశి సంతోషం, అతీంద్రియ సుఖం యొక్క, అవినాశి శాంతి యొక్క మెరుపు కనిపించాలి. మీ అందరి ముఖం బాబా ద్వారా లభించిన వారసత్వాన్ని చూపించే దర్పణంగా అవ్వాలి. ఇలా సేవ చేసేవారికి బాప్‌దాదా ద్వారా విశేషమైన మార్కుల యొక్క బహుమతి లభిస్తుంది. ఈ సేవ సహజమే కదా లేక కష్టమా?

ఎలా అయితే ఎటువంటి లైట్ అయినా తప్పకుండా తన వైపు ఆకర్షించుకుంటుందో అలాగే ఆత్మలైన మీరందరు కూడా లైట్, మైట్ స్వరూపులు. బాబా వైపు ఆకర్షితం చెయ్యండి. కాన్ఫరెన్స్‌లో ఏ సేవ చేయాలో అర్థమైందా? విదేశాలలో ఉండే పిల్లల దగ్గరకు మాయ వస్తుందా? భయపడేవారు కాదు కదా? ప్రతిజ్ఞ చేసేవారే కదా? మాయకు 'రా వచ్చి వీడ్కోలు తీసుకుని వెళు ్ళ అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా! మాయ రావటం అంటే అనుభవీలుగా అవ్వటం. అందువలన మాయకు ఎప్పుడు భయపడకూడదు. భయపడితే అది కూడా విరాటరూపం ధరిస్తుంది. భయపడకపోతే నమస్కారం చేస్తుంది. మాయ ఏమీ కాదు, కాగితం పులి. కాగితపు పులికి భయపడేవారా? విరాటరూపం ధరిస్తుంది కానీ శక్తిహీనమైనది. ఎలా అయితే ఇక్కడ కూడా భయంకరమైన ముఖాలు తగిలించుకుని భయపెడతారు కదా కానీ లోపల మనిషే ఉంటారు. బయటి కవరు తీసేస్తే భయం ఏమీ ఉండదు. కానీ ఒకవేళ బయటి రూపాన్ని చూసి భయపడితే ఫెయిల్ అయిపోతారు. మాయతో ఓడిపోవటం ఎక్కువగా ఉంటుందా? విజయం పొందటం ఎక్కువగా ఉంటుందా?

విదేశాల నుండి వచ్చిన పిల్లలలో "మేము 108 మాలలో మణులం" అని ఎవరు భావిస్తున్నారు! నిశ్చయానికి విజయం లభిస్తుంది. ఎప్పుడు కూడా లక్ష్యాన్ని బలహీనం చేసుకోకూడదు. మేమే కల్ప పూర్వం విజయీలుగా అయ్యాము మరియు సదా అవుతాము అని సదా శ్రేష్ఠ లక్ష్యం ఉంచుకోవాలి అప్పుడు సదా స్వయాన్ని విజయీ రత్నంగానే అనుభవం చేసుకుంటారు.

చాలా దేశాల నుండి వచ్చారు. ఏ, ఏ దేశాల నుండి బాబా పిల్లలు వచ్చారో ఆ స్థానాలకు కూడా గొప్పతనం ఉంటుంది. ఆ స్థానం కూడా ఏదో ఒక రూపంలో స్మృతిచిహ్నంగా అవుతుంది. మీరు విశేషంగా ఆ స్థానాలలో చక్రం తిరుగుతూ ఉంటారు. (కరెంటు పోయింది) ఎలా అయితే స్థూల వస్త్రాన్ని తీసేస్తామో అలాగే ఈ దేహాభిమానంఅనే వస్త్రాన్ని కూడా ఒక్క సెకనులో తీసేయాలి ఇలా అశరీరీ స్థితి ఇంత సహజంగా ఉండాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు ధారణ చేయాలి మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు అతీతంగా అయిపోవాలి. కానీ ఏ రకమైన బంధనాలు లేనప్పుడే ఈ అభ్యాసం అవుతుంది. ఒకవేళ మనసా సంకల్పంలో అయినా బంధన ఉంటే అతీతం కాలేరు. ఎలా అయితే ఏదైనా బిగువైన వస్త్రం ఉంటే దానిని సహజంగా మరియు త్వరగా తీయలేరు అలాగే మనసా, వాచా, కర్మణా, సంబంధంలో తగుల్పాటు ఉంటే అతీతం కాలేరు. ఈవిధమైన అభ్యాసం సహజంగా చేస్తున్నారా! ఏవిధమైన సంకల్పం చేస్తారో ఆ స్వరూపంగా అయిపోండి. సంకల్పంతో పాటు స్వరూపంగా అయిపోతున్నారా? లేక సంకల్పం చేసిన తర్వాత స్వరూపంగా అవ్వటానికి సమయం పడుతుందా? సంకల్పం చేయగానే అశరీరి అయిపోండి. సంకల్పం చేయగానే మాస్టర్ ప్రేమసాగరుని స్థితిలో స్థితులైపోండి మరియు ఆ స్వరూపంగా

Created by Universal Document Converter

అయిపోండి. ఇప్పుడు ఈ అభ్యాసాన్ని పెంచుకోండి. ఈ అభ్యాసం ద్వారానే స్కాలర్‌షిప్ తీసుకుంటారు. ఇప్పటి వరకు విదేశీయులు ఒక ప్లాన్ ప్రత్యక్షంలోకి తీసుకురాలేదు. ఏ ప్లాన్ ఇచ్చానో గుర్తు వచ్చిందా? ఇప్పుడు భారతదేశం యొక్క కుంభకర్ణులు బాగా నిద్రపోతున్నారు. ఇప్పుడు కాన్‌ఫ్రెన్స్‌లో బిందువు ఎలా వేస్తారో చూస్తాను. ఎవరైతే పూర్తి నిద్రలో ఉంటారో వారిపై నీటిని చిలకరించి నిద్ర లేపాల్సి ఉంటుంది కదా! ఈ పద్ధతిని ప్రత్యక్షంలోకి తీసుకురండి.ఎవరైతే భారతదేశం వారు వస్తారో వారు మేము కూడా మేల్కోవాలి, తయారవ్వాలి అని అనుకోవాలి. అందరికి అనుకోకుండానే ఆ ధ్వని వైపు ధ్యాస వెళ్ళాలి. ఏ వైపు నుండైనా ఇలా ఎవరైనా తయారు చేసారా?

అందరి సేవా స్థానాలు నడుస్తున్నాయా? అందరు స్వయం మరియు సేవలో సంతుష్టంగా ఉన్నారా? మీరు చాలా అదృష్టవంతులు. మేము చాలా ప్రియమైన అల్లారుముద్దు బిడ్డలం అని భావిస్తున్నారా? అన్ని సేవాకేంద్రాలలో పరుగులో నెంబర్ వన్ ఎవరు? ప్రతి దేశానికి విశేషత ఉంది. లండన్ అయితే నిమిత్తమైన కారణంగా ప్లానింగ్ సెంటర్‌గా అయ్యింది. ఈ విశేషత కారణంగా లండన్‌ను నెంబర్ వన్ అంటారు. కానీ సేవాధారులుగా మరియు ధ్వనిని వ్యాపింపచేసే విశేషమైన క్వాలిటీ సేవలో గయానా నెంబర్ వన్. సంఖ్య లెక్కలో అయితే మారీషియస్ నెంబర్ వన్. అన్నీ సహిస్తూ, పరిస్థితులను దాటడంలో, అలజడి పరిస్థితులలో కూడా అచంచలంగా ఉండటంలో లుసాకా నెంబర్‌వన్. ఆస్ట్రేలియాకు కూడా విశేషత ఉంది. ఒక్కొక్క దీపం ద్వారా అనేక దీపాలను వెలిగించి దీపమాల చేయటంలో నెంబర్ వన్. ఆస్ట్రేలియా ఇంకా ముందుకు వెళ్తుంది. ప్లానింగ్ బుద్ధి కూడా మరియు ప్లాన్స్ కూడా చాలా బాగా తయారు చేస్తారు.ఆ పద్ధతులన్నీ ప్రత్యక్షంలోకి తీసుకువస్తే లండన్ కంటే కూడా నెంబర్ వన్ అయిపోతుంది. కానీ ఇప్పుడు ఆ పాన్స్ బుద్ధి వరకే ఉన్నాయి,ప్రత్యక్షంలోకి తీసుకురాలేదు

ఒక్కొక్కరత్నం విలువైనది కానీ మీ విలువను వేదిక వరకు తీసుకురాలేదు. ఇది మారియావారు చేయగలరు అని బాబా యొక్క ఆశ. త్యాగం మరియు తపస్య అనే డ్రెస్ ధరించి వేదికపైకి వస్తే విజయం మీ మెడలో హారంగా అయిపోతుంది. సేవ చేసి ఎవరోకరిని మీ వెంట భారతదేశానికి తీసుకురండి. ఆస్ట్రేలియా యొక్క భూమి కూడా మంచిది.

జర్మనీ నుండి కూడా ధ్వనిని వ్యాపింపచేసే ఆత్మలు వస్తారు. శ్రమ బాగా చేస్తున్నారు. ఇప్పుడు అక్కడి నుండి కూడా ఎవరోకరు ప్రత్యక్ష ఉదాహరణగా అవ్వాలి. వారిని ఎదురుగా చూస్తూనే ఆత్మలకు విశేషమైన ప్రేరణ లభించాలి కానీ ధైర్యం మరియు ఉల్లాసంలో నెంబర్ వన్. లేస్టర్ లండన్‌తో ఉంది. లేస్టర్ వారిది కూడా అద్భుతం. లేస్టర్‌లో నిశ్చయబుద్ధి విజయంతి పిల్లలు చాలా మంచిగా ఉన్నారు. పరివారంవారికి ఉదాహరణ ఇవ్వటానికి చాలా బాగా తయారయ్యారు. బాప్‌దాదా మనస్సుకి ఇష్టమైనవారు. నైరోబీ, బులవాయా వారు తీవ్ర పురుషార్థులు, సంలగ్నతలో నిమగ్నమవ్వటంలో తక్కువ కాదు. ముందు నెంబరులోఉన్నారు. దీపం యొక్క దీపపు పురుగులుగా అయ్యే ఉదాహరణ ప్రత్యక్షంలో చూసారు కదా! అక్కడ నిమిత్తంగా అయిన ఆత్మలు ఎక్కడైనా తన అనుభవాన్ని వినిపిస్తే వారి మాట కూడా కొదిగ్గా పని చేస్తుంది. హాంకాంగ్ యొక్క భూమిలో కూడా స్నేహి, సహయోగి ఆత్మల విశేషత ఉంది మరియు శక్తిశాలి ఆత్మలు కూడా హాంకాంగ్ భూమిలో ఉన్నారు కానీ ఇప్పుడు దాగి ఉన్నారు. సమయం వచ్చినప్పుడు హాంకాంగ్‌లో దాగి ఉన్న రత్నాలు మీ అందరి ముందు కనిపిస్తారు. ప్రతి ఒక్క విదేశీ సేవా

Created by Universal Document Converter

కేంద్రానికి ఎవరి విశేషత వారికి ఉంది. అందువలన అందరు నెంబర్ వన్. కెనడా కూడా ఇప్పుడు దీనిలో నెంబర్ తీసుకుంటుంది. రడీ అవుతుంది. కెనడా భూమిలో కూడా విశేషత ఉంది. అక్కడి నుండి ఎవరైనా ఒకరు వచ్చినా సహజంగాను ఒకరు అనేకులను తీసుకు వస్తారు.నమ్మకదారులు. ఒకరు వచ్చినా ఇక ఆలస్యం అవ్వదు.చివర వచ్చినా వేగంగా ముందుకి వెళ్ళిపోతారు. శ్రమ కూడా మంచిగా చేస్తున్నారు, సంలగ్నత కూడా మంచిగా ఉంది. శుభ భావన కూడా మంచిగా ఉంది. శుభ భావన తప్పకుండా ఫలాన్ని ఇస్తుంది.

జానకి దాదీదే అద్భుతం. విదేశ భూమిలో సదా ఉత్సాహ, ఉల్లాసాలు పెంచడానికి నిమిత్తమయ్యారు. సహయోగి హస్తాలు చాలా బాగున్నారు. వినాశన సమయం సమీపంగా వచ్చేసరికి వాతావరణాన్ని చూసి మాకు బాబా పరిచయాన్ని ఇచ్చిన ఫరిస్తాలు ఎవరు? అని సందేశం ఇచ్చినవారిని వెతుకుతారు.సేవలో ఎక్కడ పాదం పెట్టినా అక్కడ సఫలత లభించకపోవటమనేది ఉండదు. కొన్ని భూములు త్వరగా ఫలితాన్ని ఇస్తాయి, కొన్ని భూములు ఫలించడానికి సమయం పడుతుంది కానీ ఫలం తప్పకుండా ఇస్తుంది.

**ఎలా అయితే భారతదేశంలో రైలులో వెళ్తూ ఉంటే మధ్య,మధ్యలో మన సేవాకేంద్రాలు ఉంటాయో అదేవిధంగా విమానం కూడా ఎక్కడెక్కడ ఆగుతుందో అక్కడ సేవాకేంద్రం ఉండాలి. విదేశీ ఆత్మల పరుగు మంచిగా నడుస్తుంది, జరగవలసిందే. మంచిది.**

## ఎదురు చూడటానికి బదులు తయారుకండి ......13-1-78

కళ్యాణకారి, మహాదాని, మహావరదానిగా తయారు చేసే దయాసాగరుడైన
తండ్రి తన పిల్లలతో మాట్లాడుతున్నారు:

ఈరోజు బాబా పిల్లలను చూసి సదా సంతోషిస్తున్నారు. ప్రతి బిడ్డ వర్తమాన సమయంలో విశ్వంలో సర్వాత్మల కంటే శ్రేష్టమైనవారు మరియు భవిష్యత్తులో కూడా విశ్వం ద్వారా పూజ్యనీయులు. ఇలా సర్వ శ్రేష్ట మహిమకు మరియు పూజకు యోగ్యమైన యోగి ఆత్మలు, జ్ఞాని ఆత్మలు, సదా విశ్వ సేవాధారులు, బాప్‌దాదా యొక్క స్నేహంలో మరియు సహయోగిగా ఉండేవారు - ఇటువంటి పిల్లలను చూసి బాబాకి ఎంత సంతోషంగా ఉంటుంది! నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ చివరి నెంబర్ మణి కూడా విశ్వం ముందు మహాన్. ఇలా మీ యొక్క గొప్పతనాన్ని, మహిమని తెలుసుకుంటూ నడుస్తున్నారా లేక నడుస్తూ, నడుస్తూ స్వయాన్ని సాధారణంగా భావిస్తున్నారా? అలౌకిక తండ్రి ద్వారా లభించిన అలౌకిక జన్మ, అలౌకిక కర్మ సాధారణమైనది కాదు. చివరి నెంబర్ మణిని కూడా ఈరోజు వరకు భక్తాత్మలు తమ కళ్ళలో పెట్టుకుంటున్నారు. ఎందుకంటే చివరి నెంబర్ కూడా బాప్‌దాదా యొక్క నయన సితార, కంటి వెలుగు.అటువంటి కంటి రత్నాలను ఇప్పటి వరకు కళ్ళలో పెట్టుకుంటున్నారు. మీ శ్రేష్ట భాగ్యాన్ని తెలుసుకుంటూ, వర్ణన చేస్తూ కూడా అజ్ఞానులుగా కావద్దు. ఒకసారి మనస్సుతో, సత్యమైన హృదయంతో స్వయాన్ని బాబా బిడ్డగా నిశ్చయం చేసుకుంటే ఆ ఒక్క సెకను యొక్క మహిమ మరియు ప్రాప్తి చాలా గొప్పది. స్వయంగా (డైరెక్ట్) బాబాకి బిడ్డగా అవ్వటం ఎంత గొప్ప లాటరీయో తెలుసా? ఒక సెకనులో శూద్ర సంస్కారం నుండి బ్రాహ్మణుల సంస్కారంలోకి వచ్చేస్తారు. ప్రపంచం


Created by Universal Document Converter

కేంద్రానికి ఎవరి విశేషత వారికి ఉంది. అందువలన అందరు నెంబర్ వన్. కెనడా కూడా ఇప్పుడు దీనిలో నెంబర్ తీసుకుంటుంది. రడీ అవుతుంది. కెనడా భూమిలో కూడా విశేషత ఉంది. అక్కడి నుండి ఎవరైనా ఒకరు వచ్చినా సహజంగాని ఒకరు అనేకులను తీసుకు వస్తారు.నమ్మకదారులు. ఒకరు వచ్చినా ఇక ఆలస్యం అవ్వదు.చివర వచ్చినా వేగంగా ముందుకి వెళ్ళిపోతారు. శ్రమ కూడా మంచిగా చేస్తున్నారు, సంలగ్నత కూడా మంచిగా ఉంది. శుభ భావన కూడా మంచిగా ఉంది. శుభ భావన తప్పకుండా ఫలాన్ని ఇస్తుంది.

జానకి దాదీదే అద్భుతం. విదేశ భూమిలో సదా ఉత్సాహ, ఉల్లాసాలు పెంచడానికి నిమిత్తమయ్యారు. సహయోగి హస్తాలు చాలా బాగున్నారు. వినాశన సమయం సమీపంగా వచ్చేసరికి వాతావరణాన్ని చూసి మాకు బాబా పరిచయాన్ని ఇచ్చిన ఫరిస్తాలు ఎవరు? అని సందేశం ఇచ్చినవారిని వెతుకుతారు.సేవలో ఎక్కడ పాదం పెట్టినా అక్కడ సఫలత లభించకపోవటమనేది ఉండదు. కొన్ని భూములు త్వరగా ఫలితాన్ని ఇస్తాయి, కొన్ని భూములు ఫలించడానికి సమయం పడుతుంది కానీ ఫలం తప్పకుండా ఇస్తుంది.

**ఎలా అయితే భారతదేశంలో రైలులో వెళ్తూ ఉంటే మధ్య,మధ్యలో మన సేవాకేంద్రాలు ఉంటాయో అదేవిధంగా విమానం కూడా ఎక్కడెక్కడ ఆగుతుందో అక్కడ సేవాకేంద్రం ఉండాలి. విదేశీ ఆత్మల పరుగు మంచిగా నడుస్తుంది, జరగవలసిందే. మంచిది.**

## ఎదురు చూడటానికి బదులు తయారుకండి ......13-1-78

కళ్యాణకారి, మహాదాని, మహావరదానిగా తయారు చేసే దయాసాగరుడైన
తండ్రి తన పిల్లలతో మాట్లాడుతున్నారు:

ఈరోజు బాబా పిల్లలను చూసి సదా సంతోషిస్తున్నారు. ప్రతి బిడ్డ వర్తమాన సమయంలో విశ్వంలో సర్వాత్మల కంటే శ్రేష్టమైనవారు మరియు భవిష్యత్తులో కూడా విశ్వం ద్వారా పూజ్యనీయులు. ఇలా సర్వ శ్రేష్ట మహిమకు మరియు పూజకు యోగ్యమైన యోగి ఆత్మలు, జ్ఞాని ఆత్మలు, సదా విశ్వ సేవాధారులు, బాప్‌దాదా యొక్క స్నేహంలో మరియు సహయోగిగా ఉండేవారు - ఇటువంటి పిల్లలను చూసి బాబాకి ఎంత సంతోషంగా ఉంటుంది! నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ చివరి నెంబర్ మణి కూడా విశ్వం ముందు మహాన్. ఇలా మీ యొక్క గొప్పతనాన్ని, మహిమని తెలుసుకుంటూ నడుస్తున్నారా లేక నడుస్తూ, నడుస్తూ స్వయాన్ని సాధారణంగా భావిస్తున్నారా? అలౌకిక తండ్రి ద్వారా లభించిన అలౌకిక జన్మ, అలౌకిక కర్మ సాధారణమైనది కాదు. చివరి నెంబర్ మణిని కూడా ఈరోజు వరకు భక్తాత్మలు తమ కళ్ళలో పెట్టుకుంటున్నారు. ఎందుకంటే చివరి నెంబర్ కూడా బాప్‌దాదా యొక్క నయన సితార, కంటి వెలుగు.అటువంటి కంటి రత్నాలను ఇప్పటి వరకు కళ్ళలో పెట్టుకుంటున్నారు. మీ శ్రేష్ట భాగ్యాన్ని తెలుసుకుంటూ, వర్ణన చేస్తూ కూడా అజ్ఞానులుగా కావద్దు. ఒకసారి మనస్సుతో, సత్యమైన హృదయంతో స్వయాన్ని బాబా బిడ్డగా నిశ్చయం చేసుకుంటే ఆ ఒక్క సెకను యొక్క మహిమ మరియు ప్రాప్తి చాలా గొప్పది. స్వయంగా (డైరెక్ట్) బాబాకి బిడ్డగా అవ్వటం ఎంత గొప్ప లాటరీయో తెలుసా? ఒక సెకనులో శూద్ర సంస్కారం నుండి బ్రాహ్మణుల సంస్కారంలోకి వచ్చేస్తారు. ప్రపంచం

Created by Universal Document Converter

మారిపోతుంది, సంస్కారాలు మారిపోతాయి. ఒక సెకను యొక్క ఆటలో దృష్టి, వృత్తి, స్మృతి అన్నీ మారిపోతాయి. ఇటువంటి శ్రేష్ఠ సెకనుని మర్చిపోతున్నారా? ప్రపంచం వారు ఇప్పటి వరకు మర్చిపోలేదు. మీరు చక్రం తిరుగుతూ మారిపోయారు కానీ ప్రపంచంవారు మర్చిపోలేదు. మీ భాగ్యాన్ని వర్ణన చేస్తూ ఎంత సంతోష పడుతున్నారంటే భగవంతుడే లభించారు అని అనుకుంటున్నారు. ప్రపంచం వారే మర్చిపోనప్పుడు మీరు స్వయం అనుభవీమూర్తులు, సర్వప్రాప్తులు అనుభవం చేసుకునే ఆత్మలు మరలా ఎందుకు మర్చిపోతున్నారు? మర్చిపోవాలనుకోవటం లేదు కానీ మర్చిపోతున్నారు.

ఈ క్రొత్త సంవత్సరంలో బాప్‌దాదాకి ఏమి నవీనత చూపిస్తారు! ఇప్పుడు ఏదైతే సమయం ఇచ్చారో దానిననుసరించి అందరు సంపూర్ణంగానే కనిపిస్తున్నారు. 77 సంవత్సరంలోఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో ఆ లక్ష్యాన్ని అనుసరించి బ్రాహ్మణాత్మలందరు తమ పురుషార్ధాన్ని సంపన్నం చేసకోవాలి. మీరు పరివర్తనకు తయారుగా ఉన్నారు కదా! ఇప్పుడు లభించిన సమయం బ్రాహ్మణాత్మలకు స్వపురుషార్థం కోసం కాదు కానీ ప్రతి సంకల్పం, ప్రతి మాట ద్వారా దాత పిల్లలైన మీరు విశ్వాత్మలకు ఖజానాలు ఇచ్చేటందుకు లభించింది. ఈ అదనపు సమయం స్వ పురుషార్థం కోసం కాదు, కానీ ఇతరులకు ఇచ్చే సమయం, గుణాలు, సర్వ ఖజానాలు ఇతరులకు ఇచ్చేటందుకు లభించింది. బాబా ఏ పని కోసం సమయాన్ని మరియు ఖజానాలన ఇచ్చారో దానికి బదులు స్వయంపట్ల సమయాన్ని, సంపదని ఉపయోగిస్తే తాకట్టు పెట్టిన వస్తువుని మనదిగా భావించినట్లు అవుతుంది. ఈ విశేష సంవత్సరం బ్రాహ్మణాత్మలకు మహాదానిగా, వరదానిగా అయ్యేటందుకు లభించింది. మీరు కార్యక్రమం తయారుచేసుకుంటారు కదా! విశేషంగా ఈ నెల యోగం యొక్క ప్రోగ్రామ్, మరుసటి నెల విశేషంగా సేవా ప్రోగ్రామ్ అని. అలాగే డ్రామా ప్లాన్ అనుసారంగా ఈ విశేష సమయం మహాదానిగా అయ్యేటందుకు లభించింది. ఇప్పటి వరకు పాత భాష, పాత విషయాలు, పాత పద్ధతులు అన్నీ బాగా తెలుసుకున్నారు. కానీ ఈ సంవత్సర సమయం వీటి కోసం కాదు. ఎలాగైతే బాబా ముందు స్వయాన్ని సమర్పణ చేసుకున్నారో అలాగే ఇప్పుడు మీ సమయాన్ని మరియు సర్వ ప్రాప్తులను, జ్ఞానాన్ని, గుణాలను మరియు శక్తులను విశ్వ సేవార్థం సమర్పితం చేయండి. ఏ సంకల్పం వచ్చినా అది విశ్వ సేవార్థం ఉందా అని పరిశీలించుకోండి. ఇలా సేవకి సమర్పితం అవ్వటం ద్వారా స్వయం స్వతహాగానే సంపన్నం అయిపోతారు. ఎలాగైతే మీరు ఏదైనా సేవ యొక్క విశేస కార్యక్రమాన్ని తయారుచేస్తే ఆ విశేష కార్యక్రమంలో బిజీ అయిపోయిన కారణంగా స్వయం యొక్క విశ్రాంతి, స్వయానికి కావలసిన సాధనాలు, నడుస్తూ, నడుస్తూ ఇతరాత్మల ద్వారా వచ్చే చిన్న చిన్న పరీక్షలపై ధ్యాస పెట్టరు, వాటిని తొలగించేస్తారు ఎందుకంటే సదా కార్యాన్ని ఎదురుగా పెట్టుకుంటారు మరియు దానిలోనే నిమగ్నం అయ్యి ఉంటారు. స్వయం కోసం కూడా సమయం ఉపయోగించకుండా విశేషంగా సేవలోనే ఉపయోగిస్తారు. అలాగే ఈ సంవత్సరం ప్రతి సెకను, సంకల్పం సేవార్థంగా భావించి, ఈ కార్యంలో నిమగ్నం అయిపోతే ఏమీ లేనట్లుగా పరిక్షలను దాటేయగలుగుతారు. ఈ విషయం ఏమిటి మరియు ఏమైంది అని సంకల్పంలో కూడా రాదు. స్వయాన్ని సమర్పణ చేసుకోవటం ద్వారా ఈ సేవా సంలగ్నతలో ఈ చిన్న పెద్ద పేపర్స్, పరీక్షలు అన్నీ స్వతహాగానే సమర్పణ అయిపోతాయి. ఎలా అయితే అగ్నిలో వేసిన ప్రతి వస్తువు యొక్క నామరూపాలు మారిపోతాయో అలాగే పరీక్షల నామ,రూపాలు మారిపోయి పరిక్షలు కూడా ప్రాప్తి స్వరూపంగా


Created by Universal Document Converter

అయిపోతాయి. మాయ అనే మాటకు భయపడరు. సదా విజయీగా అయ్యే సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు. మాయని స్వయం యొక్క దాసీగా భావిస్తే దాసీ సేవాధారిగా అవుతుందా లేక భయపడతారా! స్వయం సేవలో సమర్పితం అయిపోతే స్వతహాగానే మాయ సమర్పితం అయిపోతుంది. కానీ సమర్పణ అవ్వటం లేదు అందువలనే మాయ కూడా మంచిగా అవకాశం తీసుకుంటుంది. అవకాశం తీసుకుంటున్న కారణంగా బ్రాహ్మణాత్మలు అవకాశదారులుగా అవుతున్నారు. మాయను అవకాశదారునిగా అవ్వనివ్వకండి. స్వయం సేవ యొక్క అవకాశం తీసుకుని అవకాశదారులుగా అవ్వండి. ఇప్పుడు సమయం ఎందుకు లభించిందో విన్నారా! ఇప్పుడు ఎటువంటి ఫిర్యాదు చేయకూడదు. సమయం యొక్క లెక్కతో ప్రతి ఒక్కరు సంపన్నం అవ్వాలి. సంపన్న ఆత్మ ఎప్పుడు ఫిర్యాదు చేయదు. అయిపోతుంది,అవుతుంది ఇటువంటి భాష మాట్లాడరు. క్రొత్త సంవత్సరం, క్రొత్త భాష, క్రొత్త అనుభవం. పాత వస్తువులని సంభాళించటం మంచిగా అనిపిస్తుంది కానీ ఉపయోగించటం ఇష్టమనిపించదు. మరి మీరు ఎందుకు ఉపయోగిస్తున్నారు? 5000 సంవత్సరాల కోసం దాచి ఉంచుకోండి కానీ పాత వాటితో ప్రీతి ఉంచుకోకండి.

సదా భక్తి ఆత్మలు, బికారీ ఆత్మలు మరియు దాహంతో ఉన్న ఆత్మల ముందు స్వయాన్ని సాక్షాత్తు బాబా సమానంగా, సాక్షాత్కారమూర్తిగా భావించి నడవండి. ఈ ముగ్గురి వరుస చాలా పెద్దది. ఈ వరుసను సమాప్తి చేయటంలో నిమగ్నమవ్వండి. దాహంతో ఉన్నవారి దాహం తీర్చండి, బికారులకు దానం ఇవ్వండి. భక్తి ఆత్మలకి భక్తి యొక్క ఫలంగా బాబాని కలుసుకునే మార్గం చెప్పండి. ఈ వరుసను సంపన్నం చేయటంలో నిమగ్నమై ఉంటే స్వయం యొక్క ఎందుకు అనే వరుస సమాప్తి అయిపోతుంది. సమయం యొక్క నిరీక్షణలో ఉండకండి, మూడు రకాలైన ఆత్మలను సంపన్నంగా తయారుచేయండి. ఇప్పుడు ఇక వినాశనం ఎప్పుడు అవుతుంది అని అడగరు కదా! ఈ వరుసను సమాప్తి చేసేస్తే పరివర్తనా సమయం కూడా సమాప్తి అయిపోతుంది. సంగమయుగం యొక్క సమయం సత్యయుగం కంటే శ్రేష్టంగా అనిపించటం లేదా? అలసిపోయారా? అలసిపోతేనే కదా వినాశనం ఎప్పుడు అవుతుంది అని అడుగుతారు! బాబాకి పిల్లలపై చాలా స్నేహం ఉంది. బాబాకి ఈ కలయిక మంచిగా అనిపిస్తుంది. పిల్లలకు స్వర్గం మంచిగా అనిపిస్తుంది. స్వర్గం అయితే 21 జన్మలు లభిస్తుంది కానీ సంగమయుగం లభించదు. అందువలన అలసిపోకండి. సేవలో నిమగ్నం అయిపోతే ప్రత్యక్ష ఫలాన్ని అనుభవం చేసుకుంటారు. భవిష్య ఫలం అయితే నిశ్చితం అయిపోయింది కానీ ప్రత్యక్ష ఫలం యొక్క అనుభవం, సుఖం మొత్తం కల్పంలో లభించదు. అందువలన భక్తుల యొక్క పిలుపు వినండి. దయా హృదయులుగా అవ్వండి. మహాదాని అయ్యి మహాన్ పుణ్యాత్మ యొక్క పాత్ర అభినయించండి.

**ఈవిధంగా బాబా యొక్క ఆజ్ఞాకారులకు, దృఢ సంకల్పం మరియు సెకనులో ఆజ్ఞాకారి బాబా సమాన విశ్వ కళ్యాణకారులకు, మహాదాని, మహావరదాని, సర్వులని సంపన్నం చేసే సేవలో స్వయాన్ని సేవలో తత్పరులు చేసుకునే వారికి, ఇలా బాబా సమానమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# బాప్‌దాదా యొక్క సేవకి ఫలితం....18-1-78

సదా అతీంద్రియ సుఖం లేదా సంతోషం యొక్క ఊయలలో ఊగింపచేసేవారు,
సుఖ సాగరుడు అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు స్మృతి దినోత్సవం అంటే సమర్థ రోజున పిల్లలందరు తమ సంలగ్నతను అనుసరించి భిన్న భిన్న రూపాలతో స్మృతి చేసారు. బాప్‌దాదా దగ్గరకి నలువైపుల ఉన్న స్నేహి, సహయోగి, శక్తి స్వరూపంగా సంపర్కంలో ఉన్న అన్ని ఆత్మల యొక్క అన్ని రకాలైన స్మృతి వతనం వరకు చేరుకుంది. బాప్‌దాదా ద్వారా వారు ఎవరు ఏ రూపంలో స్మృతి చేస్తున్నారో ఆ రూపంలో ఆ సమయంలోనే అటువంటి ఫలితం లభిస్తుంది. ఎవరు ఏ రూపంతో స్మృతి చేస్తున్నారో ఆ రూపంలో బాప్‌దాదా పిల్లల ఎదురుగా ప్రత్యక్షం అయిపోతున్నారు. యోగి ఆత్మలు ఆ యోగం యొక్క విధితో కలయిక జరుపుకుంటున్నారు. కొంతమంది పిల్లలు యోగికి బదులు వియోగి ఆత్మలుగా అయిపోతున్నారు దీని కారణంగా కలయికకు బదులు విడిపోయినట్లు అనుభవం చేసుకుంటున్నారు. యోగి ఆత్మలు సదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారిగా ఉంటారు. మనస్సు ఎప్పుడు దూరం కాదు. వియోగి ఆత్మలు వియోగం ద్వారా బాబాని ఎదురుగా తెచ్చుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు. వర్తమానాన్ని మరచిపోయి జరిగిపోయిన దానిని జ్ఞాపకం చేస్తున్నారు. దీని కారణంగా అప్పుడప్పుడు బాప్‌దాదా ప్రత్యక్షంగా కనిపిస్తున్నారు,అప్పుడప్పుడు పరదా లోపల ఉన్నట్లు కనిపిస్తున్నారు కానీ బాప్‌దాదా సదా పిల్లల ముందు ప్రత్యక్షంగానే ఉంటారు. పిల్లల దగ్గర దాగలేరు. బాబా ఉన్నదే పిల్లల కోసం. ఎప్పటి వరకు అయితే పిల్లలకు స్థాపనా కర్తవ్యం యొక్క పాత్ర ఉంటుందో అప్పటి వరకు బాప్‌దాదా పిల్లలకు ప్రతి సంకల్పంలో మరియు ప్రతి సెకను తోడుగా ఉంటారు. బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ - వెంటే నడుస్తాను అని. ఎప్పుడు వెళ్ళిపోతారు? కార్యం సమాప్తి అయిన తర్వాత. మరి ముందే బాబాని ఎందుకు పంపేసారు! బాబా వెళ్ళిపోయారు అని అంటూ అవినాశి సంబంధాన్ని ఎందుకు వినాశిగా చేసుకుంటున్నారు? కేవలం బాబా పాత్ర పరివర్తన అయ్యింది. ఎలా అయితే మీరు కూడా సేవా స్థానాలను మార్చుకుంటారు కదా! అదేవిధంగా బ్రహ్మాబాబా కూడా సేవా స్థానాన్ని మార్చుకున్నారు. రూపం అదే, సేవ అదే. 1000 భుజాలు కలిగిన బ్రహ్మా యొక్క పాత్ర వర్తమాన సమయంలో నడుస్తుంది. అందుకే ఈ సాకార సృష్టిలో ఆ రూపానికి విశేషమైన మహిమ మరియు స్మృతిచిహ్నం ఉంది. భుజాలు కూడా బాబా లేకుండా కర్తవ్యం చేయలేరు. భుజాలు బాబాని ప్రత్యక్షం చేస్తున్నాయి.చేయించేవారు ఉన్నారు కాబట్టి మీరు చేస్తున్నారు. ఎలా అయితే ఆత్మ లేకుండా భుజాలు ఏమీ చేయలేవు కదా! అదేవిధంగా బాప్‌దాదాలు కలిసి ఉండే ఆత్మ లేకపోతే భుజాలైన పిల్లలు కూడా ఏమి చేస్తారు?కర్తవ్యంలో అంతిమం వరకు మొదట కార్యం యొక్క భాగం బ్రహ్మాదే ఉంటుంది. బ్రహ్మా అంటే ఆదిదేవ్. ఆదిదేవ్ అంటే ప్రతి శుభకార్యాన్ని ప్రారంభం చేసేవారు. బాప్‌దాదా ఆది చేయకుండా అంటే ప్రారంభించకుండా ఏ కార్యం అయినా ఎలా సఫలం అవుతుంది! ప్రతి కార్యంలో మొదట బాప్‌దాదా యొక్క సహయోగం ఉంటుంది. అనుభవం కూడా చేసుకుంటారు, వర్ణన కూడా చేస్తారు అయినా కానీ అప్పుడప్పుడు మర్చిపోతున్నారు. ప్రేమసాగరుని యొక్క ప్రేమ అనే అలలలో ఏవిధంగా తయారవుతున్నారు! అలలలో ఆడుకోవాలి కానీ అలలకు వశీభూతం అయిపోకూడదు. గుణగానం చేయండి కానీ హంతకునిగా అవ్వకండి.


Created by Universal Document Converter

బాబా పిల్లలు నా తోడు అనే భావంతో చూస్తుంటే పిల్లలు వియోగమనే పరదా వేసి చూస్తూ ఉంటున్నారు మరియు మరలా వెతకటంలో సమయం పోగొట్టుకుంటున్నారు. ఒకవేళ దాగుడుమూతల ఆట ఇష్టమనిపిస్తే ఆటగా భావించి భలే ఆడుకోండి కానీ స్వరూపంగా అవ్వకండి. ఈ విషయాలు సంతోష పెట్టటానికి చెప్పటంలేదు. సేవ యొక్క వేగం మరింత పెంచటానికి కేవలం స్థానాన్ని పరివర్తన చేసారు కనుక పిల్లలు కూడా బాబా సమానంగా సేవని తీవ్రం చేయటంలో బిజీగా ఉండాలి. ఇదే స్నేహానికి ఇచ్చే బదులు. బాబాకి తెలుసు పిల్లలకి బాబా పైన విశేషమైన స్నేహం ఉంది అని. కానీ బాబాకి పిల్లలతో పాటు సేవపై కూడా స్నేహం ఉంటుంది. బాబాపై స్నేహానికి ప్రత్యక్ష స్వరూపం - సేవపై స్నేహం ఉండాలి. ఎలా అయితే ప్రతి క్షణం బాబా, బాబా అంటున్నారో అలాగే ప్రతి క్షణం బాబా మరియు సేవ ఉండాలి అప్పుడే సేవా కార్యం పూర్తి అవుతుంది మరియు తిరిగి ఇంటికి వెళ్ళగలము. ఇప్పుడు బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ లైట్ హౌస్ రూపంలో చూస్తున్నారు. మైక్ అయితే శక్తిశాలిగా అయిపోయింది కానీ లైట్, మైట్, మైక్ మూడూ శక్తిశాలిగా ఉండాలి మరియు వెనువెంట ఉండాలి. మాటలలోకి రావటం సహజంగా అనిపిస్తుంది కదా! ఇప్పుడు ఇటువంటి శక్తిశాలి స్థితిని తయారుచేసుకోండి, ఆ స్థితి ద్వారా ప్రతి ఆత్మకు శాంతి, సుఖం మరియు పవిత్రత యొక్క మూడు లైట్స్ మీ మైట్ ద్వారా ఇవ్వాలి. మీ మైక్ ద్వారా ఈ మూడు లైట్స్‌ని ఇవ్వాలి. ఎలా అయితే సాకార సృష్టిలో ఎటువంటి రంగు లైట్ వేసుకుంటే నలువైపుల ఆ రంగు యొక్క వాతావరణమే వస్తుంది కదా! ఒకవేళ ఆకుపచ్చ రంగు లైట్ వేస్తే నలువైపుల అదే ప్రకాశం వ్యాపిస్తుంది. స్థూల లైట్ ఒకే స్థానంలో ఉంటూ వాతావరణాన్ని పరివర్తన చేస్తుంది. ఎలా అయితే మీరు ఎరుపు లైట్ వేయగానే స్వతహాగానే యోగం యొక్క వాతావరణం తయారవుతుంది కదా ఇలా స్థూలమైన లైట్ వాతావరణాన్ని పరివర్తన చేయగలుగుతున్నప్పుడు లైట్‌హౌస్ అయిన మీరు మీ పవిత్రత యొక్క లైట్ ద్వారా లేదా సుఖం యొక్క లైట్ ద్వారా వాతావరణాన్ని తయారుచేయలేరా? స్థూలమైన ప్రకాశాన్ని కళ్ళ ద్వారా తెలుసుకోగలము కానీ ఆత్మిక ప్రకాశాన్ని అనుభవం ద్వారానే తెలుసుకోగలము. వర్తమాన సమయంలో ఈ ఆత్మిక ప్రకాశం ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేసే సేవ చేయాలి. ఇప్పుడు సేవా రూపం ఏమి ఉండాలో విన్నారా? రెండు సేవలు ఇప్పుడు వెనువెంట జరగాలి. మైక్ మరియు మైట్ రెండు వెనువెంట ఉండాలి. అప్పుడే సహజంగా సఫలతా మూర్తులుగా అవుతారు.


Created by Universal Document Converter

# నిరంతర సేవాధారి...24-1-78

సదా మహాదాని మరియు వరదాని, నిరంతర యోగి లేదా నిరంతర సేవాధారిగా
తయారు చేసే కళ్యాణకారి సద్గురువు శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకం మధ్యలో మెరిసే సితార అని అనండి లేదా వజ్రం అనండి; అది చూసి హర్షిస్తున్నారు. ప్రతి ఒక్కరి మెరుపు అతీతం మరియు అతిప్రియం. మెరిసే ఈ సితారల ద్వారా ప్రతి ఆత్మ యొక్క అదృష్ట రేఖలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తప్పిపోయిన పిల్లలు తమ భాగ్యాన్ని తయారు చేసుకునేటందుకు ఎంత గుప్తంగా మరియు ప్రత్యక్షంగా ఎటువంటి పురుషార్ధం చేస్తున్నారో! అని బాప్‌దాదాకి గర్వంగా ఉంది. పిల్లల యొక్క నషా మరియు తీవ్ర పురుషార్ధాన్ని చూసి బాబా కూడా పిల్లలకు బలిహారం అయిపోతున్నారు అంటే పిల్లల కంఠహారంగా అయిపోతున్నారు. హారం సదా కంఠానికే ఎలా అయితే ఉంటుందో అదేవిధంగా పిల్లల ముఖంలో, నయనాలలో, బుద్ధిలో బాబాయే ఇమిడి ఉన్నారు అంటే బాబాని తమ కంఠహారంగా చేసేసుకున్నారు. ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క పాట పాడుతున్నారు. ఈరోజు ఏ పాట పాడారు? పిల్లల మహిమ యొక్క పాట. ప్రతి బిడ్డ బాబాని ప్రత్యక్షం చేయాలనే ఉల్లాసంలో ఉన్నట్లుగా బాబా చూశారు. పిల్లలు లేకుండా బాబా కూడా ప్రత్యక్షం కాలేరు. అంటే బాబాని కూడా ప్రత్యక్షం చేసేవారంటే ఎంత శ్రేష్టమైనవారు అయ్యారు? ఇంత నషా లేదా సేవా స్మృతి సదా ఉండాలి. ఎలా అయితే బాబా అవినాశి, ఆత్మ అవినాశి, సంగమయుగం యొక్క సర్వ ప్రాప్తులు అవినాశియో అదేవిధంగా స్మృతి లేదా నషా కూడా అవినాశిగా ఉందా? తేడా ఉండకూడదు. తేడా రావటం అంటే మంత్రాన్ని మర్చిపోవటం. మంత్రం జ్ఞాపకం ఉంటే నషాలో తేడా రాదు.

ఈరోజు బాప్‌దాదా కలుసుకోవడానికి వచ్చారు, చెప్పటం అయితే చాలా చెప్పారు కానీ ఈరోజు చెప్పిన దాని యొక్క స్వరూపాన్ని చూడడానికి వచ్చారు అయితే స్వరూపంలో ఏమి చూస్తున్నారు? సేవ చాలా బాగా చేశారు, అనేక అజ్ఞాని ఆత్మలకు స్మృతి అనగా జాగృతినిచ్చారు. డిల్లీ యొక్క భూమి సర్వ బ్రాహ్మణాత్మలకు అలజడిలోకి తీసుకువచ్చింది. వీరు ఎవరు? వీరి కర్తవ్యం ఏమిటి? అని అందరికీ ప్రశ్న వచ్చింది. ఎలాగైతే నిద్రపోయేవారిని మేల్కొల్పితే కళ్ళు తెరిచినా కానీ కొద్దిగా నిద్ర యొక్క నషా ఉంటుంది కనుక ఎవరు? ఏమిటి? అని అడుగుతారు. అదేవిధంగా డిల్లీలోని అజ్ఞాని ఆత్మలకు కూడా వీరు ఎవరు? ఏమిటి? అనే ప్రశ్న తప్పక వచ్చింది. వినటం మరియు చూడటంలో తేడాను అనుభవం చేసుకున్నారు. అందరు బ్రాహ్మణులను చూసి అద్భుతం అని ఇంత వరకు అనుభవం చేసుకున్నారు. సాధారణ కన్యలు, మాతలు గుప్తంగా ఇంత సేనను తయారుచేశారా! అని. ఇలా ఎప్పుడు అనుకోలేదు, అర్ధం చేసుకోలేదు అని అనుభవం చేసుకున్నారు. అందరి దివ్యత యొక్క ముఖాలు కర్తవ్యం ద్వారా బాప్‌దాదా యొక్క మూర్తిని ప్రజల ముందు ప్రత్యక్షం చేశారు. ఇప్పుడు వారిలో కేవలం అలజడిని తీసుకువచ్చారు. ఎలా అయితే మొదట భూమిని దున్నుతారు కదా, దున్నిన తర్వాత విత్తనాలు వేస్తారు. అదేవిధంగా మీ భవిష్య రాజధానిలో లేదా మీ ఆది భూమిలో అలజడి తీసుకువచ్చారు అంటే భూమిని దున్నారు. వీరిలో ఏదో బలం ఉంది, శక్తి ఉంది, సాధారణ వ్యక్తులు కాదు అనే అలజడితో పాటు ఈ బీజాన్ని వేశారు. ఎదురుగా చూడకపోయినా కానీ వీరు ఎవరు, ఏమిటి అని నలువైపుల


Created by Universal Document Converter

సందడి చేశారు. గవర్నమెంట్ వారి చెవుల వరకు కూడా ఈ ధ్వని చేరింది. ఇప్పుడు ఈ బీజాన్ని వాణి ద్వారా, స్మృతి శక్తి ద్వారా ఫలీభూతం చేయాలి. ఇప్పటి వరకు చేసింది బాగా చేశారు.

బాప్‌దాదా విదేశాల నుండి వచ్చిన పిల్లలకు, భారతదేశం నుండి వచ్చిన పిల్లలకు, ఎవరైతే సేవలో తమ వ్రేలునిచ్చారో అంటే తమ రాజ్యం యొక్క పునాదిని వేసుకున్నారో వారిని చూసి హర్షిస్తున్నారు. ఈ కాన్ఫరెన్స్ బ్రాహ్మణులను తమ తమ రాజధానికి అధికారులుగా తయారుచేసే శంకుస్థాపనా మహోత్సవం. అందువలనే విదేశాల సేవాకేంద్రం యొక్క ఆత్మలు లేదా భారతదేశం యొక్క సేవాకేంద్రాలలో ఏ జోన్ వారు మిగలలేదు. ఇక్కడ చేసిన గుప్త సేవ కొద్ది సమయంలో ప్రత్యక్ష రూపాన్ని చూపిస్తుంది. ఇప్పుడు గుప్త వేషంలో శంకుస్థాపన చేశారు అంటే బీజం వేశారు కానీ సమయానుసారంగా ఈ బీజమే ఫలం రూపంలో మీరందరు చూస్తారు. ఈ ప్రాపంచిక ప్రజలే మిమ్మల్ని ఆహ్వానిస్తారు. (అందరి దగ్గు యొక్క ధ్వని వినిపిస్తుంది) బాగా శ్రమించారా ఏమిటి? ప్రకృతి యొక్క ప్రభావం కూడా ఎక్కువైపోయింది, దీనికి కూడా ఫలం లభిస్తుంది. విదేశీ ఆత్మలు ఎటువంటి వాతావరణమో ఆవిధంగా స్వయాన్ని నడిపించుకోగలిగే అనుభవం చేసుకోవటం కూడా తప్పనిసరి. ఈ అనుభవం కూడా ఉండాలి. ఈ సేవలో చిన్న, పెద్ద అందరికీ గొప్పతనం ఇచ్చారు. శ్రమ కూడా మంచిగా చేశారు, మొదట పునాదిలో ప్రశ్న ఉదయించింది, ఇప్పుడు రెండవసారి ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. ఈరోజు బాప్‌దాదా ఈ ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఎలా అయితే ఇక ముందు కొరకు నిరంతర యోగి భవ! అనే వరదానం బాబా ద్వారా లభించిందో అలాగే నిరంతర సేవాధారి భవ! నిద్రపోతున్నా కానీ సేవ చేయాలి. నిద్రపోతున్నప్పుడు మిమ్మల్ని ఎవరైనా చూస్తే మీ ముఖం నుండి శాంతి, ఆనందం యొక్క తరంగాలను అనుభవం చేసుకోవాలి. అందువలనే అతి మధురమైన నిద్ర అని అంటారు. నిద్రలో కూడా తేడా ఉంటుంది. ప్రతి సంకల్పం, ప్రతి కర్మలో సదా సేవ నిండి ఉండాలి, అటువంటి వారినే నిరంతర సేవాధారి అని అంటారు. బాబా మరియు సేవ. బాబా ఎలాగైతే అతిప్రియంగా అనిపిస్తారో, బాబా లేకుండా జీవితం లేదు, అదేవిధంగా సేవ లేకుండా జీవితం లేదు. ఇటువంటి నిరంతర యోగి మరియు నిరంతర సేవాధారులు సదా విఘ్నవినాశకులుగా ఉంటారు. బాబా స్మృతి మరియు సేవ అనే డబల్ తాళం పడిపోతుంది. అందువలన మాయ రాలేదు. కనుక డబల్ తాళం వేసి ఉందా అని సదా పరిశీలించుకోండి. ఒకే తాళం వేస్తే మాయ రావడానికి అవకాశం ఉంటుంది. అందువలన బాబా స్మృతి మరియు సేవలో తత్పరమై ఉన్నానా? అని మాటిమాటికీ ధ్యాస పెట్టుకోండి. సదా సర్వ కర్మేంద్రియాల ద్వారా బాబా స్మృతిని ఇప్పించే సేవ చేస్తున్నానా? అని గుర్తు ఉంచుకోండి. ప్రతి సంకల్పం ద్వారా విశ్వకళ్యాణం అంటే లైట్‌హౌస్ యొక్క కర్తవ్యం చేస్తున్నానా? శక్తిశాలి వృత్తి ద్వారా ప్రతి సెకను నలువైపుల శక్తిశాలి తరంగాలను వ్యాపిస్తూ ఉన్నానా అంటే వాయుమండలాన్ని పరివర్తన చేస్తున్నానా? అని పరిశీలించుకోండి. ప్రతి కర్మ ద్వారా ప్రతి ఆత్మకి కర్మయోగి భవ! అనే వరదానాన్ని ఇస్తూ ఉన్నానా? ప్రతి అడుగులో స్వయం కోసం కోటానుకోట్ల సంపాదన జమ చేసుకుంటున్నానా? ఇలా సంకల్పం, సమయం, వృత్తి మరియు కర్మ నాల్గింటినీ సేవలో ఉపయోగించండి. అటువంటి వారినే నిరంతర సేవాధారి అని అంటారు. మంచిది.

ఎలాగైతే మధువనంలో మేళా జరుగుతుందో అలాగే అంతిమంలో ఆత్మల యొక్క మేళా జరగనున్నది. మధువనం మంచిగా అనిపిస్తుందా లేక విదేశం మంచిగా అనిపిస్తుందా? మధువనం


Created by Universal Document Converter

అని దేనిని అంటారు? ఎక్కడైతే బ్రాహ్మణుల సంఘటన ఉంటుందో అదే మధువనం కనుక ప్రతి విదేశీ స్థానాన్ని మధువనంగా తయారుచేయండి. మధువనం తయారుచేస్తే బాప్‌దాదా కూడా వస్తారు. ఎందుకంటే బాబా యొక్క ప్రతిజ్ఞ ఏమిటంటే మధువనంలో రావటం. ఎక్కడ మధువనం ఉంటుందో అక్కడ బాప్‌దాదా ఉంటారు. మున్ముందు చాలా అద్భుతాలు చూస్తారు. ఇప్పుడు ఎలాగైతే భారతదేశంలో సంఖ్య పెరుగుతూ ఉందో అదేవిధంగా కొద్ది సమయంలో విదేశాల యొక్క సంఖ్యను పెంచండి. మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడ నలువైపుల ధ్వని వ్యాపించాలి. వీరు ఎవరు, ఏమిటి అనే ప్రశ్న ఉదయించాలి. ఇటువంటి సంఘటన తయారుచేస్తే ఎక్కడ సంఘటన ఉంటుందో అక్కడ బాప్‌దాదా కూడా హాజరవుతారు.

అక్కడ ఉంటున్నా కానీ సంతోషం ఉంటుందా లేక ఇక్కడికి వస్తేనే సంతోషం ఉంటుందా? ఎంత చెప్పినా కానీ పెద్దది పెద్దదే, చిన్నది చిన్నదే. ఎందుకంటే మధువనం అంటే స్వయంగా సాకార తనువు యొక్క జన్మభూమి మరియు కర్మభూమి, చరిత్రభూమి కనుక విశేష గొప్పతనం ఉంటుంది. అందువలనే భక్తిలో ఏమీ లేకపోయినా కానీ స్థానానికి గొప్పతనం ఇస్తారు. అక్కడ విగ్రహం పాతదిగా ఉంటుంది, ఇంట్లో అయితే చాలా సుందర విగ్రహం ఉంటుంది అయినా కానీ భక్తిలో కూడా స్థానానికి విలువనిస్తారు. కనుక స్థానానికి గొప్పతనం ఉంటుంది కానీ మీ పూలతోటను పెంచండి. మధువనం పోలికతో ఉన్న చిత్రాన్ని తయారుచేయండి. చిన్న మధువనం వలె ఉంటే చూడడానికి అందరు ఆకర్షితం అవుతారు. మంచిది.

వర్తమాన సేవ గురించి బాప్‌దాదా కృతజ్ఞతలు చెప్తున్నారు మరియు భవిష్య సేవ కొరకు స్మృతిని ఇప్పిస్తున్నారు. బాప్‌దాదాకి పిల్లలపై బాగా స్నేహం అనండి లేదా శుద్ధ మమత అనండి, తల్లికి పిల్లలపై మమకారం ఉంటుంది కదా, తపించరు కానీ లీనమైపోతారు. ఉదాశీనం అవ్వరు కానీ పిల్లలను ఎదురుగా ప్రత్యక్షం చేసుకుని స్నేహ సాగరంలో లీనమైపోతారు. బాబాకి స్నేహం అందుకే మీకు కూడా స్నేహం ఉత్పన్నం అవుతుంది కదా! స్నేహం ఉంది కనుకే అవ్యక్తం నుండి వ్యక్తంలోకి వస్తున్నారు.

**ఈవిధంగా స్నేహం యొక్క బంధనలో బంధించేవారికి, స్నేహంతో బాబాని ప్రత్యక్షం చేసేవారికి, సేవ ద్వారా విశ్వకళ్యాణార్థం నిమిత్తమైన సదా మహాదాని మరియు వరదాని, నిరంతర యోగి, నిరంతర సేవాధారి ఆత్మలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమీప ఆత్మ యొక్క గుర్తులు...14-2-78

అవ్యక్త బాప్‌దాదా అన్నారు -

స్వయాన్ని సదా బాప్‌దాదా యొక్క తోడుగా అంటే సదా సమీప ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? సమీప ఆత్మ యొక్క గుర్తులు ఏమి ఉంటాయి? ఎవరు ఎంత సమీపంగా ఉంటారో అంతగా స్థితిలో, కర్తవ్యంలో, గుణాలలో బాబా సమానంగా అంటే సదా సంపన్నంగా అంటే దాతగా ఉంటారు. ఎలాగైతే బాబా ప్రతి సెకను మరియు ప్రతి సంకల్పంలో విశ్వకళ్యాణకారియో అదేవిధంగా వారు కూడా బాబా సమానంగా విశ్వకళ్యాణకారిగా ఉంటారు. విశ్వ కళ్యాణకారుల ప్రతి సంకల్పం ప్రతి ఆత్మ పట్ల, ప్రకృతి పట్ల శుభ భావన కలిగి ఉంటుంది.

Created by Universal Document Converter

అని దేనిని అంటారు? ఎక్కడైతే బ్రాహ్మణుల సంఘటన ఉంటుందో అదే మధువనం కనుక ప్రతి విదేశీ స్థానాన్ని మధువనంగా తయారుచేయండి. మధువనం తయారుచేస్తే బాప్‌దాదా కూడా వస్తారు. ఎందుకంటే బాబా యొక్క ప్రతిజ్ఞ ఏమిటంటే మధువనంలో రావటం. ఎక్కడ మధువనం ఉంటుందో అక్కడ బాప్‌దాదా ఉంటారు. మున్ముందు చాలా అద్భుతాలు చూస్తారు. ఇప్పుడు ఎలాగైతే భారతదేశంలో సంఖ్య పెరుగుతూ ఉందో అదేవిధంగా కొద్ది సమయంలో విదేశాల యొక్క సంఖ్యను పెంచండి. మీరు ఎక్కడ ఉంటున్నారో అక్కడ నలువైపుల ధ్వని వ్యాపించాలి. వీరు ఎవరు, ఏమిటి అనే ప్రశ్న ఉదయించాలి. ఇటువంటి సంఘటన తయారుచేస్తే ఎక్కడ సంఘటన ఉంటుందో అక్కడ బాప్‌దాదా కూడా హాజరవుతారు.

అక్కడ ఉంటున్నా కానీ సంతోషం ఉంటుందా లేక ఇక్కడికి వస్తేనే సంతోషం ఉంటుందా? ఎంత చెప్పినా కానీ పెద్దది పెద్దదే, చిన్నది చిన్నదే. ఎందుకంటే మధువనం అంటే స్వయంగా సాకార తనువు యొక్క జన్మభూమి మరియు కర్మభూమి, చరిత్రభూమి కనుక విశేష గొప్పతనం ఉంటుంది. అందువలనే భక్తిలో ఏమీ లేకపోయినా కానీ స్థానానికి గొప్పతనం ఇస్తారు. అక్కడ విగ్రహం పాతదిగా ఉంటుంది, ఇంట్లో అయితే చాలా సుందర విగ్రహం ఉంటుంది అయినా కానీ భక్తిలో కూడా స్థానానికి విలువనిస్తారు. కనుక స్థానానికి గొప్పతనం ఉంటుంది కానీ మీ పూలతోటను పెంచండి. మధువనం పోలికతో ఉన్న చిత్రాన్ని తయారుచేయండి. చిన్న మధువనం వలె ఉంటే చూడడానికి అందరు ఆకర్షితం అవుతారు. మంచిది.

వర్తమాన సేవ గురించి బాప్‌దాదా కృతజ్ఞతలు చెప్తున్నారు మరియు భవిష్య సేవ కొరకు స్మృతిని ఇప్పిస్తున్నారు. బాప్‌దాదాకి పిల్లలపై బాగా స్నేహం అనండి లేదా శుద్ధ మమత అనండి, తల్లికి పిల్లలపై మమకారం ఉంటుంది కదా, తపించరు కానీ లీనమైపోతారు. ఉదాశీనం అవ్వరు కానీ పిల్లలను ఎదురుగా ప్రత్యక్షం చేసుకుని స్నేహ సాగరంలో లీనమైపోతారు. బాబాకి స్నేహం అందుకే మీకు కూడా స్నేహం ఉత్పన్నం అవుతుంది కదా! స్నేహం ఉంది కనుకే అవ్యక్తం నుండి వ్యక్తంలోకి వస్తున్నారు.

**ఈవిధంగా స్నేహం యొక్క బంధనలో బంధించేవారికి, స్నేహంతో బాబాని ప్రత్యక్షం చేసేవారికి, సేవ ద్వారా విశ్వకళ్యాణార్థం నిమిత్తమైన సదా మహాదాని మరియు వరదాని, నిరంతర యోగి, నిరంతర సేవాధారి ఆత్మలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమీప ఆత్మ యొక్క గుర్తులు...14-2-78

అవ్యక్త బాప్‌దాదా అన్నారు -

స్వయాన్ని సదా బాప్‌దాదా యొక్క తోడుగా అంటే సదా సమీప ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారా? సమీప ఆత్మ యొక్క గుర్తులు ఏమి ఉంటాయి? ఎవరు ఎంత సమీపంగా ఉంటారో అంతగా స్థితిలో, కర్తవ్యంలో, గుణాలలో బాబా సమానంగా అంటే సదా సంపన్నంగా అంటే దాతగా ఉంటారు. ఎలాగైతే బాబా ప్రతి సెకను మరియు ప్రతి సంకల్పంలో విశ్వకళ్యాణకారియో అదేవిధంగా వారు కూడా బాబా సమానంగా విశ్వకళ్యాణకారిగా ఉంటారు. విశ్వ కళ్యాణకారుల ప్రతి సంకల్పం ప్రతి ఆత్మ పట్ల, ప్రకృతి పట్ల శుభ భావన కలిగి ఉంటుంది.


Created by Universal Document Converter

ఒక్క సంకల్పం కూడా శుభ భావన లేకుండా ఉండదు. ఎలాగైతే బీజం ఫలంతో నిండుగా ఉంటుందో అంటే వృక్షమంతటి సారం బీజంలో నిండి ఉంటుందో అదేవిధంగా సంకల్పం అనే బీజంలో శుభ భావన, కళ్యాణ భావన, సర్వులను బాబా సమానంగా తయారు చేయాలనే భావన, నిర్బలులను బలశాలిగా తయారుచేయాలనే భావన, దుఃఖి, అశాంతి ఆత్మలను స్వయానికి లభించిన శక్తుల ఆధారంగా సదా సుఖిగా, శాంతిగా తయారుచేయాలనే భావన... ఇలా సర్వ రసాలు ప్రతి సంకల్పంలో నిండి ఉంటాయి. ఏ సంకల్ప రూపి బీజం ఈ సారం నుండి ఖాళీగా అంటే వ్యర్థంగా ఉండదు. కళ్యాణ భావనతో సమర్థంగా ఉంటుంది.

ఎలాగైతే స్థూల గీతాలు ఆత్మలను అల్పకాలికంగా ఉత్సాహంలోకి తీసుకువస్తాయో, అనుకోకుండానే అందరి పాదాలు నాట్యం చేయటం ప్రారంభిస్తాయి కదా, మనస్సు కూడా నాట్యం చేస్తుంది అదేవిధంగా విశ్వకళ్యాణకారుల ప్రతి మాట ఆత్మిక గీతం వలె ఉత్సాహ, ఉల్లాసాలను ఇస్తుంది. ఉదాశీన ఆత్మ బాబాను కలుసుకున్నట్లు అనుభవం చేసుకుంటుంది మరియు సంతోషంలో నాట్యమాడుతుంది. విశ్వకళ్యాణకారుల కర్మ కర్మయోగిగా ఉంటుంది కనుక ప్రతి కర్మ చరిత్ర సమానంగా మహిమాయోగ్యంగా ఉంటుంది. ప్రతి కర్మ మహిమా యోగ్యంగా మరియు కీర్తనా యోగ్యంగా ఉంటుంది. భక్తులు కీర్తనలో వర్ణిస్తారు - చూడటం అలౌకికంగా, నడవటం అలౌకికంగా ఇలా ప్రతి కర్మేంద్రియం యొక్క మహిమను అపరం అపారంగా చేస్తారు. అదేవిధంగా ప్రతి కర్మ మహాన్‌గా అంటే మహిమాయోగ్యంగా ఉంటుంది. ఇటువంటి ఆత్మను బాబా సమాన సమీప ఆత్మ అని అంటారు. అదేవిధంగా విశ్వకళ్యాణకారి ఆత్మ యొక్క ప్రతి సెకను యొక్క సంపర్కం ఆత్మకు సర్వ కామనలు ప్రాప్తించినట్లుగా అనుభవం చేయిస్తుంది. విశ్వకళ్యాణకారి మహానాత్మల సంపర్కం కొందరికి శక్తిని, కొందరికి శాంతిని, కొందరికి కష్టాన్ని సహజం చేసేవిధంగా ఉంటుంది, ఆధీనులను అధికారిగా తయారుచేసే, ఉదాశీనులు హర్షితంగా చేసేవిధంగా ఉంటుంది. విశ్వకళ్యాణకారి మహానాత్మల యొక్క సంపర్కం సదా ఉత్సాహ ఉల్లాసాలను ఇస్తుంది. పరివర్తనను అనుభవం చేయిస్తుంది. ఛత్రఛ్ఛాయను అనుభవం చేయిస్తుంది. ఈవిధమైన విశ్వ కళ్యాణకారి అంటే సమీప ఆత్మగా అయ్యే వారినే సంలగ్నతలో నిమగ్నమైన ఆత్మ అని అంటారు. ఈవిధంగా తయారవుతున్నారు కదా?

బాబాని మీవారిగా చేసుకున్నారు కనుక అందరు అదృష్టవంతులే! బాబా తన పిల్లలను స్వీకరించారు అంటే అధికారిగా చేశారు. ఈ అధికారం అందరికీ లభించింది కూడా కానీ విశ్వ యజమానిగా అయ్యే అధికారం విశ్వ కళ్యాణకారి అవ్వటం ద్వారానే లభిస్తుంది. ఇప్పుడు ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి - అధికారిగా అయ్యానా? అని. రాజ్య భాగ్యం యొక్క అధికారిగా అయ్యారా? సింహాసనాధికారిగా అయ్యే అధికారిగా అయ్యారా? ఉన్నత కుటుంబంలోకి వచ్చే అధికారిగా అయ్యారా? లేక ఉన్నత కుటుంబం యొక్క సంపర్కంలోకి వచ్చే అధికారిగా అయ్యారా? ఎంత వరకు చేరుకున్నారు? రాజ్య భాగ్యానికి అధికారిగా అయ్యారా? విదేశీ ఆత్మలు స్వయాన్ని ఏమని భావిస్తున్నారు? అందరు రాజ్యం చేస్తారా లేక రాజ్యంలోకి వస్తారా? ఏది లభించినా అంగీకారమేనా? విదేశి ఆత్మలలో సత్యయుగి అష్ట చక్రవర్తులలో ఒక చక్రవర్తిగా అయ్యే ఆశావాదులు ఎవరు? అష్ట చక్రవర్తులలో మొదటి లక్ష్మీ నారాయణులుగా అవుతారా? రెండవ నెంబర్‌లోకి వస్తారా? అష్ట చక్రవర్తులుగా అవ్వడానికి ఏమి చేయాల్సి ఉంటుంది? ఎనిమిది మందే కదా అని ఆలోచిస్తున్నారా? చాలా సహజ విషయం; ప్రతి సమయం, ప్రతి పరిస్థితిలో


Created by Universal Document Converter

అష్ట శక్తులు వెనువెంట ప్రత్యక్షరూపంలో ఉంటున్నాయా? ఒకవేళ రెండు, నాలుగు శక్తులు ఉండి ఒక్క శక్తి అయినా లోటుగా ఉంటే అష్ట చక్రవర్తుల్లోకి రాలేరు. అష్టశక్తుల సమానత ఉండాలి మరియు ఒకే సమయంలో అష్ట శక్తులు ప్రత్యక్షమవ్వాలి. సహనశక్తి 100% ఉంది కానీ నిర్ణయశక్తి 60% లేదా 50% ఉండకూడదు. రెండింటిలో సమానత ఉండాలి అంటే పూర్తి శాతం ఉండాలి. అప్పుడే సంపూర్ణ రాజ్య సింహాసనం యొక్క అధికారిగా అవుతారు. ఇప్పుడు చెప్పండి, ఎలా అవుతారు? అష్ట లక్ష్మీ నారాయణుల రాజ్యానికి లేదా సింహాసనానికి అధికారిగా అవుతారా?

విదేశీ ఆత్మలలో ఉల్లాసం మరియు ధైర్యం మంచిగా ఉన్నాయి. ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయం చేస్తారు. హైజంప్‌కి ఉదాహరణ కాగలరు. కానీ ఈ అన్ని విషయాలను ధ్యాసలో ఉంచుకోవలసి ఉంటుంది. విశేష ఆత్మలు, పందెంలో నెంబరువన్‌గా పరుగుపెట్టేవారు అని బాప్‌దాదాకి తెలుసు. దూరంగా ఉన్నా కానీ సమీపంగా అనుభవం చేసుకునే ఉత్సాహ ఉల్లాసాలు గల ఆత్మలు కూడా తప్పకుండా ఉన్నారు. ఇప్పుడు వేదికపై ప్రత్యక్షంలో మీ పాత్రను అభినయించండి. పురుషార్థాన్ని పెంచుకోవాలి. మొదటి నెంబరు యొక్క విశేషత ఏమిటో దాని అనుసారంగా పురుషార్థం చేయాలి. ప్రతి కర్మలో వృద్ధి కళ ఉండాలి. మంచిది.

## మాయ మరియు ప్రకృతి ద్వారా సత్కారాన్ని పొందే ఆత్మయే సర్వశ్రేష్ఠ ఆత్మ...16-2-78

విశ్వ రాజ్యభాగ్యాన్ని ప్రాప్తింప చేసేవారు, మాయ మరియు ప్రకృతి ద్వారా కూడా సత్కారాన్ని పొందే యోగ్య సర్వ శ్రేష్ఠ ఆత్మగా తయారు చేసే దయాసాగరుడు శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క నయనాల ద్వారా, మస్తకంలోని రేఖల ద్వారా ఒక విశేష విషయాన్ని చూస్తున్నారు. అది ఏ విషయమై ఉంటుందో తెలుసా? అది ఏమిటంటే ఇతరులకు పరిచయం చెప్పేటప్పుడు మీరు చెప్తారు కదా - 21 జన్మలకు ఏమేమి ప్రాప్తిస్తున్నాయి అని. సదా ఆరోగ్యం, సంపత్తి మరియు సంతోషం ఈ మూడు ప్రాప్తులు వర్తమాన సమయం యొక్క ప్రాప్తి యొక్క లెక్కతో కలిపి 21 జన్మలు లభిస్తాయి అని ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా? ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి ప్రాప్తి యొక్క రేఖను మస్తకం మరియు నయనాల ద్వారా చూస్తున్నారు. ప్రతిజ్ఞ అనుసారంగా సదా అనే మాట ప్రత్యక్షంగా ఎంత వరకు వచ్చింది అని చూస్తున్నారు. ప్రతిజ్ఞలో కేవలం ఆరోగ్యం, సంపద అని అనరు సదా ఆరోగ్యం, సదా సంపద ప్రాప్తిస్తాయి అని అంటారు. మొదట వర్తమానం, వర్తమానం ఆధారంగానే భవిష్యత్తు. కనుక సదా అనే మాటను అండర్‌లైన్ చేసి ఫలితాన్ని చూస్తున్నారు - ఫలితం ఏమి వచ్చి ఉంటుంది? ఈ మాటలు వర్తమానానివా లేక భవిష్యత్తువా? సేవ కొరకు ఇటువంటి స్థితి వర్తమానంలో అవసరమా లేక భవిష్యత్తు కోసం అవసరమా? ఒకే సమయంలో తనువు, మనస్సు, ధనం మరియు మనసా, వాచా, కర్మణా అన్ని రకాల సేవను వెనువెంట చేయటం ద్వారా సఫలత సహజంగా ప్రాప్తిస్తుంది. ఇటువంటి స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? ఎలాగైతే శారీరక


Created by Universal Document Converter

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరికి విశేషంగా అభ్యాసం యొక్క స్మృతి ఇప్పిస్తున్నారు- ఒక సెకనులో ఈ ధ్వని ప్రపంచానికి అతీతంగా ధ్వనికి అతీతమైన ప్రపంచం యొక్క నివాసిగా కాగలుగుతున్నారా? ఎంతెంతగా మాటలలోకి వచ్చే అభ్యాసం, వినే అభ్యాసం ఉందో అంతంతగా మాటలకు అతీతంగా ఉండే స్థితిలో స్థితులై సర్వ ప్రాప్తులను పొందే అభ్యాసం ఉందా? ఎలా అయితే మాటలలోకి రావటం ద్వారా రమణీయతను, సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారో అలాగే మాటలకు అతీతంగా వెళ్ళటం ద్వారా వచ్చే అవినాశి, సుఖ స్వరూప రమణీయ స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? శాంతితో పాటు అతి శాంతి మరియు అతి మరణీయత అనుభవం అవుతుందా! స్మృతి అనే స్విచ్ వేయగానే అటువంటి స్థితిలో స్థితులైపోవాలి. ఇలా ఆత్మిక లిఫ్ట్ అనే బహుమతి లభించిందా? సదా తయారుగా ఉన్నారా! సెకను యొక్క సైగతో ఏకీరస స్థితిలో స్థితులైపోండి. ఇటువంటి ఆత్మిక సేన తయారుగా ఉందా? లేదా స్థితులవ్వటంలోనే సమయం వెళ్ళిపోతుందా! ఇప్పుడు ఈ సత్యమైన అభ్యాసం అనేక అయదార్ధ అభ్యాసాల ముందు ప్రత్యక్షం అయ్యే సమయం రానున్నది. మీ అభ్యాసం అయదార్ధమైనది అని మనం చెప్పాల్సిన అవసరం ఉండదు కానీ యథార్ధ అభ్యాసం యొక్క వాతావరణం, వాయుమండలం ద్వారా స్వయానికి స్వయమే ఋజువు అయిపోతుంది. అటువంటి సంఘటన తయారుగా ఉందా? ఒక్క సెకనులో బాబా ద్వారా లభించిన సైగ ద్వారా ఏకీరసస్థితిలో స్థితులైపోవాలి. ఇటువంటి ఆత్మిక సేన తయారుగా ఉన్నారా? సమయానుసారం ఇప్పుడు అనేక మంది ప్రజలు పరిశీలించటానికి వస్తారు. బ్రాహ్మణులమైన మేమంతా ఒకరి స్మృతిలోనే ఏకీరస స్థితిలో స్థితులు అవుతాం అని సంఘటిత



Created by Universal Document Converter

రూపంలో ప్రతిజ్ఞ చేస్తున్నారు కదా అందువలన బ్రాహ్మణుల సంఘటనని పరిశీలించటానికి వస్తారు. వ్యక్తిగతంగా అయితే పరవాలేదు కానీ మీరందరు విశ్వ కళ్యాణకారులు, విశ్వ పరివర్తకులు, విశ్వ సంఘటన, విశ్వకళ్యాణకారి సంఘటన అయిన మీరు మీ వృత్తి లేదా తరంగాల ద్వారా లేదా స్మృతి స్వరూప సమర్థత ద్వారా ఎటువంటి సేవ చేస్తున్నారు అని చాలా మంది పరిశీలించటానికి వస్తారు. ఈనాటి విజ్ఞాన శక్తి ద్వారా శాంతి శక్తి యొక్క పేరు ప్రసిద్ధమౌతుంది. యోగం ద్వారా ఏ శక్తులు వస్తాయి మరియు అవి ఎంత వరకు వెదజల్లబడతాయి? అని. ఇప్పుడు వ్యర్థ విషయాలను వదలి సమర్థ స్వరూపంగా తయారవ్వండి. ఇటువంటి విశ్వ సేవాధారిగా అవ్వండి. మీరు ఎంత పెద్ద కార్యానికి నిమిత్తం అయ్యారో దానిని స్మృతిలో ఉంచుకోండి. ఈ శ్రేష్ఠ కార్యం ముందు స్వపురుషార్థంలో వచ్చే అలజడులు లేదా స్వయం యొక్క బలహీనతలు అనుభవం అవుతాయా? ఇంత విశాల కార్యం ముందు స్వయం యొక్క బలహీనతలు బావుంటాయా? లేక స్వయానికే సిగ్గు అనిపిస్తుందా? మనం చేసే ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్ష కర్మ రెండు సమానంగా ఉండాలి. ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్ష కర్మ రెండింటిలో సమానత లేకపోతే సేవాధారికి బదులు ఏమి బిరుదు లభిస్తుంది? ఇటువంటి ఆత్మలు అనేక ఆత్మలను వంచితం చేయటానికి నిమిత్తం అవుతారు అంటే పుణ్యాత్మకు బదులు భారం కలిగిన ఆత్మలుగా అవుతారు. అందువలన ఈ పాపం మరియు పుణ్యం యొక్క గుహ్యగతిని తెలుసుకోండి. పాపం యొక్క గతి పుణ్యం నుండి వంచితం చేసేస్తుంది. సంకల్పం ద్వారా కూడా పాపం వస్తుంది. సంకల్పం ద్వారా జరిగిన పాపానికి కూడా ప్రత్యక్షఫలం ఉంటుంది. సంకల్పంలో అయినా కానీ స్వయం లో బలహీనత లేదా ఏదైనా వికారం ఉంటే అది కూడా పాప ఖాతాలో జమ అవుతుంది అలాగే ఇతరాత్మల పట్ల సంకల్పంలో అయినా కానీ ఏ వికారానికి అయినా కానీ వశీభూతం అయినా, వృత్తి ఉన్నా ఇది కూడా మహాపాపం. ఇతర ఏ ఆత్మ గురించి అయినా వ్యర్థంగా మాట్లాడినా అది కూడా పాప ఖాతాలో జమ అవుతుంది. అలాగే కర్మ అంటే సంబంధ సంపర్కాల ద్వారా కూడా ఎవరి గురించి అయినా శుభ భావనకు బదులు ఏ భావన ఉన్నా అది కూడా పాప ఖాతాలో జమ అవుతుంది. ఎందుకంటే ఇది కూడా దు:ఖం ఇవ్వటం. శుభభావన పుణ్య ఖాతాను పెంచుతుంది. వ్యర్థభావన, ఈర్ష్య, అసూయ యొక్క భావన పాప ఖాతాను పెంచుతుంది. అందువలన బాబాకి పిల్లలుగా అయ్యారు, వారసత్వానికి అధికారిగా అయ్యారు అంటే పుణ్యాత్మలుగా అయ్యారు. ఈ నిశ్చయం మరియు నషా మంచిదే కానీ నషా మరియు ఈర్ష్యను రెండింటినీ కలపకూడదు. బాబా వారిగా అయిన తర్వాత లెక్కలేనంత ప్రాప్తి కానీ పుణ్యంతో పాటూ పాపానికి కూడా 100 రెట్లు ఉంటుంది. అందువలన సోమరిగా అవ్వద్దు. బాబాను తెలుసుకున్నాము మరియు వారసత్వాన్ని తెలుసుకున్నాము, బ్రహ్మాకుమారీలుగా పిలువబడుతున్నాము అందువలన ఇప్పుడు పుణ్యమే పుణ్యం. పాపం సమాప్తి అయిపోయింది లేదా సంపూర్ణం అయిపోయాం అని ఆలోచించవద్దు. బ్రహ్మాకుమారీ జీవితం యొక్క నియమాలను కూడా ధ్యాసలో ఉంచుకోండి. మర్యాదలను సదా ఎదురుగా ఉంచుకోండి. పాపం మరియు పుణ్యం రెండింటి జ్ఞానాన్ని బుద్ధిలో ఉంచుకోండి. పుణ్యాత్మగా పిలువబడుతు మనసా, వాచా, కర్మణా ఏ పాపం చేయలేదు కదా, ఏ ఖాతా జమా అయ్యింది, ఏ నడవడిక ద్వారా బాబాకి మరియు జ్ఞానానికి చెడు పేరు తీసుకురాలేదు కదా! అని పరిశీలించుకోండి. బాబా దగ్గర ప్రతి ఒక్కరి ఖాతా స్పష్టంగా ఉంటుంది. కానీ స్వయం ముందు కూడా స్పష్టం చేసుకోండి. మీకు మీరు


Created by Universal Document Converter

దాటేయకండి అంటే మోసం చేసుకోకండి. ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది. ఇది అందరిలోను ఉంది అని. అందరిలో ఉన్నా కానీ నేను రక్షణగా ఉండాలి అనే శుభకామన పెట్టుకోండి. అప్పుడే విశ్వ సేవాధారిగా కాగలరు. సంఘటిత రూపంలో ఏకీమతం మరియు ఏకీరస స్థితిని అనుభవం చేసుకోగలరు. ఇప్పటి వరకు పాప ఖాతాను జమ చేసుకుంటూ ఉంటే ఎప్పుడు సమాప్తి చేసుకుంటారు! ఇతరాత్మలను పుణ్యాత్మగా చేయటానికి ఎలా నిమిత్తం అవుతారు! అందువలన సోమరితనంతో పాప ఖాతాను తయారుచేసుకోవటం సమాప్తి చేసుకోండి. సదా పుణ్యాత్మ భవ అనే వరదానం తీసుకోండి. అజ్ఞానీ ఆత్మలు సూక్తి చెప్తారు కదా - చెడు వినకండి, చూడకండి. ఆలోచించకండి అని. కానీ ఇప్పుడు బాబా చెప్తున్నారు - వ్యర్థం వినకండి, వినిపించకండి మరియు ఆలోచించకండి. సదా శుభభావనతో ఆలోచించండి, శుభ మాటలు మాట్లాడండి. వ్యర్థాన్ని కూడా శుభ భావనతో వినండి. ఎలా అయితే విజ్ఞాన సాధనాలు చెడు వస్తువులని కూడా మంచిగా పరివర్తన చేస్తున్నాయో, రూపాన్ని పరివర్తన చేస్తున్నాయో అలాగే సదా శుభచింతకులైన మీరు సర్వాత్మల మాటలను, భావాలను పరివర్తన చేయలేరా? సదా భావం మరియు భావనను సదా శ్రేష్టంగా ఉంచుకోండి అప్పుడు సదా పుణ్యాత్మగా అయిపోతారు. స్వయం పరివర్తన అవ్వండి కానీ ఇతరుల పరివర్తన గురించి ఆలోచించకండి. స్వపరివర్తనయే ఇతరుల పరివర్తన. దీనిలో మొదట నేను అని ఆలోచించండి. ఈ మరజీవగా అవ్వటంలోనే మజా ఉంటుంది దీనినే మహాబలి అని అంటారు. భయపడకండి. సంతోషంతో చనిపోండి. ఈ చనిపోవటం అంటే జీవించటమే, ఇదే సత్యమైన జీవ దానం.

మీ అందరి మొదటి మాట ఏమిటి? ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అని అన్నారు అంటే చనిపోవటమే. ఇది పేరుకి చనిపోవటం కానీ అంతా పొందటమే. నిలుపుకోవటం కష్టంగా అనిపిస్తుందా? సహజమే కానీ పరివర్తన చేసుకోవటం రావటం లేదు. భావం మరియు భావనను పరివర్తన చేసుకోవటం రావటం లేదు. ఓహో డ్రామా! ఓహో అని అంటున్నారు అంటే ఇవన్నీ ఏమిటి? ప్రతి విషయం ఓహో ఓహో అయ్యింది కదా! హా, హా కారాలు సమాప్తి చేయండి. అప్పుడు ఓహో, ఓహో అని వస్తుంది. ఓహో బాబా, ఓహో డ్రామా మరియు ఓహో నా పాత్ర అనే స్మృతిలో ఉండండి అప్పుడు విశ్వం ఓహో ఓహో అంటుంది. బాబా తోడుని మర్చిపోయినప్పుడే కష్టం అనిపిస్తుంది. ఒంటరిగా అయిపోయిన కారణంగా బరువు అనుభవం చేసుకుంటున్నారు. బాబాని తోడుగా చేసుకుంటే కష్టం సహజంగా అనుభవం అవుతుంది. ఒంటరిగా అనుభవం చేసుకుంటున్న కారణంగా బరువు అనిపిస్తుంది అందువలన బాబాని తోడుగా చేసుకుని కష్టాన్ని సహజంగా చేసుకోండి.

**సదా సహయోగి, స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేసేవారికి, ప్రతి సంకల్పం మరియు సెకనులో పుణ్యఖాతాను జమ చేసుకునేవారికి, మీ సమర్థత ద్వారా విశ్వాన్ని సమర్థంగా తయారుచేసే వారికి, ఇటువంటి మహాన్ ఆత్మలకు, సదా శ్రేష్ట ,పుణ్యాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# మరజీవ జన్మ యొక్క నిజ సంస్కారం మొదటి స్మృతి మరియు మొదటి మాట. 5-12-78

సర్వాత్మలపై దయ ఉంచుకునే వారు, విశ్వంలోని సర్వ శ్రేష్ఠ ఆత్మలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా విశ్వం యొక్క సర్వ శ్రేష్ఠ ఆత్మలను చూసి హర్షిస్తున్నారు. సర్వాత్మలలో చాలా కొద్ది మంది ఆత్మలకే ఇంత శ్రేష్ట భాగ్యం ఉంటుంది. ఎలాగైతే పిల్లలు భాగ్యవిధాత బాబాను చూసి హర్షిస్తున్నారో అలాగే బాబా కూడా భాగ్యవంతులైన పిల్లలను పొంది పిల్లల కంటే ఎక్కువ సంతోషిస్తున్నారు. ఎందుకంటే ఇంత సమయం నుండి విడిపోయిన పిల్లలందరు మరల కలుసుకున్నారు. అంటే సంతోషం ఎందుకు ఉండదు! ప్రతి బిడ్డ యొక్క విశేషత, ప్రతి సితార యొక్క మెరుపు, ప్రతి ఆత్మ యొక్క రంగు, ఆత్మీయత యొక్క ఈశ్వరీయ మెరుపు బాబా తెలుసుకున్నంతగా పిల్లలు స్వయం ఒక్కొక్క సారి మర్చిపోతున్నారు. సర్వ విఘ్నాలనుండి, సర్వ పరిస్థితుల నుండి లేదా తమోగుణీ ప్రకృతి యొక్క ఆపదలలో ఒక్క సెకనులో విజయం పొందాలంటే ఒక విషయం యొక్క నిశ్చయం మరియు నషా ఉండాలి. అది ఏమిటి? అది మీకు తెలుసు. సంకల్పం, స్మృతి వరకు తీసుకువచ్చారు కానీ సంస్కార రూపంలోకి తీసుకురాలేదు. ఆలోచిస్తున్నారు, అలా భావిస్తున్నారు కూడా, వింటున్నారు కూడా అయినా కానీ అప్పుడప్పుడు మర్చిపోతున్నారు. అది ఏమిటి? చాలా పాత విషయం. ఓహో నేను అనేది వింటూ సంతోషపడిపోతున్నారు అయినా కానీ మర్చిపోతున్నారు. ఈ మరజీవా జీవితం యొక్క జన్మ సంస్కారమే - ఓహో నేను. మీ జన్మ యొక్క నిజ సంస్కారం, మొదటి స్మృతి, మొదటి మాటయే - నేను శ్రేష్ఠ బ్రాహ్మణాత్మను అని. దీనిని కూడా మర్చిపోతున్నారు. మర్చిపోయే ఆట మంచిగా అనిపిస్తుంది. అర్థ కల్పం మర్చిపోయే ఆట ఆడుకున్నారు. ఇప్పుడు కూడా ఆ ఆటే మంచిగా అనిపిస్తుందా? బ్రాహ్మణులు అంటే స్మృతి స్వరూపులు. బ్రాహ్మణులు అంటే సమర్థ స్వరూపులు. స్వరూపాన్ని మర్చిపోయే వారిని ఏమంటారు? బాప్‌దాదాకి పిల్లల యొక్క ఈ ఆటను చూసి దయ వస్తుంది, నవ్వు కూడా వస్తుంది. ఇంత గొప్ప ఆత్మలు, కానీ చేసేది ఏమిటి. అని. ఇంకొక అద్భుతమైన ఆట కూడా ఆడుతున్నారు. అది ఏమిటి? మీకు చాలా బాగా తెలుసు. మీకు మీరే చెప్పండి ఏమి చేస్తున్నారో? కొంతమంది ఒయ్యారాలు చూపిస్తున్నారు మరియు కొంతమంది దాగుడుమూతలు ఆడుతున్నారు. ఒక్కొక్కసారి ఓహో అంటున్నారు. ఒక్కొక్కసారి అయ్యో, అయ్యో అంటున్నారు. ఇవన్నీ మీకు తెలుసు చేస్తున్నారు కానీ దీని కంటే మరొక అద్భుతమైన ఆట ఆడుతున్నారు. ఎప్పుడైతే బాబా వారిగా అయ్యారో, మరజీవ అయ్యారో అప్పుడు మీ మొదటి ప్రతిజ్ఞ ఏమిటి? ఇది కూడా మీకు బాగా తెలుసు. ప్రతిజ్ఞ ఏమి చేసారో తెలుసు. బాబా ప్రతిజ్ఞ చేయించారు మరియు మీరు స్వీకరించారు. స్వీకరించిన తర్వాత మరలా ఏమి చేస్తున్నారు? బాబా శూద్ర, వికారీ సంస్కారాలను వదలండి అని చెప్పారు. ఆత్మ యొక్క వికారాలనే సంస్కారాల రూపి శరీరాన్ని పరివర్తన చేసుకున్నారు. ఈశ్వరీయ సంస్కారాలనే దివ్య శరీరాన్ని ధరించారు శూద్రత్వం యొక్క గుర్తులు, అశుద్ధ వృత్తి మరియు దృష్టిని పరివర్తన చేసుకుని పవిత్ర దృష్టి మరియు వృత్తి యొక్క విశేష గుర్తులను ధారణ చేసారు. సర్వ శ్రేష్టాతి శ్రేష్టమైన సంబంధానికి మరియు సంపత్తికి అధికారిగా అయ్యారు. ఇది చాలా మంచిగా జ్ఞాపకం ఉంది. కానీ ఏమి చేస్తున్నారు? శ్రేష్టాత్మలు


Created by Universal Document Converter

సంకల్పం ద్వారా వదిలేసిన అంటే త్యాగం చేసిన వాటిని మరలా ధారణ చేయరు. ఎలాగైతే ఉన్నత కుటుంబీకులు క్రింద పడిపోయిన వస్తువులను తీసుకోరు. అలాగే మీరందరు సంకల్పం ధారణ చేసారు అంటే ఈ వికారాలను బుద్ధి నుండి వదేసారు. పనికిరానివిగా మరియు పాడైపోయినవిగా భావించి ప్రతిజ్ఞ చేశారు, త్యాగం చేశారు, మరియు " ఇది విషం, దీనిని మేం తీసుకోము " అని మాట ఇచ్చారు. మరలా ఏమి చేస్తున్నారు? వదేసిన వస్తువులను, మురికి వస్తువులను, పనికిరాని వస్తువులను, కుళ్ళిపోయిన వస్తువులను మరలా ఎందుకు ఉపయోగిస్తున్నారు? ఏమి ఆట ఆడుతున్నారో అర్థమైందా? అజ్ఞానుల ఆట ఆడుతున్నారు. ఈ ఆటను చూసి బాబాకు దయ మరియు నవ్వు కూడా వస్తుంది. అన్నీ తెలిసిన వారిగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు చేసే వారిగా అవ్వాలి. ఇప్పుడు ఏం చేస్తారు? చేసేవారిగా అయ్యే విశేష కార్యక్రమం చేసి చూపించండి. సంకల్పం ద్వారా త్యాగం చేసిన పనికిరాని వస్తువులను సంకల్పంలో కూడా స్వీకరించకండి. ఆలోచించుకోండి మరియు స్వయాన్ని అడగండి నేనెవరిని మరియు ఏమి చేస్తున్నాను అని. వాగ్దానం ఏమి చేశాను మరియు కర్మ ఏమి చేస్తున్నాను? అని. ప్రతిజ్ఞ ఏమి చేసాను మరియు ఏమి నిలుపుకుంటున్నాను అని. మీ స్వమానం, శ్రేష్ట స్మృతి, శ్రేష్ట జీవితం యొక్క సమర్థ స్వరూపంగా అవ్వండి. ఏం చెప్పారు మరియు ఏమి చేశారు? ఇప్పుడు ఇటువంటి అద్భుతమైన ఆట ఇప్పుడు ఆపేయండి. శ్రేష్ట స్వరూపులుగా, శ్రేష్ట పాత్రధారులుగా అయ్యి శ్రేష్టత యొక్క ఆట ఆడండి. ఇలా సంపూర్ణ ఆహుతి యొక్క సంకల్పం చేయండి అప్పుడే పరివర్తనా కార్యక్రమం పూర్తి అవుతుంది. ఈ కార్యక్రమం యొక్క తారీఖు సంఘటిత రూపంలో నిర్ణయించండి.

**ఈవిధంగా ధృడ సంకల్పధారులకు, సంకల్పం మరియు స్వరూపం యొక్క సమాన మూర్తులకు, అన్నీ తెలిసినవారిగా మరియు చేసేవారిగా ఉండేవారికి, ప్రతి కర్మ ద్వారా స్వయం యొక్క శ్రేష్టత మరియు బాబా యొక్క ప్రత్యక్షత చేసే సర్వ శ్రేష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాబా సమానంగా సంపూర్ణంగా అయిన దానికి గుర్తులు......7-12-78

సదా సర్వులకు ఉపకారం చేసే బాప్‌దాదా పిల్లలతో మాట్లాడుతున్నారు :-

సదా మీ స్మృతి యొక్క సమర్థత ద్వారా మూడు స్థానాలు మరియు మూడు స్థితులు నిరాకారి, ఆకారి మరియు సాకారి ఈ మూడు స్థితులలో సహజంగా స్థితులవ్వగలుగుతున్నారా?ఎలా అయితే ఆది స్థితి అయిన సాకార స్వరూపంలో సహజంగా స్థితులు అవ్వగలుగుతున్నారో అలాగే అనాది నిరాకారి స్థితి కూడా ఇంత సహజంగా అనుభవం అవుతుందా? ఇప్పుడిప్పుడే అనాది స్థితి మరలా ఇప్పుడిప్పుడే ఆది స్మృతి యొక్క సమర్థత ద్వారా రెండు స్థితులలో సమానత అనుభవం అవ్వాలి. ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఎలా అయితే సాకార స్వరూపం మీదిగా అనుభవం అవుతుంది మరియు స్థితులవ్వటం కూడా సహజంగా అనుభవం చేసుకుంటున్నారు అలాగే మీ అనాది, నిరాకారి స్వరూపంలో,సదా ఒకే అవినాశి స్వరూపంలో స్థితులవ్వటం కూడా సహజంగా ఉండాలి. సంకల్పం చేసిన వెంటనే స్థితులైపోవాలి.


Created by Universal Document Converter

సంకల్పం ద్వారా వదిలేసిన అంటే త్యాగం చేసిన వాటిని మరలా ధారణ చేయరు. ఎలాగైతే ఉన్నత కుటుంబీకులు క్రింద పడిపోయిన వస్తువులను తీసుకోరు. అలాగే మీరందరు సంకల్పం ధారణ చేసారు అంటే ఈ వికారాలను బుద్ధి నుండి వదేసారు. పనికిరానివిగా మరియు పాడైపోయినవిగా భావించి ప్రతిజ్ఞ చేశారు, త్యాగం చేశారు, మరియు " ఇది విషం, దీనిని మేం తీసుకోము " అని మాట ఇచ్చారు. మరలా ఏమి చేస్తున్నారు? వదేసిన వస్తువులను, మురికి వస్తువులను, పనికిరాని వస్తువులను, కుళ్ళిపోయిన వస్తువులను మరలా ఎందుకు ఉపయోగిస్తున్నారు? ఏమి ఆట ఆడుతున్నారో అర్థమైందా? అజ్ఞానుల ఆట ఆడుతున్నారు. ఈ ఆటను చూసి బాబాకు దయ మరియు నవ్వు కూడా వస్తుంది. అన్నీ తెలిసిన వారిగా అయితే అయ్యారు కానీ ఇప్పుడు చేసే వారిగా అవ్వాలి. ఇప్పుడు ఏం చేస్తారు? చేసేవారిగా అయ్యే విశేష కార్యక్రమం చేసి చూపించండి. సంకల్పం ద్వారా త్యాగం చేసిన పనికిరాని వస్తువులను సంకల్పంలో కూడా స్వీకరించకండి. ఆలోచించుకోండి మరియు స్వయాన్ని అడగండి నేనెవరిని మరియు ఏమి చేస్తున్నాను అని. వాగ్దానం ఏమి చేశాను మరియు కర్మ ఏమి చేస్తున్నాను? అని. ప్రతిజ్ఞ ఏమి చేసాను మరియు ఏమి నిలుపుకుంటున్నాను అని. మీ స్వమానం, శ్రేష్ట స్మృతి, శ్రేష్ట జీవితం యొక్క సమర్థ స్వరూపంగా అవ్వండి. ఏం చెప్పారు మరియు ఏమి చేశారు? ఇప్పుడు ఇటువంటి అద్భుతమైన ఆట ఇప్పుడు ఆపేయండి. శ్రేష్ట స్వరూపులుగా, శ్రేష్ట పాత్రధారులుగా అయ్యి శ్రేష్టత యొక్క ఆట ఆడండి. ఇలా సంపూర్ణ ఆహుతి యొక్క సంకల్పం చేయండి అప్పుడే పరివర్తనా కార్యక్రమం పూర్తి అవుతుంది. ఈ కార్యక్రమం యొక్క తారీఖు సంఘటిత రూపంలో నిర్ణయించండి.

**ఈవిధంగా ధృఢ సంకల్పధారులకు, సంకల్పం మరియు స్వరూపం యొక్క సమాన మూర్తులకు, అన్నీ తెలిసినవారిగా మరియు చేసేవారిగా ఉండేవారికి, ప్రతి కర్మ ద్వారా స్వయం యొక్క శ్రేష్టత మరియు బాబా యొక్క ప్రత్యక్షత చేసే సర్వ శ్రేష్ట ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## బాబా సమానంగా సంపూర్ణంగా అయిన దానికి గుర్తులు......7-12-78

సదా సర్వులకు ఉపకారం చేసే బాప్‌దాదా పిల్లలతో మాట్లాడుతున్నారు :-

సదా మీ స్మృతి యొక్క సమర్థత ద్వారా మూడు స్థానాలు మరియు మూడు స్థితులు నిరాకారి, ఆకారి మరియు సాకారి ఈ మూడు స్థితులలో సహజంగా స్థితులవ్వగలుగుతున్నారా?ఎలా అయితే ఆది స్థితి అయిన సాకార స్వరూపంలో సహజంగా స్థితులు అవ్వగలుగుతున్నారో అలాగే అనాది నిరాకారి స్థితి కూడా ఇంత సహజంగా అనుభవం అవుతుందా? ఇప్పుడిప్పుడే అనాది స్థితి మరలా ఇప్పుడిప్పుడే ఆది స్మృతి యొక్క సమర్థత ద్వారా రెండు స్థితులలో సమానత అనుభవం అవ్వాలి. ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఎలా అయితే సాకార స్వరూపం మీదిగా అనుభవం అవుతుంది మరియు స్థితులవ్వటం కూడా సహజంగా అనుభవం చేసుకుంటున్నారు అలాగే మీ అనాది, నిరాకారి స్వరూపంలో,సదా ఒకే అవినాశి స్వరూపంలో స్థితులవ్వటం కూడా సహజంగా ఉండాలి. సంకల్పం చేసిన వెంటనే స్థితులైపోవాలి.

Created by Universal Document Converter

దీనినే బాబా సమానమైన సంపూర్ణ స్థితి లేదా కర్మాతీత స్థితి అంటారు. అంతిమ స్థితికి ఎంత సమీపంగా చేరుకున్నాను? అని స్వయాన్ని అడగండి. ఎంత సంపూర్ణ స్థితికి సమీపంగా వస్తారో అంటే బాబాకి సమీపంగా అవుతారో దానిని అనుసరించే భవిష్య ప్రాలబ్ధంలో కూడా రాజ్యాధికారిగా అవుతారు మరియు వెనువెంట ఆది భక్తి జీవితంలో కూడా సమీప సంబంధంలో ఉంటారు. పూజ్య మరియు పూజారి రెండు జీవితాలలో సాకార బాబాకి సమీపంగా ఉంటారు అంటే మొత్తం కల్పం ఆది ఆత్మ యొక్క సంబంధ సంపర్కాలలో ఉంటారు. హీరో పాత్రధారితో మీకు కూడా రకరకాలైన నామరూపాలతో విశేష పాత్ర ఉంటుంది. ఇప్పటి సంపూర్ణ స్థితికి సమీపంగా అంటే బాప్‌దాదాకి ఎంత సమీపంగా ఉంటామో దాని ఆధారంగా కల్పమంతటి సమీపత ఆధారపడి ఉంటుంది అందువలన ఎంత కావాలంటే అంత మీ కల్పం యొక్క ప్రాలబ్ధం తయారు చేసుకోండి. సమీపతకి ఆధారం శ్రేష్టత. శ్రేష్టతకు ఆధారం - మీ మరజీవా జీవితంలో విశేషంగా రెండు విషయాలు పరిశీలించుకోండి. 1. సదా పరోపకారిగా ఉన్నానా? 2. ఆది నుండి అంతిమం వరకు సదా బాల బ్రహ్మచారిగా ఉన్నానా? అని. మరజీవా జీవితం యొక్క ఆదికాలం నుండి అంటే చిన్నతనం నుండి ఇప్పటి వరకు సదా బ్రహ్మోచారిగా ఉండాలి. బ్రహ్మోచారి జీవితం అంటే బ్రహ్మాబాబా సమానమైన పవిత్ర జీవితం. దీనినే బ్రహ్మాచారి లేదా బ్రహ్మోచారి అనండి ఆది నుండి అంతిమం వరకు అఖండంగా ఉండాలి. మాటిమాటికి ఖండితం అయిపోతే బాల బ్రహ్మాచారి లేదా సదా బ్రహ్మోచారి అని అనరు. ఏ రకమైన పవిత్రత అంటే స్వచ్ఛత ఖండితం అయినా పరమ పూజ్యనీయులుగా కాలేరు. బాబా సమానంగా అవ్వని కారణంగా సమీప సంబంధాలలోకి కూడా రాలేరు. అందువలన శ్రేష్టతకు ఆధారం, సమీపతకి ఆధారం బాల బ్రహ్మాచారి అంటే సదా బ్రహ్మోచారి వీరినే తండ్రిని అనుసరించేవారు అని కూడా అంటారు. కనుక స్వయాన్ని అఖండంగా ఉన్నానా? అని పరిశీలించుకోండి. అఖండంగా ఉండేవారికి సర్వ ప్రాప్తులు కూడా అఖండంగా అనుభవం అవుతాయి. ఖండిత పురుషార్థులకు ప్రాప్తులు కూడా అల్పకాలికంగానే అనుభవం అవుతాయి. సదా స్వచ్ఛంగా ఉందా? అని.మీ రిజిష్టర్‌ని పరిశీలించుకోండి. ఏ రకమైన మచ్చతో రిజిష్టర్‌ను పాడు చేసుకోలేదు కదా? సదా బ్రహ్మోచారి అంటే సంకల్పంలో కూడా ఏ రకమైన అపవిత్రత వృత్తి యొక్క చంచలంగా చేయకూడదు. మొదట వృత్తి యొక్క చంచలతయే ఓడిస్తుంది తర్వాత దృష్టి మరియు కర్మ యొక్క చంచలత వస్తుంది. వృత్తి యొక్క చంచలతయే రిజిష్టర్‌పై మచ్చ పడేలా చేస్తుంది అందువలన సదా వృత్తిలో కూడా సదా బ్రహ్మోచారిగా ఉండాలి.

ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క రిజిష్టర్‌ను చూస్తున్నారు. ఎంత మంది పిల్లలు సదా బ్రహ్మాచారిగా ఉన్నారు మరియు ఎంత బ్రహ్మోచారిగా ఉన్నారు అని. బాల బ్రహ్మాచారులకు గొప్పతనం ఉంటుంది. బాల బ్రహ్మాచారులు వర్తమాన సమయంలో కూడా పూజ్యులుగా అంటే శ్రేష్టంగా ఉంటారు. బాప్‌దాదా కూడా అటువంటి పిల్లలను పూజ్య రూపంలో చూస్తారు మరియు విశ్వం ముందు కూడా అంతిమంలో పూజ్యరూపంలో ప్రత్యక్షం అవుతారు. బాబా ముందు పూజ్యులుగా ప్రసిద్ధమైనవారు సదా సమీప సంబంధాలలో ఉంటారు. ఇలా మీ రిజిష్టర్‌ని చూసుకోవాలి. రెండవ విషయం పరోపకారం. దీని విస్తారం చాలా గుహ్యమైనది. దీని విస్తారం స్వయం ఆలోచించండి. విశ్వంపట్ల మరియు బ్రాహ్మణులపట్ల రెండు సంబంధాలలో సదా పరోపకారిగా అయ్యారా లేక ఒక్కొక్కసారి స్వ ఉపకారిగా, ఒక్కొక్కసారి పరోపకారిగా ఉన్నారా? వాస్తవానికి

Created by Universal Document Converter

పరోపకారమే స్వఉపకారం. ఈవిధంగా ఈ విషయంలో కూడా మీ రిజిష్టర్‌ను పరిశీలించుకోవాలి తర్వాత బాప్‌దాదా కూడా చెప్తారు. మంచిది.

సదా మీ యొక్క ఆది, అనాది స్వరూపంలో సహజంగా స్థితులయ్యే వారికి, సదా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండే పూజ్య ఆత్మలకు, మొత్తం కల్పంలో సమీప సంబంధాలలోకి వచ్చే ఆత్మలకు, సదా బ్రహ్మచారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విస్తారాన్ని చూడకుండా సారాన్ని అంటే బిందువుని చూడండి. 10-12-78

మధువన నివాసి త్యాగీ, తపస్వీ పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

మధువన నివాసీయులు అంటే మధురత అనే సాగరంలో సదా తేలియాడుతూ ఉండేవారు. బాప్‌దాదా యొక్క విశేష కర్మ భూమి, చరిత్ర భూమి, మధుర కలయిక భూమి, మహాన్ పుణ్యభూమి అటువంటి భూమి యొక్క నివాసీయులు ఎంత గొప్ప ఆత్మలు. నిరాకారి బాబాకి కూడా ఈ సాకార భూమి అంటే విశేష స్నేహం ఉంది. అటువంటి భూమి యొక్క నివాసీయులు అయిన మీరు కూడా అలా అనుభవం చేసుకుంటున్నారా? మధువనం అంటే మధుర భూమి. వృత్తిలో కూడా మధురత, మాటలో కూడా మధురత, ప్రతి కర్మలో కూడా మధురత ఉండాలి. భూమి ఎలాంటిదో ఆ భూమిలో ఉండేవారు కూడా అంత మహాన్ ఆత్మలు. మధువనంలో అనుభవం చేసుకున్న ఆత్మలు కూడా ఏమంటారు? మధువనం అంటే సంగమయుగీ స్వర్గం అంటే మీరు స్వర్గ భూమిలో ఉండేవారు. ఇప్పుడు కూడా స్వర్గంలో ఉన్నారు మరియు భవిష్యత్తులో కూడా స్వర్గంలో ఉంటారు. డబల్ స్వర్గానికి అధికారులు. ఎంత విశేషంగా అయ్యారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా మధువన నివాసీయులను కలుసుకోవటానికి వచ్చారు. బాబా అడుగుతున్నారు- స్వర్గం యొక్క విశేషత లేదా స్వర్గం యొక్క మహిమ ఏమిటి? స్వర్గం యొక్క విశేష మహిమ సదా సంపన్నత అంటే స్వర్గం యొక్క ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ ఉండదు. సంగమయుగీ స్వర్గం మరియు భవిష్య స్వర్గం రెండింటికి ఒకే విశేష మహిమ ఉంది. మధువనం నివాసీయులు అంటే సంగమయుగీ స్వర్గ నివాసీయులు. ఇలా సంపన్న స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? దీనితో మేము సదా తృప్తి ఆత్మలం అని అనుభవం అవుతుంది. కోరిక అంటే తెలియని స్థితి యొక్క సంస్కారం భవిష్య స్వర్గంలో స్వతహాగా ఉంటుంది అలాగే మధువన నివాసీయులకు ఈ సంస్కారం స్వతహాగా ఉందా? స్వర్గవాసీయులు అంటే ఈ అన్ని విషయాలలో స్వతహా,సంస్కార స్వరూపులుగా ఉన్నారా? ఎవరైనా మీరు ఎక్కడి నివాసీయులు అని అడిగితే చాలా సంతోషంతో, నిశ్చయంతో మేము మధువన నివాసీయులం అని చెప్తారు కదా! మధువన నివాసీయులు అని ఎలాగైతే ముద్ర పడిపోయిందో అలాగే స్థానంతో పాటూ స్థితికి కూడా ముద్ర పడాలి కదా! ఏదైనా చల్లని గదిలోకి వెళ్ళగానే అటువంటి స్థితి స్వతహాగానే వస్తుంది కదా! అలాగే మధువనానికి ఏదైతే మహిమ ఉందో అటువంటి సంస్కారం తయారయ్యిందా? సాకార రూపంలో లక్ష్య స్వరూపంగా అందరి ముందు మధువనం ఉంది. అందరు మధువనాన్నే కాపీ చేస్తారు. ఎవరి స్థితిలో అయినా అలజడి వస్తే అచంచల ఇల్లు (అచల్ ఘర్) అయిన మధువనమే జ్ఞాపకం వస్తుంది కదా!


Created by Universal Document Converter

పరోపకారమే స్వఉపకారం. ఈవిధంగా ఈ విషయంలో కూడా మీ రిజిష్టర్‌ను పరిశీలించుకోవాలి తర్వాత బాప్‌దాదా కూడా చెప్తారు. మంచిది.

సదా మీ యొక్క ఆది, అనాది స్వరూపంలో సహజంగా స్థితులయ్యే వారికి, సదా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండే పూజ్య ఆత్మలకు, మొత్తం కల్పంలో సమీప సంబంధాలలోకి వచ్చే ఆత్మలకు, సదా బ్రహ్మచారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## విస్తారాన్ని చూడకుండా సారాన్ని అంటే బిందువుని చూడండి. 10-12-78

మధువన నివాసి త్యాగీ, తపస్వీ పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

మధువన నివాసీయులు అంటే మధురత అనే సాగరంలో సదా తేలియాడుతూ ఉండేవారు. బాప్‌దాదా యొక్క విశేష కర్మ భూమి, చరిత్ర భూమి, మధుర కలయిక భూమి, మహాన్ పుణ్యభూమి అటువంటి భూమి యొక్క నివాసీయులు ఎంత గొప్ప ఆత్మలు. నిరాకారి బాబాకి కూడా ఈ సాకార భూమి అంటే విశేష స్నేహం ఉంది. అటువంటి భూమి యొక్క నివాసీయులు అయిన మీరు కూడా అలా అనుభవం చేసుకుంటున్నారా? మధువనం అంటే మధుర భూమి. వృత్తిలో కూడా మధురత, మాటలో కూడా మధురత, ప్రతి కర్మలో కూడా మధురత ఉండాలి. భూమి ఎలాంటిదో ఆ భూమిలో ఉండేవారు కూడా అంత మహాన్ ఆత్మలు. మధువనంలో అనుభవం చేసుకున్న ఆత్మలు కూడా ఏమంటారు? మధువనం అంటే సంగమయుగీ స్వర్గం అంటే మీరు స్వర్గ భూమిలో ఉండేవారు. ఇప్పుడు కూడా స్వర్గంలో ఉన్నారు మరియు భవిష్యత్తులో కూడా స్వర్గంలో ఉంటారు. డబల్ స్వర్గానికి అధికారులు. ఎంత విశేషంగా అయ్యారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా మధువన నివాసీయులను కలుసుకోవటానికి వచ్చారు. బాబా అడుగుతున్నారు- స్వర్గం యొక్క విశేషత లేదా స్వర్గం యొక్క మహిమ ఏమిటి? స్వర్గం యొక్క విశేష మహిమ సదా సంపన్నత అంటే స్వర్గం యొక్క ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ ఉండదు. సంగమయుగీ స్వర్గం మరియు భవిష్య స్వర్గం రెండింటికి ఒకే విశేష మహిమ ఉంది. మధువనం నివాసీయులు అంటే సంగమయుగీ స్వర్గ నివాసీయులు. ఇలా సంపన్న స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? దీనితో మేము సదా తృప్తి ఆత్మలం అని అనుభవం అవుతుంది. కోరిక అంటే తెలియని స్థితి యొక్క సంస్కారం భవిష్య స్వర్గంలో స్వతహాగా ఉంటుంది అలాగే మధువన నివాసీయులకు ఈ సంస్కారం స్వతహాగా ఉందా? స్వర్గవాసీయులు అంటే ఈ అన్ని విషయాలలో స్వతహా,సంస్కార స్వరూపులుగా ఉన్నారా? ఎవరైనా మీరు ఎక్కడి నివాసీయులు అని అడిగితే చాలా సంతోషంతో, నిశ్చయంతో మేము మధువన నివాసీయులం అని చెప్తారు కదా! మధువన నివాసీయులు అని ఎలాగైతే ముద్ర పడిపోయిందో అలాగే స్థానంతో పాటూ స్థితికి కూడా ముద్ర పడాలి కదా! ఏదైనా చల్లని గదిలోకి వెళ్ళగానే అటువంటి స్థితి స్వతహాగానే వస్తుంది కదా! అలాగే మధువనానికి ఏదైతే మహిమ ఉందో అటువంటి సంస్కారం తయారయ్యిందా? సాకార రూపంలో లక్ష్య స్వరూపంగా అందరి ముందు మధువనం ఉంది. అందరు మధువనాన్నే కాపీ చేస్తారు. ఎవరి స్థితిలో అయినా అలజడి వస్తే అచంచల ఇల్లు (అచల్ ఘర్) అయిన మధువనమే జ్ఞాపకం వస్తుంది కదా!

Created by Universal Document Converter

మధువనం అనే అచంచల ఇంటిలోకి రాగానే అందరు అచంచలంగా అయిపోతారు. ఇటువంటి భావనతో, శుభ కామనతో అందరు మధువనం వస్తారు. అనేకుల అలజడులను తొలగించే స్థానం అచంచల ఇల్లు మధువనం అయితే మధువనంలో ఉండేవారు కూడా సదా అచంచలంగా ఉంటారు కదా! ఇటువంటి స్థితి అనేకులకు మార్గదర్శకంగా ఉంటుంది. ఎందుకంటే మధువనం అనేది లైట్ హౌస్. సర్వ సేవాకేంద్రాల వారికి సహయోగం ఇచ్చేవారు మధువన నివాసీయులు. సదా సంకల్పం, మాట, కర్మతో ఒకరికొకరు సహయోగి అయితే తోడుగా ఉండేవారు కూడా సహయోగి అవుతారు కదా! పిల్లలందరికి ఫలితం కొరకు ఒక సంవత్సరం లభించింది. ఈ ఒక్క సంవత్సరంలో ఏమి పరివర్తన తీసుకువచ్చారు? ఆ అనుభవం ఇతరులకి వినిపిస్తే వారు కూడా పరివర్తన అయిపోవాలి. ఒక్కొక్కసారి మనం చూస్తూ ఉంటాం - కొంతమంది ఆత్మలు సత్యమైన మనస్సుతో, ఉల్లాసంగా బాబాపై స్నేహంతో అనుభవం వినిపిస్తారు ఆ అనుభవం వింటూ కొంతమంది ఆత్మలు పరివర్తన అయిపోతారు. ఒకరి పరివర్తన అనేక ఆత్మల పరివర్తనకు ఆధారం అవుతుంది. ఇలా పరివర్తన అయ్యారా? అది అనేకులకు ఉదాహరణగా ఉండాలి. ఈ ఒక్క సంవత్సరంలో ఇలాంటి అద్భుతమైన అనుభవం ఏమైనా అయ్యిందా? ఎవరెవరిని హైజంప్ చేయించారు? ఎవరు లిఫ్ట్ యొక్క బహుమతి తీసుకున్నారు?

ఎలాగైతే ఈ రోజుల్లో టి.వీలో ఒక స్థానం యొక్క చిత్రం నలువైపుల కనిపిస్తుంది. మధువనం కూడా టి.వి స్టేషన్.నలువైపుల సెట్ పెట్టబడి ఉంది. టి.వి స్టేషన్‌లో ఏ పాత్ర జరుగుతుందో అది స్వతహాగా నలువైపుల కనిపిస్తుంది. మధువన నివాసీయుల ప్రతి సంకల్పం కూడా నలువైపుల కనిపిస్తుంది అంటే వ్యాపిస్తుంది ఎందుకంటే నలువైపుల టి.వి సెట్స్ పెట్టబడి ఉన్నాయి. ఎలాగైతే ఈ రోజుల్లో విజ్ఞాన సాధనాల ద్వారా సంకల్పాల యొక్క గతిని లేదా మానకిక స్థితిని పరిశీలించగలుగుతున్నారో అదేవిధంగా మధువన నివాసీయుల సంకల్పాల వేగాన్ని లేదా మానసిక స్థితిని పరిశీలిస్తున్నారు అలాగే మధువన నివాసీయుల సంకల్పాల వేగం లేదా మానసిక స్థితి నలువైపుల వ్యాపిస్తుంది. అందువలన ప్రతి సంకల్పంపై ధ్యాస ఉండాలి. దీనిలో సోమరితనం ఉండకూడదు. మధువన నివాసీయులు మధువనంలో కూర్చుని కూడా విశేష సంకల్పం ద్వారా ఈ ఒకే స్థానంలో కూర్చుని కూడా తరంగాలను నలువైపులకు పంపవచ్చు. ఎలాగైతే స్థూలమైన వస్తువు యొక్క సువాసన నలువైపుల వ్యాపిస్తుందో అలాగే ఈ తరంగాలు కూడా సంకల్పం ద్వారా నలువైపుల వ్యాపిస్తాయి. మధువన నివాసీయులకు ఇది విశేషమైన సేవ. మధువనంలో ఏదైనా విశేష బట్టీ చేస్తే దాని తరంగాలు నలువైపుల వ్యాపిస్తాయి కదా! ఉత్తరాల ద్వారా సమాచారం అందకపోయినా సూక్ష్మ తరంగాల చాలా సహజంగా నలువైపులకు వ్యాపిస్తాయి. అయితే ఇటువంటి సేవ కూడా చేస్తున్నారా లేక కేవలం యజ్ఞాన్ని సంభాళించే సేవయే చేస్తున్నారా? కర్మ ద్వారా కర్మణా సేవ చేయాలి కానీ దానితో పాటు మనసా సేవ యొక్క బాధ్యత ఉందా? బాప్‌దాదా అయితే ఈ సంవత్సరం యొక్క ఫలితాన్ని చూడటానికి వచ్చారు కదా! ఎవరైతే సదా సమీపంగా ఉంటున్నారో వారు ఎంత వరకు గౌరవయుక్తంగా పాస్ అయ్యారు? (పాస్ విత్ ఆనర్) అని. ఎవరైతే సదా మహాన్ ఆత్మలతో ఉంటున్నారో, స్థానం కూడా గొప్పది మరి అటువంటి ఆత్మల ప్రాలబ్ధం ఎలా ఉంటుంది! మరియు సాకారంలో సమీపంగా ఉంటున్నారు. ఇటువంటి ఆత్మల యొక్క ప్రాలబ్ధం ఏమిటి? శాస్త్రాలలో కూడా మధువనం యొక్క మహిమ విశేషంగా కీర్తించబడింది కనుక మధువన నివాసీయులు అంటే ప్రతి విషయంలో విశేషాత్మలు. ప్రతి సమయం ఏదోక


Created by Universal Document Converter

విశేషత చూపించేవారు. ఏ గ్రూప్ వారు వచ్చినా మధువన నివాసీయులు ఈ విశేషతను అనుభవం చేసుకుంటారు. మధువన స్వర్గంలో ప్రతి ఆత్మ సదా తృప్తి ఆత్మ మరియు సంపన్న మూర్తులు. దీనికి ఆధారం- సదా ఒకే లక్ష్యం ఉండాలి - 'మేము దాత పిల్లలుగా అయ్యి సర్వాత్మలకి ఇవ్వాలి కానీ తీసుకోకూడదు' అని. వీరు చేస్తే నేను చేస్తాను అని కాదు. ప్రతి ఒక్కరు దాత యొక్క భావన ఉంచుకుంటే అందరు ఇచ్చేవారిగా అంటే సంపన్న ఆత్మగా అయిపోతారు. సంపన్నంగా కాకపోతే ఇవ్వలేరు. ఎవరైతే సంపన్న ఆత్మగా అవుతారో వారు సదా తప్పకుండా తృప్తి ఆత్మగా ఉంటారు. నేను ఇచ్చేటటువంటి దాత యొక్క సంతానాన్ని అందువలన ఇవ్వటమే తీసుకోవటం అనుకోవాలి. ఎంత ఇస్తామో అంతా తీసుకోవటమే. ప్రత్యక్షంగా తీసుకునేవారిగా కాదు, ఇచ్చేవారిగా అవ్వాలి. దాత యొక్క భావన సదా నిర్విఘ్నంగా, కోరికంటే ఏమిటో తెలియని స్థితిని అనుభవం చేయిస్తుంది. సదా ఒకే లక్ష్యం వైపు దృష్టి ఉండాలి. ఆ లక్ష్యం-బిందువు. ఒకే లక్ష్యం అంటే సదా బిందువు వైపు చూడాలి, ఇక ఇతర విషయాలు చూస్తూ కూడా చూడకూడదు. మన దృష్టి ఒక బిందువు వైపే ఉండాలి. స్మృతిచిహ్నంలో కూడా చూపిస్తారు కదా - అర్జునునికి చేప వైపు కాకుండా కన్ను యొక్క బిందువు వైపే దృష్టి ఉంది. చేప అంటే విస్తారం. సారం అంటే బిందువు.విస్తారాన్ని చూడలేదు సారం అంటే ఒకే బిందువుని చూసాడు. అదేవిధంగా ఇతర విషయాలు చూస్తే విఘ్నాలు వస్తాయి మరియు సారం అంటే ఒక బిందువునే చూస్తే బిందురూప స్థితి తయారవుతుంది మరియు బిందువు పెట్టగలుగుతారు. కర్మలో కూడా ఫుల్ స్టాప్ అంటే బిందువు. స్మృతిలో కూడా బిందువు అంటే బీజరూప స్థితి ఉంటుంది. ఈ విశేష అభ్యాసం చేయాలి. విస్తారాన్ని చూస్తూ కూడా చూడకూడదు. వింటూ కూడా వినకూడదు. ఇది ఇప్పటి నుండి కావాలి. అంతిమంలో నలువైపుల అలజడుల ధ్వని చాలా దు:ఖమయంగా ఉంటుంది, దృశ్యాలు కూడా చాలా భయంకరంగా ఉంటాయి. వాటితో పోలిస్తే ఇప్పటి విషయాలు ఏమీ కాదు. ఒకవేళ ఇప్పటి నుండి వింటూ వినకుండా, చూస్తూ చూడకుండా ఉండే అభ్యాసం లేకపోతే అంతిమంలో విరాట దృశ్యాలను చూసి ఒక సెకను యొక్క పరీక్షలో సదాకాలిక ఫెయిల్ మార్క్స్ వస్తాయి. అందువలన ఈ అభ్యాసం కూడా విశేషంగా ఉండాలి. సాకార శరీరం కూడా ఆకారీ శరీరంగా అనుభవం అవ్వాలి.ఇటువంటి స్థితి ఉండాలి. ఎలా అయితే సాకారంగా చూశారు కదా సాకారీ శరీరం కూడా ఆకారీ ఫరిస్తా రూపంగా అనుభవం అయ్యేది. నడుస్తూ, తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ ఫరిస్తాగా అనుభవం చేసుకునేవారు. శరీరం అదే కానీ స్థూల శరీరం యొక్క అభిమానం సమాప్తి అయిపోయిన కారణంగా స్థూల శరీరం ఉన్నా కానీ ఆకారీ రూపాన్ని అనుభవం చేసుకునేవారు. ఇటువంటి అభ్యాసం మీ అందరికి ఉండాలి. కర్మేంద్రియాల ద్వారా కర్మ జరుగుతూ ఉండాలి కానీ మనసా శక్తి ద్వారా వాయుమండలాన్ని శక్తి శాలిగా, స్నేహ సంపన్నంగా, సర్వులకి సహయోగం ఇచ్చే తరంగాలు వ్యాపింపచేయాలి. ఏ స్థానానికి వెళ్ళినా ఫరిస్తా రూపం కనిపించాలి. కర్మ చేస్తున్నారు కానీ ఒకే సమయంలో కర్మ మరియు మనస్సు రెండింటి సమానత ఉండాలి. ఆదిలో అభ్యాసం చేయించేవారు. కర్మ సాధారణంగా ఉన్నా కానీ స్థితి ఎంత మహాన్‌గా ఉండాలంటే సాధారణ కర్మ చేస్తున్నా కానీ సాక్షాత్కార మూర్తిగా కనిపించాలి అని. స్థూల పని అంటే బట్టలు ఉతుకుతున్నా, సామానులు తోముతున్నా, బండారీలో సేవ చేస్తున్నా కానీ స్థితి మహాన్‌గా ఉండాలి. చూసేవారు 'ఇంత మహాన్ ఆత్మలు ఫరిస్తా రూపంతో కార్యం చేస్తున్నారు అని' వర్ణన చేసే సమయం కూడా ఎదురుగా వస్తుంది. కార్యం సాధారణమైనది అయినా కానీ


Created by Universal Document Converter

స్థితి అతి శ్రేష్టంగా ఉండాలి.సత్య యుగీ రాజ్యాధికారి ఆత్మలు మీ భవిష్య రూపాన్ని ప్రత్యక్షంగా చూసి మహారాజా, మహారాణీ ఆత్మలు ఈ కార్యం చేస్తున్నారా అని ఆశ్చర్యపోతారు విశ్వ మహారాజులు భోజనం తయారు చేస్తున్నారా? అనుకుంటారు. అలాగే కాబోయే భక్తులు కూడా మా శ్రేష్ట పూజ్య ఇష్ట దేవతలు ఈ కార్యం చేస్తున్నారు అని ఆశ్చర్యపోతారు. నడుస్తూ, తిరుగుతూ ఇష్ట దేవతల సాక్షాత్కారం స్పష్టంగా కనిపిస్తుంది. అంతిమంలో పూజ్య స్వరూపం ప్రత్యక్షంగా కనిపిస్తుంది మరియు ఫరిస్తారూపం కూడా ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అర్జునునికి మహిమ ఉంది కదా సాధారణ స్నేహితుని రూపం కాకుండా వాస్తవిక రూపాన్ని సాక్షాత్కారం చేసుకున్న తర్వాత నీవెవరు అని వర్ణన చేస్తాడు. ఉన్నది సాధారణ స్నేహితుని రూపంలో అయినా కానీ ఇంత శ్రేష్టమా అని అనుకుంటాడు. అదేవిధంగా నడుస్తూ, తిరుగుతూ మీ సాక్షాత్కారాలు కూడా అవుతాయి. దివ్యదృష్టిలోకి వెళ్ళి చూస్తే అది వేరే విషయంగా అనిపిస్తుంది. ఆదిలో నడుస్తూ, తిరుగుతూ కూడా దివ్యదృష్టి ద్వారా చూసేవారు. అలా ఇది కూడా ధ్యానం లోకి వెళ్ళి చూసే విషయం కాదు. ఎలా అయితే ఆదిలో ఒక సాకార బాబా ద్వారా ఎలాగైతే అనుభవాలు చేసుకున్నారో అలాగే అంతిమంలో మీ అందరి యొక్క సాక్షాత్కారాలు అవుతాయి. మీ సాధారణ రూపం మాయం అయిపోయి ఫరిస్తా రూపం, పూజ్య రూపం చూస్తారు. ఆదిలో ఆకారి బ్రహ్మ మరియు శ్రీకృష్ణుడు ఇద్దరు సాక్షాత్కారం అయ్యేవారు. అలాగే ఇప్పుడు కూడా ఈ సాధారణ రూపం చూసినా కానీ కనిపించదు. మీ పూజ్య దేవీ, దేవతా రూపాన్ని లేదా ఫరిస్తా రూపాన్ని చూస్తారు కానీ ఇది ఎప్పుడు జరుగుతుందంటే ఎప్పుడైతే మీరు చూస్తూ కూడా చూడనట్లుగా ఉండే పురుషార్థం చేస్తారో అప్పుడు జరుగుతుంది. కళ్ళు తెరచి ఉండగానే ఒక్క సెకనులో సాక్షాత్కారం అవుతుంది. ఇటువంటి స్థితి తయారు చేసుకునేటందుకు విశేష అభ్యాసం- వింటూ కూడా వినకూడదు, చూస్తూ కూడా చూడకూడదు. ఒకే విషయం వినండి మరియు ఒక బిందువునే చూడండి. విస్తారాన్ని చూడకుండా సారాన్ని చూడండి. విస్తారాన్ని వినకుండా సదా సారాన్నే వినండి. ఇటువంటి గారడీ నగరంగా మధువనం అవుతుంది. విన్నారా! మధువనం యొక్క మహత్యం అంటే మధువన నివాసీయుల యొక్క మహత్యం.

మధువనం అంటే శక్తి సేన అంటే విశేషాత్మల సేన. ప్రతి ఒక్కరు తమ విశేషత గురించి మంచిగా తెలుసుకుంటున్నారు కదా! విశేషత కారణంగానే విశేష భూమి యొక్క నివాసీయులుగా అయ్యారు. ఈ సంతోషం ఉంటుందా? వెనుకటి ఖాతా అయితే ప్రతి ఒక్కరిది ఎవరిది వారిది, అది పూర్తవుతూ ఉంటుంది కానీ దానితో పాటు డ్రామానుసారం ఏదోక విశేషత కూడా ఉంటుంది. దీని కారణంగానే విశేష పాత్ర లభించింది. సదా పుణ్య భూమిలో మరియు శ్రేష్ట ఆత్మల సాంగత్యంలో ఉండటం ఇది కూడా విశేష పాత్ర మరియు ఇది కూడా తక్కువ భాగ్యం కాదు. జడచిత్రాల మందిరాలకు పూజారులు అయిన వారు స్వయాన్ని ఎంత గొప్పగా భావిస్తారు! వారు పూజారులే కానీ ఎంత నషా ఉంటుంది! ఎందుకంటే మేము విగ్రహానికి సమీపంగా ఉండే వాళ్ళం అని భావిస్తారు. జడ చిత్రాల యొక్క పూజారులే ఇంత నషాగా ఉంటే ఇక్కడ పూజారులు అన్న విషయమే ఉండదు. ఇక్కడ సంపర్కంలో, సాంగత్యంలో ఉండే సహయోగులకు ఎంత నషా మరియు ఎంత సంతోషం ఉండాలి! ఈశ్వరీయ పరివారంలోకి వచ్చిన ఆత్మకి ఏ విశేషత లేకపోవటం అనేది ఉండదు. అందువలన మీ విశేషతను తెలుసుకుని కార్యంలో ఉపయోగించండి. ఏ గుణం లేదా విశేషతను అయినా కర్మణాలో అయినా,మధురతా గుణం అయినా, స్నేహం


Created by Universal Document Converter

యొక్క గుణం అయినా దానిని కార్యంలోకి తీసుకురండి. ఎలా అయితే లోహం పారసాన్ని అంటుకుంటే అది కూడా పారసంగా అయిపోతుంది. అలాగే ఒక గుణాన్ని లేదా విశేషతను సేవలో ఉపయోగిస్తే దానికి ఫలితంగా ఒకటికి లక్ష రెట్లు లభించటం ద్వారా ఆ ఒక విశేషత అనేక సమయాలలో ఫలం ఇవ్వటానికి యోగ్యంగా అవుతుంది. ఎలా అయితే ఒక విత్తనం వేస్తే చాలా ఫలాలు వస్తాయో అలాగే ఒక విశేషతను కార్యంలో ఉపయోగించటం అంటే భూమిలో బీజం వేయటం.కనుక మీరు ఎంత అదృష్టవంతులో అర్థమైందా! బ్రాహ్మణ పరివారంలో జన్మ తీసుకున్నారు అంటే జన్మతో పాటు ఏదోక విశేషత యొక్క అదృష్టాన్ని వెంట తీసుకునే వచ్చారు కానీ దానిని కార్యంలో ఎంత వరకు ఉపయోగిస్తున్నారు అనే దానిలోనే కూడా తేడా ఉంటుంది. జన్మయే భాగ్యం కానీ భాగ్యాన్ని కర్మలో లేదా సేవలో ఉపయోగించటం వలన అనేక సమయాలలో భాగ్యం యొక్క ఫలం రావాలి కానీ విత్తనం నాటే పద్ధతి రావాలి. ఫలం తప్పకుండా వస్తుంది. బీజం వేయటం అంటే విశేషత రూపీ బీజాన్ని సేవలో ఉపయోగించటం. ఇక్కడ అయితే అందరు భాగ్యం యొక్క సింహాసనాధికారులే. ఈ భాగ్యం కోసమే కల్ప పూర్వం యొక్క స్మృతిచిహ్నంలో కూడా ఇప్పటి వరకు ఒక్క సెకను సమీపంగా ఉండటం కూడా గొప్పగా భావిస్తారు. కానీ మీరు ప్రత్యక్షంగా ఉన్నారు కనుక మీ సంతోషం, భాగ్యం, ఎంత శ్రేష్టమైనది! శ్రేష్టతను ఎదురుగా ఉంచుకోవటం ద్వారా వ్యర్థ విషయాలు సమాప్తి అయిపోతాయి. మంచిది.

పాండవులు అంటే సదా విజయీలు. విజయం కారణంగానే పాండవుల పేరు ప్రసిద్ధమైంది. పాండవ సేన అంటే విశేషంగా సాగరుని యొక్క ఒడ్డులో శ్రేష్ట సాంగత్యంలో ఉండేవారు. ఇలా పాండవ సేనగా, సదా విజయీగా ఉన్నారా? విజయం యొక్క ఆట సదా నడుస్తుందా లేక గెలుపు, ఓటమిల ఆట నడుస్తుందా? ఇప్పటి సమయం మరియు సహయోగం అనుసరించి డ్రామానుసారం లభించిన భాగ్యానుసారం సదా విజయం యొక్క ఆట నడవాలి.

డ్రామానుసారం ఏదైతే విశేషత లభించిందో దానిని సదా కార్యంలో ఉపయోగిస్తే అప్పుడు ఇతరులకి కూడా ఆ విశేషత కనిపిస్తుంది. విశేషతలను చూడకుండా విషయాలను చూస్తున్నారు అందువలనే ఓడిపోతున్నారు. ప్రతి ఒక్కరి విశేషతను స్మృతిలో ఉంచుకోండి. ఒకరికొకరు నమ్మకంగా ఉండండి. అప్పుడు వారి విషయాల యొక్క భావం మారిపోతుంది. పరస్పరం ఎవరైనా ఇద్దరు స్నేహితులుంటే వారి మధ్యలో ఎవరైనా వచ్చి ఏదైనా నింద చేసినా వారు వారి భావనను కూడా మార్చేస్తారు కదా! ఎవరికైనా బ్రహ్మబాబా గురించి వీరు ఎవరు అని అన్నప్పుడు మీరు వారిని నిందిస్తారు వారు అడిగితే ఇది నింద కాదు, ఇది స్పష్టీకరణ అని నిశ్చయంతో చెప్తారు కదా! నిశ్చయం ఉన్న చోట మాటల యొక్క భావం మారిపోయి సాధారణ విషయంగా అయిపోతుంది. ప్రతి ఒక్కరి విశేషతను చూస్తే అప్పుడు అనేకులు ఉన్నా కానీ ఒక్కరిగానే కనిపిస్తారు. ఏకీమత సంఘటనగా అయిపోతుంది. ఎవరు ఎవరి గురించి అయినా గ్లాని విషయాలు వినిపిస్తే మీరు దానికి ప్రోత్సాహం ఇవ్వడానికి బదులు ఆ విన్పించేవారి రూపాన్ని పరివర్తన చేయండి.అంటే భావనను పరివర్తన చేయండి. ఈ అభ్యాసం ఉండాలి లేకపోతే ఒకరి విషయం ఇంకొకరితో, ఇంకొకరి విషయం మరలా ఇంకొకరితో ఇలా చెప్పటం వలన వ్యర్థ విషయాలు వాతావరణంలో వ్యాపిస్తాయి దీని కారణంగా శక్తిశాలి వాతావరణం తయారవ్వటంలేదు, సాక్షాత్కారమూర్తిగా కూడా కాలేకపోతున్నారు. అందువలన సదా సర్వులపట్ల శుభ భావన కళ్యాణకారి భావన ఉండాలి. ఒకరికొకరు గ్లాని చేసే విషయాలు వినటం అంటే సమయాన్ని వ్యర్థం చేసుకోవటం.


Created by Universal Document Converter

సంపాదన నుండి వంచితం అయిపోవటం. ఒకవేళ మీరు వారిని పరివర్తన చేయగలిగితే వినండి లేదంటే వింటూ కూడా వినకండి.

ప్రతీ ఒక్కరి విశేషతను వర్ణన చేయండి. మేం ఇలా చూశాం అని ఎవరైనా అన్నా కానీ మీ నోటి నుండి మాత్రం ఇటువంటి విషయాలు రాకూడదు. మీరు వారి విశేషతను వినిపించి ఆ విషయాన్ని మార్చండి. ప్రతి ఒక్కరి నోటి నుండి ప్రతి ఒక్కరి గురించి ఓహో ఓహో అనే రావాలి. అప్పుడే బాబా యొక్క ఓహో ఓహో అనే మహిమ వస్తుంది. ఏదైనా విషయం పైకి, క్రిందికి అయినా దానిని చూసినా, వినినా దానిని మనస్సులో ఉంచుకోవద్దు. విన్నారు అయిపోయింది. స్వయాన్ని సదా ఖాళీగా, తేలికగా ఉంచుకోండి. ఒకవేళ మనస్సులో ఏ విషయాలైనా ఉంటే ఆ విషయాలు ఉన్న చోట బాబా ఉండరు.

ఎవరి అవగుణాలను ఒకరి ముందు ఒకరు వర్ణన చేయకూడదు ఎందుకంటే దానిని వర్ణన చేయటం అంటే రోగం యొక్క కీటాణువులు వ్యాపింపచేయటం. ఇలా ఏవైనా రోగం యొక్క కీటాణువులు ఉంటే ఆ సమయంలోనే మంచి శక్తిశాలి మందు వేసి సమాప్తి చేసేస్తారు. ఎవరైనా ఫలానా వారు ఎలా ఉన్నారు అని అడిగితే మనస్సుతో చాలా బావున్నారు అని రావాలి. అనేక భావాలతో, అనేక ఆత్మలు వస్తారు కానీ మీ నుండి శుభభావన యొక్క విషయాలే తీసుకువెళ్ళాలి. భావన శుభంగా ఉండాలి. ఒకే భావన, ఒకే కామన, ఒకే సంలగ్నతలో నిర్విఘ్నంగా ఉండాలి. వ్యర్థ విషయాల యొక్క ఖాతా సమాప్తి అయిపోవాలి మరియు సంతోష విషయాల యొక్క ఖాతా జమ అవ్వాలి. సంతోషంతో ఊగే ఆత్మలుగా అందరికీ కనిపించాలి. ప్రతి మాటలో ఆత్మీయత ఉండాలి. ఆత్మీయత అనే మాట చాలా మధురంగా ఉంటుంది. సమయానుసారం స్థితి కూడా చాలా ఉన్నతంగా ఉండాలి. ఏక్కేకళ అంటే మొదట ఉన్న స్థితిని దాటి వెళ్ళిపోవాలి. సాక్షాత్కారమూర్తిగా కనిపించాలి అటువంటి స్థితి ఉండాలి. అప్పుడు మీ ముందు ఎంత గుంపు ఉంటుందో ! చూడండి. మీ స్థితి సదా ఏకాగ్రంగా ఉండాలి. అప్పుడే పేరు ప్రసిద్ధమవుతుంది. వృత్తిని, దృష్టిని, స్వభావాన్ని అన్నింటిని పరిశీలించేవారు వస్తారు కానీ వారికి సత్య జ్ఞానం యొక్క పరిచయం లభిస్తుంది. మంచిది,

## పరోపకారిగా ఏవిధంగా అవ్వాలి?.....12-12-78

గుణాల సాగరుడు, సదా దాత, సర్వశక్తివంతుడు అయిన శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఆత్మిక పూలతోటను అనగా సదా ఆత్మిక గులాబీలు అయిన పిల్లల యొక్క సంఘటనను చూసి బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతను చూస్తున్నారు. మూడు రకాలైన విశేషతలు ఉన్నాయి. 1. సదా తమ ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులయ్యేవారు అంటే సదా వికసించి ఉన్నవారు. 2. ఆత్మీయత యొక్క స్థితిని అనుసరించి సదా వికసించి లేరు కానీ నిశ్చయ స్వరూపులుగా ఉన్న కారణంగా రూపం యొక్క సుందరత మంచిగా ఉంది. 3. బాబాతో స్నేహం మరియు సంబంధం ఆధారంగా సగం వికసించి ఉన్నా కూడా స్నేహం మరియు సంబంధం యొక్క సువాసనాభరితంగా ఉన్నారు ఇలా మూడు రకాలైన ఆత్మిక గులాబీలు ఉన్న ఆత్మిక పూల తోటను చూసి బాప్‌దాదా సదా సువాసనను ఆస్వాదిస్తూ ఉంటారు. నేనెవరు? అని ఇప్పుడు


Created by Universal Document Converter

సంపాదన నుండి వంచితం అయిపోవటం. ఒకవేళ మీరు వారిని పరివర్తన చేయగలిగితే వినండి లేదంటే వింటూ కూడా వినకండి.

ప్రతీ ఒక్కరి విశేషతను వర్ణన చేయండి. మేం ఇలా చూశాం అని ఎవరైనా అన్నా కానీ మీ నోటి నుండి మాత్రం ఇటువంటి విషయాలు రాకూడదు. మీరు వారి విశేషతను వినిపించి ఆ విషయాన్ని మార్చండి. ప్రతి ఒక్కరి నోటి నుండి ప్రతి ఒక్కరి గురించి ఓహో ఓహో అనే రావాలి. అప్పుడే బాబా యొక్క ఓహో ఓహో అనే మహిమ వస్తుంది. ఏదైనా విషయం పైకి, క్రిందికి అయినా దానిని చూసినా, వినినా దానిని మనస్సులో ఉంచుకోవద్దు. విన్నారు అయిపోయింది. స్వయాన్ని సదా ఖాళీగా, తేలికగా ఉంచుకోండి. ఒకవేళ మనస్సులో ఏ విషయాలైనా ఉంటే ఆ విషయాలు ఉన్న చోట బాబా ఉండరు.

ఎవరి అవగుణాలను ఒకరి ముందు ఒకరు వర్ణన చేయకూడదు ఎందుకంటే దానిని వర్ణన చేయటం అంటే రోగం యొక్క కీటాణువులు వ్యాపింపచేయటం. ఇలా ఏవైనా రోగం యొక్క కీటాణువులు ఉంటే ఆ సమయంలోనే మంచి శక్తిశాలి మందు వేసి సమాప్తి చేసేస్తారు. ఎవరైనా ఫలానా వారు ఎలా ఉన్నారు అని అడిగితే మనస్సుతో చాలా బావున్నారు అని రావాలి. అనేక భావాలతో, అనేక ఆత్మలు వస్తారు కానీ మీ నుండి శుభభావన యొక్క విషయాలే తీసుకువెళ్ళాలి. భావన శుభంగా ఉండాలి. ఒకే భావన, ఒకే కామన, ఒకే సంలగ్నతలో నిర్విఘ్నంగా ఉండాలి. వ్యర్థ విషయాల యొక్క ఖాతా సమాప్తి అయిపోవాలి మరియు సంతోష విషయాల యొక్క ఖాతా జమ అవ్వాలి. సంతోషంతో ఊగే ఆత్మలుగా అందరికీ కనిపించాలి. ప్రతి మాటలో ఆత్మీయత ఉండాలి. ఆత్మీయత అనే మాట చాలా మధురంగా ఉంటుంది. సమయానుసారం స్థితి కూడా చాలా ఉన్నతంగా ఉండాలి. ఏక్కేకళ అంటే మొదట ఉన్న స్థితిని దాటి వెళ్ళిపోవాలి. సాక్షాత్కారమూర్తిగా కనిపించాలి అటువంటి స్థితి ఉండాలి. అప్పుడు మీ ముందు ఎంత గుంపు ఉంటుందో ! చూడండి. మీ స్థితి సదా ఏకాగ్రంగా ఉండాలి. అప్పుడే పేరు ప్రసిద్ధమవుతుంది. వృత్తిని, దృష్టిని, స్వభావాన్ని అన్నింటిని పరిశీలించేవారు వస్తారు కానీ వారికి సత్య జ్ఞానం యొక్క పరిచయం లభిస్తుంది. మంచిది,

## పరోపకారిగా ఏ విధంగా అవ్వాలి? .....12-12-78

గుణాల సాగరుడు, సదా దాత, సర్వశక్తివంతుడు అయిన శివబాబా మాట్లాడుతున్నారు -

ఈరోజు ఆత్మిక పూలతోటను అనగా సదా ఆత్మిక గులాబీలు అయిన పిల్లల యొక్క సంఘటనను చూసి బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క విశేషతను చూస్తున్నారు. మూడు రకాలైన విశేషతలు ఉన్నాయి. 1. సదా తమ ఆత్మీయత యొక్క స్థితిలో స్థితులయ్యేవారు అంటే సదా వికసించి ఉన్నవారు. 2. ఆత్మీయత యొక్క స్థితిని అనుసరించి సదా వికసించి లేరు కానీ నిశ్చయ స్వరూపులుగా ఉన్న కారణంగా రూపం యొక్క సుందరత మంచిగా ఉంది. 3. బాబాతో స్నేహం మరియు సంబంధం ఆధారంగా సగం వికసించి ఉన్నా కూడా స్నేహం మరియు సంబంధం యొక్క సువాసనాభరితంగా ఉన్నారు ఇలా మూడు రకాలైన ఆత్మిక గులాబీలు ఉన్న ఆత్మిక పూల తోటను చూసి బాప్‌దాదా సదా సువాసనను ఆస్వాదిస్తూ ఉంటారు. నేనెవరు? అని ఇప్పుడు


Created by Universal Document Converter

స్వయాన్ని చూస్కోండి. మొదటి నెంబరు అవ్వటంలో ఏది లోపంగా ఉందో దానిని నింపుకుని సంపూర్ణంగా అవ్వండి ఎందుకంటే సంపూర్ణమైన తండ్రి యొక్క పిల్లలు కూడా తండ్రి సమానంగా సంపూర్ణంగా ఉండాలి. ప్రతి బిడ్డ యొక్క లక్ష్యం కూడా సంపూర్ణంగా అవ్వాలనే. కనుక లక్ష్యం అనుసరించి సర్వ లక్షణాలను స్వయంలో నింపుకుని సంపన్నంగా అవ్వండి. దీని గురించి విశేష ధారణలు ఇంతకు ముందు కూడా చెప్పాను - సదా బ్రహ్మచారి అంటే బ్రహ్మాచారి మరియు సదా పరోపకారి.

పరోపకారి యొక్క పరిభాష సహజమైనది కూడా మరియు అతిగుహ్యమైనది కూడా. 1. పరోపకారి అంటే ప్రతి సమయం బాబా సమానంగా ప్రతి ఆత్మలో గుణాలనే చూస్తారు. 2. పరోపకారులు ఎవరి యొక్క బలహీనత లేదా అవగుణాన్ని చూసినా కానీ తమ శుభ భావనతో, సహయోగం యొక్క కామనతో ఆ ఆత్మకు కూడా గుణవంతంగా అయ్యే శక్తిని దానమిస్తారు. 3. పరోపకారి అంటే సదా బాబా సమానంగా స్వయం యొక్క ఖజానాలను సర్వాత్మలకు ఇచ్చే దాత రూపంగా ఉంటారు. 4. పరోపకారులు సదా స్వయాన్ని ఖజానాలతో సంపన్నంగా నిశ్చింతా చక్రవర్తిగా అనుభవం చేసుకుంటారు. నిశ్చింత అంటే ఏ చింత ఉండదు. సంకల్పంలో కూడా చింత యొక్క సంస్కారం అనుభవం అవ్వదు. 5. పరోపకారి అంటే సదా విశేషంగా తమ మనస్సు అనగా సంకల్పశక్తి ద్వారా, వాణి శక్తి ద్వారా, తమ సాంగత్యం యొక్క రంగు ద్వారా, సంబంధం యొక్క స్నేహం ద్వారా, సంతోషం యొక్క తరగని ఖజానా ద్వారా అఖండ దానం చేస్తూ ఉంటారు. ఏ ఆత్మ వారి సంపర్కంలోకి వచ్చినా కానీ సంతోష ఖజానాతో సంపన్నమై వెళ్తారు. అటువంటి అఖండ దానిగా ఉంటారు. విశేష సమయంలో లేదా సంపర్కంలో ఉండే కొద్దిమంది ఆత్మలకే దానిగా ఉండరు సర్వుల కొరకు సదా మహాదానిగా ఉంటారు. పరోపకారులు స్వయం సంపన్నంగా ఉంటారు కనుక ఏ ఆత్మ నుండి అయినా ఏదైనా తీసుకోవాలనే కోరిక ఉండదు. వీరు చేస్తే నేను చేస్తాను, వీరు మారితే నేను మారతాను, కొంచెం వారు మారితే కొంచెం నేను మారతాను, ఆ ఆత్మ ఒక విషయం పరివర్తన అయితే నేను పది విషయాలలో పరివర్తన అవుతాను...ఇలా సంకల్పంలో కూడా రాదు. ఇటువంటి భావనలు పెట్టుకునేవారిని పరోపకారి అని అనరు. మహాదానిగా అవ్వడానికి బదులు వ్యాపారం చేసే వ్యాపారస్థులుగా అయిపోతున్నారు. వారు ఇంత ఇస్తే నేను ఇంత ఇస్తాను, ఎప్పుడూ నేనే వంగి ఉండాలా, నేనే ఇస్తూ ఉండాలా, ఎంత వరకు మరియు ఎప్పటి వరకు అలా చేస్తాను... ఇలాంటి సంకల్పాలు ఇచ్చే దాతలకు ఉండవు. ఇతరాత్మ ఏ బలహీనతకు అయినా వశం అయ్యి ఉంటే, సంస్కారానికి లేదా స్వభావానికి వశం అయ్యి ఉంటే లేదా ప్రకృతి సాధనాలకు వశం అయ్యి ఉంటే అటువంటి పరవశ ఆత్మ ఆ సమయంలో బికారి ఆత్మ. బికారి అంటే శక్తిహీనం, శక్తుల ఖజానాతో ఖాళీ.

మహాదాని అయిన వారు బికారి నుండి ఒక పైసా కూడా తీసుకోవాలనే కోరిక పెట్టుకోరు. వీరు మారాలి లేదా వీరు ఇది చేస్తే లేదా వీరు కొంచెం సహయోగం ఇస్తే, అడుగు ముందుకి వేస్తే ... ఇలాంటి సంకల్పాలు లేదా సహయోగం యొక్క భావన పరవశ, శక్తిహీన, బికారి ఆత్మలతో ఏమి కోరిక పెట్టుకుంటారు? కొంచెం తీసుకుని కొంచెం ఇచ్చే వారిని పరోపకారి అని అనరు. 7. పరోపకారి అంటే బికారిని సంపన్నం చేసేవారు, అపకారికి ఉపకారం చేసేవారు, నిందించేవారిని దగ్గరకి తీసుకునేవారు. పరోపకారులు తమ శుభ భావనతో, స్నేహంతో, శక్తితో, మధుర మాటతో, ఉత్సాహ ఉల్లాసాల యొక్క సహయోగంతో బలహీన ఆత్మను శక్తివంతులుగా


Created by Universal Document Converter

తయారు చేస్తారు అంటే బికారిని చక్రవర్తి చేస్తారు. 8. పరోపకారులు త్రికాలదర్శిగా ఉంటారు కనుక ప్రతి ఆత్మ యొక్క సంపూర్ణ సహయోగాన్ని ఎదురుగా ఉంచుకుని ప్రతి ఆత్మ యొక్క బలహీనతను పరిశీలించి ఆ బలహీనతను స్వయంలో ధారణ చేయరు కానీ ఆ ఆత్మ యొక్క బలహీనత అనే ముల్లుని కళ్యాణకారి స్వరూపంతో సమాప్తి చేస్తారు. ముల్లుకి బదులు ముల్లుని కూడా పువ్వుగా చేస్తారు. ఇటువంటి పరోపకారి సదా సంతుష్టమణి వలె స్వయం కూడా సంతుష్టంగా ఉంటారు మరియు సర్వులను కూడా సంతుష్టం చేసేవారిగా ఉంటారు. అద్భుతం ఏమిటంటే నిరాశలో ఉన్నవారికి ఆశను ఉత్పన్నం చేస్తారు.9. ఎవరి గురించి అయితే అందరు నిరాశ వ్యక్తం చేస్తారో అటువంటి వ్యక్తి లేదా అటువంటి స్థితిలో కూడా వారిలో సదాకాలికంగా ఆశాదీపాన్ని వెలిగిస్తారు. మీ జడచిత్రాలు ఇప్పటి వరకు కూడా అనేకాత్మల యొక్క అల్పకాలిక మనోకామనలను పూర్తి చేస్తున్నాయి అయితే చైతన్య రూపంలో ఒకవేళ మీ సహయోగి అన్నయ్య లేదా అక్కయ్య పరివారంలోని ఆత్మలు తెలివితక్కువతనంతో లేదా చిన్న పిల్లల్లా మొండిగా అల్పకాలికమైనవాటిని సదాకాలిక ప్రాప్తిగా భావించి అంటే అల్పకాలిక పేరు, గౌరవాలను, ప్రఖ్యాతిని లేదా మరే అల్పకాలిక ప్రాప్తిని అయినా కోరుకుంటుంటే వారికి గౌరవం ఇచ్చి స్వయం నిర్మాణంగా ఉండటమే పరోపకారిగా అవ్వటం. ఇలా ఇవ్వటమే సదాకాలికంగా తీసుకోవటం. ఏమీ తెలియని చిన్న పిల్లలు నష్టం చేసే వస్తువులను కూడా ఆటబొమ్మగా భావిస్తుంటే వారికి ఏదోకటి ఇచ్చి అప్పుడు చేతిలో ఉన్న దానిని తీసుకుంటారు,మొండిగా తీసుకుంటే సదాకాలికంగా నష్టం జరుగుతుంది అలాగే తెలివి తక్కువ ఆత్మలు కూడా ఆ సమయంలో అల్పకాలిక ప్రాప్తిని అంటే సదాకాలికంగా నష్టం చేసే విషయాలను తమ కళ్యాణ సాధనంగా అనుకుంటారు. వారిని బలవంతంగా ఆ విషయాల నుండి తొలగిస్తే చింతలోకి వచ్చేసి వారి పురుషార్థ జీవితాన్ని సమాప్తి చేసేసుకుంటారు అందువలన ఏదోకటి ఇచ్చి సదాకాలికంగా విడింపించాలి ఇలా యుక్తీయుక్తంగా నడవటం ద్వారా అల్పకాలిక బికారీ ఆత్మ స్వతహాగానే తెలివి తక్కువ నుండి తెలివైనదిగా అయిపోతుంది. ఇవి అల్పకాలిక సాధనాలు అని స్వయం అనుభవం చేసుకుంటుంది. ఇలా తెలివి తక్కువ ఆత్మలపై కూడా పరోపకారి అవ్వాలి. ఇటువంటి పరోపకారులు స్వతహాగానే స్వ ఉపకారిగా ఉంటారు. ఇవ్వటమే స్వయానికి తీసుకోవటం. మహాదానులు స్వతహాగానే సర్వ అధికారిగా అవుతారు. పరోపకారి యొక్క పరిభాష ఏమిటో అర్థమైందా!

ఇటువంటి పరోపకారులే సర్వాత్మల ద్వారా మనస్సు యొక్క ఆశీర్వాదాలకు అధికారిగా అవుతారు. ఇటువంటి పరోపకారి ఆత్మలపై సదా సర్వాత్మల ద్వారా ప్రశంసల పూలవర్షం కురుస్తుంది. అర్థమైందా! మంచిది.

**ఈవిధంగా బాబా సమానంగా సదా ఉపకారి ఆత్మలకు, స్వయం మరియు సర్వుల పట్ల శుభ భావన, శ్రేష్ట కామన పెట్టుకునేవారికి, తరగని ఖజానాలకు యజమాని అఖండ దానులకు, మానసికంగా బలహీనంగా ఉన్నవారిని శక్తిశాలిగా తయారు చేసేవారికి, బికారిని సదాకాలిక చక్రవర్తిగా తయారు చేసేవారికి ఇటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# విఘ్నాల నుండి ముక్తి అయ్యే సహజ యుక్తి......14-12-78

సర్వుల ముక్తి - జీవన్ముక్తి దాత శివబాబా తన గారాభమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా సదా తన అతి గారాభమైన ప్రియమైన పిల్లలను స్నేహ దృష్టితో, సర్వ శ్రేష్టులు, తన యొక్క శిరోకిరీటాలు అయిన పిల్లలను పదమాపద భాగ్యశాలుల రూపంలో చూస్తూ సదా సంతోషిస్తున్నారు. కల్పపూర్వం తప్పిపోయిన పిల్లలు ఎంత శ్రేష్ట పదవిని పొందటానికి యోగ్యులయ్యారని. ప్రతీ బిడ్డ యొక్క యోగ్యత మరియు విశేషత బాప్‌దాదా ముందు సదా స్పష్టంగా ఉంటుంది. మరియు బాప్‌దాదా ప్రతీ ఒక్క బిడ్డ విశేషత యొక్క విలువను తెలుసుకుని ప్రతి ఒక్కరినీ అమూల్య రత్నంగా భావిస్తున్నారు. సదా బాప్‌దాదా స్మృతి స్వరూపులు, సదా సహయోగి పిల్లలు, తన యొక్క విభిన్న విలువైన రత్నాలతోనే సదా తోడుగా ఉంటారు. ఎంత అమూల్య రత్నాలంటే వారిని బాబా తన కంఠహారంగా, హృదయ సింహాసనాధికారులుగా, నయన సితారలుగా, శిరోకిరీటంగా చేసుకున్నారు, విశ్వంలో తనతో పాటు పూజ్యనీయంగా తయారుచేశారు, అనేక భక్తులకి ఇష్ట దేవతగా తయారు చేసారు - ఇటువంటి స్వమానంలో సదా స్థితులై ఉంటున్నారా? ఏ దృష్టితో అయితే బాప్‌దాదా మరియు విశ్వం చూస్తుందో అదే స్వరూపంలో సదా స్థితులవుతున్నారా?

ఈరోజు బాబా మరియు దాదా ఇద్దరికి పిల్లల గురించి ఆత్మిక సంభాషణ జరుగుతుంది. బాప్‌దాదా అన్నారు - "సహజ యోగి పిల్లలు, రాజ ఋషి పిల్లలు నడుస్తూ, నడుస్తూ తీవ్రగతి నుండి అప్పుడప్పుడు ఆగిపోతున్నారు. ఎందుకు ఆగిపోతున్నారు? తమ జీవితం యొక్క భవిష్య శ్రేష్ట గమ్యం స్పష్టంగా కనిపించటం లేదు. ఇక ముందు ఏమవుతుందో అనే ప్రశ్న యొక్క పరీక్ష పేపరు ఎదురుగా వస్తుంది. దీని కారణంగా తీవ్రవేగం నుండి లేదా తీవ్ర పురుషార్థం నుండి పురుషార్థంలోకి వచ్చేస్తున్నారు. వచ్చిన విఘ్నాన్ని తొలగించే మరియు రాయిని దాటే ధైర్యం తక్కువ అయిపోతుంది. అందువలన నడుస్తూ, నడుస్తూ అలసిపోతున్నారు. కొంతమంది అలసిపోతున్నారు, కొంతమంది మానసికంగా బలహీనం అయిపోతున్నారు అంటే తమతో తాము నిరాశ అయిపోతున్నారు. ఇటువంటి సమయంలో బాబా యొక్క సహాయం లభిస్తున్నా కానీ నిస్సహాయులుగా అనుభవం చేసుకుంటున్నారు. కానీ బాప్‌దాదా ఒక్క సెకను యొక్క సహజ సాధనం లేదా ఏ విఘ్నం నుండి అయినా ముక్తి అయ్యే యుక్తి ప్రతి సమయం వినిపిస్తున్నారు కానీ అది మరచిపోతున్నారు. ఒక్క సెకనులో స్వ స్వరూపం అనగా ఆత్మిక జ్యోతి స్వరూపం మరియు కర్మలో నిమిత్త భావం యొక్క స్వరూపం ఈ డబల్ లైట్ స్వరూపం ఒక్క సెకనులో మనల్ని దాటిస్తుంది. కానీ పిల్లలు ఏం చేస్తున్నారు? దుమికి దానిపై నుండి వెళ్ళిపోవడానికి బదులు ఆ రాయిని తొలగించటంలో నిమగ్నం అయిపోతున్నారు. దీని కారణంగా వారిలో శక్తిననుసరించి ఉన్న ధైర్యం, ఉల్లాసం దానిలో సమాప్తి అయిపోతున్నాయి మరియు అలసిపోతున్నారు లేదా మనస్సుని బలహీనం చేసేసుకుంటున్నారు. పిల్లల యొక్క ఈ శ్రమని చూసి బాప్‌దాదాకి కూడా దయ వస్తుంది. దుమకండి మరియు ఒక్క సెకనులో దాటేయండి, కానీ మర్చిపోతున్నారు. అందువలన ఈరోజు ఆత్మిక సంభాషణ జరిగింది - పిల్లలు ఏమి చేస్తున్నారు మరియు బాప్‌దాదా ఏమి చెప్తున్నారు. చిన్న విస్మృతి కారణంగా సహజ మార్గాన్ని ఇంత కష్టంగా చేసేసుకుంటున్నారు. దానిలో స్వయమే అలసిపోతున్నారు.

Created by Universal Document Converter

ఇంకా ఏమి చేస్తున్నారు? వ్యర్థసంకల్పాల యొక్క తుఫాను స్వయమే రచించుకుంటున్నారు మరియు ఆ తుఫానులో స్వయమే కదలిపోతున్నారు. అనేక ప్రాప్తుల ఆధారంగా నిశ్చయం యొక్క పునాది కదలిపోతుంది. వినాశనం అవుతుందో అవ్వదో? భగవానువాచ నిజమో, కాదో? ప్రపంచం వారికి నిశ్చయంతో చెప్దామా, వద్దా? గుప్తంగా ఉంచుదామా, ప్రత్యక్షం చేద్దామా? ఇంకా ధనం జమ చేసుకుందామా లేక సేవలో ఉపయోగించుదామా? కుటుంబాన్ని సంభాళిద్దామా లేక సేవలో ఉండిపోదామా? ఆఖరికి ఏమౌవుతుందో? బాబా అయితే నిరాకారి మరియు ఆకారి అయిపోయారు. సాకారంలో ఎదుర్కోవలసింది మేము... ఇలా వ్యర్థ సంకల్పాల యొక్క తుఫాను స్వయమే రచించుకుంటున్నారు. మామూలు తుఫాను ఎక్కడెక్కడికో తీసుకెళ్ళిపోతుంది కదా! అలాగే ఈ వ్యర్థ సంకల్పాల తుఫాను తీవ్ర పురుషార్థం నుండి సాధారణ పురుషార్థానికి తీసుకువచ్చేస్తుంది. ఇటువంటి తుఫానులలోకి రాకండి. ఇటువంటి పిల్లలను బాప్‌దాదా అడుగుతున్నారు - ఇప్పటికి మీరు నిమిత్తమాత్రులా లేక గృహస్థీలా? మీరు నిమిత్తులు అయితే బాధ్యత ఎవరిది? మీదా లేక బాబాదా? బాధ్యత బాబాది అయినప్పుడు అవుతుందా? అవ్వదా? ఏమి అవుతుంది? ఇది కూడా బాబా బాధ్యతా లేక మీదా? నిశ్చయబుద్ధికి మొదటి గుర్తు ఏమిటి? నిశ్చయబుద్ధి అంటే సదా నిశ్చింతులు. బాబా మీ చింతలన్నీ తనపై ఉంచుకుంటే ఇక మీకు ఎందుకు చింత - వినాశనం అవుతుందా? అవ్వదా? ఎప్పుడు అవుతుంది? ఈ చింతలు బ్రాహ్మణ జీవితంలో ఎందుకు? బ్రాహ్మణ జీవితం వజ్రతుల్యమైన జీవితం, బాబాతో కలయిక జరుపుకునే జీవితం, ఉన్నత కళ యొక్క జీవితం, సర్వ ఖజానాలతో సంపన్నం అయ్యే జీవితం, సర్వ అనుభూతులతో సంపన్న జీవితం. ఇటువంటి జీవితం ఇష్టం అనిపించటం లేదా? త్వరగా అయిపోవాలి అని అనుకుంటున్నారా? ఏదైనా కష్టం, శ్రమ ఉందా? భక్తి మార్గంలో పిలిచారు కదా - ఈ అతీంద్రియ సుఖం యొక్క జీవితం ఒకటికి నాలుగు రెట్లు అవ్వాలని. కానీ ఇప్పుడు అలసిపోయారు. ఇలాంటి సంకల్పాలు చేసేవారిని చూసి బాబాకి నవ్వు వస్తుంది. ఇటువంటి సంకల్పాలు చేస్తున్నారు. అసలు మీకు అప్రాప్తి ఏమిటి? కళ్యాణకారి బాబా మరియు కళ్యాణకారి జీవితం. బాబా ఏదైతే చెప్తున్నారో దానిలో అనేక రకాలుగా కళ్యాణం నిండి ఉంటుంది. ఎందుకు చెప్పారు? ఎలా చెప్పారు? ఇలాంటి సంకల్పాలతో నిశ్చయం యొక్క పునాదిని ఎందుకు కదుపుకుంటున్నారు? ఇలాంటి చిన్న చిన్న తుఫానులలో పునాది కదలిపోతే మహా వినాశనం యొక్క మహా తుఫానులలో ఎలా ఉండగలరు? ఇప్పుడయితే కేవలం మీ వ్యర్థ సంకల్పాల యొక్క తుఫానే ఉంది కానీ మహా వినాశనంలో అనేక రకాలుగా నాలుగు వైపుల తుఫానులు ఉంటాయి. అప్పుడు ఏం చేస్తారు? ఇంత చిన్న విషయంలో ఎందుకు అలజడి అయిపోతున్నారు. ఇప్పుడు అయితే ఇంకా సమయం లభించింది, బాబా సహాయం లభించింది, అనేక రకాల ఖజానాలు లభించాయి, అన్నీ లభించి కూడా ఇది సమాప్తి అయిపోవాలనే ఉత్కంఠ ఎందుకు పెట్టుకుంటున్నారు? సుఖం యొక్క రోజులు రానున్నవి, ధైర్యం వహించండి. ఎప్పుడు మరియు ఎందుకు అనే అధైర్యంలోకి రాకండి. మీ వ్యర్థ సంకల్పాల యొక్క తుఫానుని సమాప్తి చేసుకోండి. ధనవంతులుగా, సమర్థవంతులుగా అవ్వండి. సదా నిశ్చయబుద్ధిగా ఉండండి. కళ్యాణకారి బాబా మరియు కళ్యాణకారి సమయం యొక్క ప్రతి సెకను లాభం పొందండి. మొత్తం కల్పంలో ఇటువంటి ధనవంతమైన, భాగ్యవంతమైన రోజులు, భాగ్యవిధాత యొక్క సాంగత్యంలో ఉండే రోజులు మరలా రావు. వినాశనం సమయంలో కూడా ఈ ప్రాప్తి యొక్క రోజులను జ్ఞాపకం

Created by Universal Document Converter

చేసుకుంటారు. అందువలన డ్రామానుసారం కళ్యాణార్థం డ్రామా యొక్క దృశ్యాలను త్రికాలదర్శిగా అయ్యి ధైర్యం మరియు ఉత్సాహంతో సమర్థ ఆత్మలుగా అయ్యి స్వయం సమర్థంగా ఉండండి మరియు విశ్వాన్ని కూడా సమర్థంగా చేయండి. రాయిని పగలుగొట్టటంలో అలసిపోవద్దు, స్వయం తుఫానులలో కదలవద్దు. అచంచలంగా అవ్వండి. అర్థమైందా? ఏం చేస్తున్నారో మరియు ఏం చేయాలో? పిల్లలు ఎలాంటి ఆటలు ఆడుతున్నారో? ఇదే ఆత్మిక సంభాషణ బాప్‌దాదాలు ఇద్దరికి జరిగింది. ఇప్పుడు సమర్థ ఆట ఆడండి, దాని ద్వారా ఈ ఆటలన్నీ సమాప్తి అయిపోతాయి. మనస్సు బలహీనం అవ్వటానికి బదులు సంతోషం అవుతుంది. ఇప్పుడు ఈ సంకల్పాలన్నింటిని ఈ మహా యజ్ఞంలో స్వాహా చేసి వెళ్ళాలి, కూడా తీసుకువెళ్ళకూడదు. సదాకాలికంగా స్వాహా చేసేయాలి. స్వయం స్వాహా అయిపోతే ఈ సంకల్పాలు ఎలా వస్తాయి? అందువలన స్వాహా అయిపోయినట్లు నైవేద్యం (భోగ్) పెట్టి వెళ్ళాలి. సమర్థ సంకల్పాలనే పళ్ళని నైవేద్యంగా పెట్టాలి. అర్థమైందా? ఏమి నైవేద్యం చేయాలో? మంచిది.

**ఈవిధంగా సదా నిశ్చింత, సదా నిశ్చయబుద్ధి ఆత్మలకి, ప్రతీ మహావాక్యం యొక్క మహాన్ అర్థం తెలుసుకునేవారికి, సంకల్పాలకు కూడా నిమిత్తంగా భావించేవారికి అనగా బాబా యొక్క సంకల్పమే పిల్లల యొక్క సంకల్పం, ఇలా మనస్సు, బుద్ధి, సంస్కారంలో బాబా సమానమైన వారికి, బాప్‌దాదాకి సమీప ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యతయే(రియాల్టీ) అన్నింటికంటే గొప్పరీవి (రాయల్టీ)..19-12-78

సర్వుల అదృష్టం తయారు చేసేవారు, భాగ్యవిధాత, శివబాబా తన యొక్క
తెలివైన, అదృష్టవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు ఈ పిల్లలే తెలివైనవారు అని. ప్రతీ ఒక్కరి వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క అదృష్టాన్ని చూసి ప్రతి ఒక్కరి చిత్రంలో అదృష్టాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణుల యొక్క వర్తమాన ముఖకవళికల ద్వారా భవిష్యత్తుని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ స్వర్గాధికారి. పిల్లల అధికారాన్ని చూసి బాప్‌దాదాకి కూడా ఈశ్వరీయ గర్వంగా ఉంది - విశ్వమంతటిలో ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలు ఎవరికి ఉండరు. ఇటువంటి గర్వం పిల్లలకి కూడా ఉంటుందా - మా వంటి అదృష్టం ఇంకెవరికీ ఉండదు అని.

బాప్‌దాదా ఈరోజు విశేషంగా ప్రతి ఒక్క బిడ్డలో ఒక విశేషతను చూస్తున్నారు - ప్రతి ఒక్కరిలో సత్యత (రియాల్టీ) అనే రీవి (రాయల్టీ) ఎంత వరకు వచ్చిందని. సత్యతయే రీవి. దీనికంటే పెద్ద రీవి ఇంకేదీ ఉండదు. రీవి అనేది ఏయే విషయాలలో లేదా సత్యత ఏయే విషయాలలో ఉండాలి? మొదట మీ స్వరూపం యొక్క సత్యత. సత్యత అంటే మీ అసలు స్వరూపం సదా స్మృతిలో ఉంటే స్థూల ముఖంలో కూడా అలౌకిక రీవి కనిపిస్తుంది. ఎవరు చూసినా కానీ వారి నోటి నుండి ఇదే మాట వస్తుంది - వీరు ఈ ప్రపంచంవారు కాదు, అలౌకిక ప్రపంచం యొక్క ఫరిస్తాలు లేదా స్వర్గం నుండి దేవత దిగి వచ్చిందని. ఇటువంటి రీవి అనుభవం అవుతుంది. రెండవ విషయం - స్మృతిలో సత్యత అనగా ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఈ


Created by Universal Document Converter

చేసుకుంటారు. అందువలన డ్రామానుసారం కళ్యాణార్థం డ్రామా యొక్క దృశ్యాలను త్రికాలదర్శిగా అయ్యి ధైర్యం మరియు ఉత్సాహంతో సమర్థ ఆత్మలుగా అయ్యి స్వయం సమర్ధంగా ఉండండి మరియు విశ్వాన్ని కూడా సమర్ధంగా చేయండి. రాయిని పగలుగొట్టటంలో అలసిపోవద్దు, స్వయం తుఫానులలో కదలవద్దు. అచంచలంగా అవ్వండి. అర్థమైందా? ఏం చేస్తున్నారో మరియు ఏం చేయాలో? పిల్లలు ఎలాంటి ఆటలు ఆడుతున్నారో? ఇదే ఆత్మిక సంభాషణ బాప్‌దాదాలు ఇద్దరికి జరిగింది. ఇప్పుడు సమర్థ ఆట ఆడండి, దాని ద్వారా ఈ ఆటలన్నీ సమాప్తి అయిపోతాయి. మనస్సు బలహీనం అవ్వటానికి బదులు సంతోషం అవుతుంది. ఇప్పుడు ఈ సంకల్పాలన్నింటిని ఈ మహా యజ్ఞంలో స్వాహా చేసి వెళ్ళాలి, కూడా తీసుకువెళ్ళకూడదు. సదాకాలికంగా స్వాహా చేసేయాలి. స్వయం స్వాహా అయిపోతే ఈ సంకల్పాలు ఎలా వస్తాయి? అందువలన స్వాహా అయిపోయినట్లు నైవేద్యం (భోగ్) పెట్టి వెళ్ళాలి. సమర్థ సంకల్పాలనే పళ్ళని నైవేద్యంగా పెట్టాలి. అర్థమైందా? ఏమి నైవేద్యం చేయాలో? మంచిది.

**ఈవిధంగా సదా నిశ్చింత, సదా నిశ్చయబుద్ధి ఆత్మలకి, ప్రతీ మహావాక్యం యొక్క మహాన్ అర్థం తెలుసుకునేవారికి, సంకల్పాలకు కూడా నిమిత్తంగా భావించేవారికి అనగా బాబా యొక్క సంకల్పమే పిల్లల యొక్క సంకల్పం, ఇలా మనస్సు, బుద్ధి, సంస్కారంలో బాబా సమానమైన వారికి, బాప్‌దాదాకి సమీప ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యతయే(రియాల్టీ) అన్నింటికంటే గొప్పరీవి (రాయల్టీ)..19-12-78

సర్వుల అదృష్టం తయారు చేసేవారు, భాగ్యవిధాత, శివబాబా తన యొక్క
తెలివైన, అదృష్టవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు ఈ పిల్లలే తెలివైనవారు అని. ప్రతీ ఒక్కరి వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క అదృష్టాన్ని చూసి ప్రతి ఒక్కరి చిత్రంలో అదృష్టాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణుల యొక్క వర్తమాన ముఖకవళికల ద్వారా భవిష్యత్తుని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ స్వర్గాధికారి. పిల్లల అధికారాన్ని చూసి బాప్‌దాదాకి కూడా ఈశ్వరీయ గర్వంగా ఉంది - విశ్వమంతటిలో ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలు ఎవరికి ఉండరు. ఇటువంటి గర్వం పిల్లలకి కూడా ఉంటుందా - మా వంటి అదృష్టం ఇంకెవరికీ ఉండదు అని.

బాప్‌దాదా ఈరోజు విశేషంగా ప్రతి ఒక్క బిడ్డలో ఒక విశేషతను చూస్తున్నారు - ప్రతి ఒక్కరిలో సత్యత (రియాల్టీ) అనే రీవి (రాయల్టీ) ఎంత వరకు వచ్చిందని. సత్యతయే రీవి. దీనికంటే పెద్ద రీవి ఇంకేదీ ఉండదు. రీవి అనేది ఏయే విషయాలలో లేదా సత్యత ఏయే విషయాలలో ఉండాలి? మొదట మీ స్వరూపం యొక్క సత్యత. సత్యత అంటే మీ అసలు స్వరూపం సదా స్మృతిలో ఉంటే స్థూల ముఖంలో కూడా అలౌకిక రీవి కనిపిస్తుంది. ఎవరు చూసినా కానీ వారి నోటి నుండి ఇదే మాట వస్తుంది - వీరు ఈ ప్రపంచంవారు కాదు, అలౌకిక ప్రపంచం యొక్క ఫరిస్తాలు లేదా స్వర్గం నుండి దేవత దిగి వచ్చిందని. ఇటువంటి రీవి అనుభవం అవుతుంది. రెండవ విషయం - స్మృతిలో సత్యత అనగా ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఈ


Created by Universal Document Converter

సత్యత యొక్క స్మృతి ద్వారా కర్మలో లేదా మాటలో కూడా ఠీవి కనిపిస్తుంది. ప్రతి కర్మ సత్యంగా అంటే శ్రేష్టంగా ఉంటుంది. అందువలన ఎవరు సంప్రదింపుల్లోకి వచ్చినా కానీ వారు ప్రతి కర్మలో బాబా సమానమైన చరిత్రను అనుభవం చేసుకుంటారు. ప్రతి మాటలో బాబా సమానంగా అధికారం (అథార్టీ) మరియు ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది అంటే ప్రతి మాట సమర్థంగా, ఫలం ఇచ్చేదిగా ఉంటుంది. వీటినే సత్యవచనాలు అని అంటారు. ఇలా కర్మలో మరియు మాటలో సత్యత యొక్క ఠీవి ఉంటుంది. వారి సంప్రదింపు అనగా సాంగత్యం సత్యంగా ఉంటుంది కనుక అది పరుసవేది వలె పనిచేస్తుంది. ఎలా అయితే పరుసవేది లోహాన్ని కూడా పరివర్తన చేస్తుందో అలాగే సత్యత యొక్క ఠీవి గల ఆత్మ యొక్క సాంగత్యం అసమర్థులను సమర్థులుగా చేస్తుంది అంటే నకిలీని అసలుగా తయారుచేస్తుంది. ఇటువంటి ఆత్మ యొక్క నిజ మరియు రాయల్ నయనాలు అంటే దివ్యదృష్టి ఒక గారడీ వస్తువుగా పనిచేస్తుంది. ఇప్పుడిప్పుడే ముక్తి యొక్క అనుభూతి మరలా ఇప్పుడిప్పుడే జీవన్ముక్తి స్థితి యొక్క అనుభూతి, ఇప్పుడిప్పుడే చివరి అంతిమ జన్మ, మరలా ఇప్పుడే ఆది జన్మ యొక్క సాక్షాత్కారం చేయిస్తాయి. ఇప్పుడు చాలా దు:ఖం యొక్క స్థితి మరలా ఇప్పుడే చాలా సుఖవంతమైన జీవితాన్ని అనుభవం చేయిస్తాయి. "నేనే నువ్వు, నువ్వే నేను" అనే గారడీ మంత్రాన్ని అనుభవం చేయిస్తాయి అంటే 84 జన్మల యొక్క జ్ఞానాన్ని స్మృతి ఇప్పిస్తాయి. ఇప్పుడిప్పుడే స్థూల వతనం, సంగమయుగీ సుఖం యొక్క అనుభూతి, మరలా ఇప్పుడే సూక్ష్మ ఫరిస్తా స్వరూపం యొక్క అనుభూతి చేయిస్తాయి. ఇప్పుడిప్పుడే పరంధామనివాసి ఆత్మిక స్వరూపం యొక్క అనుభూతి, ఇప్పుడిప్పుడే స్వర్గం యొక్క సుఖమయ జీవితం యొక్క అనుభూతిని చేయిస్తారు. ఒక్క సెకనులో ఈ నాలుగు ధామాలను అనుభవం చేయిసాయి - ఇదే గారడీ మంత్రం.

ఇటువంటి ఠీవి గలవారు సదా సర్వ కర్మేంద్రియాల ద్వారా ఏదొక ప్రాప్తిని ఇచ్చేవారిగా అంటే దాతగా ఉంటారు. ఇలాంటి ఠీవి గల ఆత్మలు ఎలాంటి మాయా ఆకర్షణల వైపు సంకల్పం ద్వారా కూడా వంగరు అంటే ప్రభావితం అవ్వరు. ఎలాగైతే ఈరోజుల్లో ఉన్నత కుటుంబం యొక్క ఠీవి గల వారు సదా నిండుగా ఉంటారు కనుక ఎవరికీ ఎక్కడా ఆధీనమవ్వరు. అలాగే వీరికి కూడా సదా బుద్ధి నిండుగా ఉంటుంది. దీనినే స్థూలంగా పొట్ట నిండుగా ఉంది అంటారు. వీరి బుద్ధి ప్రతి ఖజానాతో నిండుగా ఉంటుంది. అందువలన ఏ అల్పజ్ఞ వ్యక్తి లేదా అల్పకాలిక వైభవం వైపు బుద్ధి వెళ్ళదు తీసుకోవాలి అని దృష్టి వెళ్ళటానికి వారికి ఏ వస్తువు లోటుగా ఉండదు. వారి నయనాలలో సదా బిందురూపుడైన బాబాయే నిండి ఉంటారు. ఇదే ఠీవి అనగా సత్యత. ఈ దేహం కూడా సత్యమైనది కాదు, ఆత్మయే సత్యం. అందువలన మిమ్మల్ని మీరు అడగండి - సత్యత యొక్క ఠీవి ఎంత వరకు వచ్చింది? ఠీవి నెంబరువారీగా ఉంటుంది కానీ నా నెంబర్ ఏది? అనేది పరిశీలించుకోండి. మొదటి తరగతిలో ఉందా లేక రెండవ తరగతిలో ఉందా? మూడవ తరగతి అని అయితే అనరు కదా? పంజాబ్ వారు ఏ నెంబర్? అందరు మొదటి తరగతి వారే కదా? ఒకవేళ రెండవ తరగతిలో ఉంటే ఈరోజు మొదటి తరగతిలోకి వచ్చేయండి. రెండవ తరగతి వారికి కూడా సంగమయుగంలో సర్వప్రాప్తులు అనుభవం అవ్వవు. కొన్ని ఉంటాయి, కొన్ని ఉండవు. కొంతమంది అంటారు కదా; శాంతి యొక్క అనుభూతి అయితే అవుతుంది, అతీంద్రియ సుఖం యొక్క అనుభవం లేదు; సంతోషం యొక్క అనుభూతి ఉంది కానీ శక్తిరూపం అనుభవం అవ్వటం లేదని. మొదటి తరగతి వారికి ప్రతి గుణం మరియు ప్రతి


Created by Universal Document Converter

శక్తి అనుభవమౌతాయి. ఒకవేళ ఏదైనా లోపంగా ఉంటే 14 కళలవారిగా రెండవ తరగతిలోకి వస్తారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితంగా ఉండిపోతారు మరియు భవిష్యత్తులో కూడా సత్వప్రధాన ప్రాప్తికి బదులు సతో ప్రాప్తినే పొందుతారు. అంటే రెండవ తరగతి అయిపోయింది కదా! మొదటి తరగతి వారు సత్వప్రధానమైన రాజ్యం మరియు ప్రకృతి యొక్క సుఖం పొందుతారు. కానీ సతో ప్రాప్తి కాదు. అందువలన ఇప్పుడు ఆలోచించుకోండి ఏమి తీసుకోవాలో? సత్వప్రధాన ప్రాప్తియా లేక సతో ప్రాప్తియా? సర్వప్రాప్తుల అనుభూతి కావాలా? లేక కొన్ని ప్రాప్తుల అనుభూతి కావాలా? ఇది స్వయానికి స్వయమే నిర్ణయించుకోండి. అప్పుడు ధర్మరాజు దగ్గరకు వెళ్ళక్కరలేదు. అర్థమైందా? సత్యత యొక్క రీవి ఎలా ఉంటుందో? ఇంకా రీవి యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. మంచిది.

**ఈవిధంగా రీవిగా ఉండేవారికి, సదా సర్వప్రాప్తుల అనుభూతి స్వరూపులకి, ప్రతి కర్మ చరిత్రగా అంటే శ్రేష్ఠంగా చేసేవారికి, ఒక్క సెకనులో నాలుగు ధామాలను అనుభవం చేయించేవారికి, శ్రేష్ఠ అదృష్టవంతులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రతీ కల్పంలో అతి సమీప ఆత్మల యొక్క రూపం, రేఖ మరియు వేళ. 21-12-78

సర్వుల భాగ్యవిధాత అన్నీ తెలిసిన శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ పిల్లలతో మధుర కలయిక జరుపుకుంటూ, నాలుగువైపుల ఉన్న పిల్లలను చూసి పరస్పరం ఒక విశేషమైన విషయంపై ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏ విషయం గురించి? ప్రతీ బిడ్డ యొక్క దివ్యజన్మ యొక్క రూపురేఖలు లేదా జన్మించిన ఘడియని అనగా వేళని చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి వేళ మరియు రూపురేఖల ఆధారంగా వర్తమాన సంగమయుగీ జీవితం మరియు భవిష్య జీవితం ఆధారపడి ఉంది. రూపంలో ఏమి చూశారు? జన్మిస్తూనే శక్తిరూపం యొక్క మెరుపు ఉందా; వియోగం నుండి యోగం యొక్క రేఖ ఉందా అంటే చాలా దప్పికతో ఉన్న రూపం ఉందా మరియు సేవాధారి స్వరూపం ఉందా, రాగానే సదా అతీంద్రియ సుఖం యొక్క రూపం ఉందా అని చూశారు. వాటితో పాటు రేఖలు ఏమి ఉన్నాయి? వస్తూనే సంపూర్ణ దీపపుపురుగుల యొక్క రేఖ ఉందా? లేదా పురుషార్థి రేఖ ఉందా? వరదాని రేఖ ఉందా? ధైర్యం మరియు ఉల్లాసం యొక్క రేఖ ఉందా లేక జన్మ తీసుకుంటూనే సహయోగం ఆధారంగా నడిచే రేఖ ఉందా అని చూస్తున్నారు. అలాగే వేళని కూడా చూస్తున్నారు. సెకనులో నిశ్చయబుద్ధి అయ్యారా? ఏడు రోజుల కోర్సు తర్వాత అయ్యారా లేక చాలా సమయం తర్వాత నిశ్చయబుద్ధి అయ్యారా లేక సంశయం మరియు నిశ్చయం యొక్క యుద్ధం జరుగుతూ జరుగుతూ నిశ్చయబుద్ధి అయ్యారా లేక ఇప్పటికీ ఇంకా యుద్ధమే జరుగుతుందా? ఒక సెకనులో నిశ్చయం అంటే దృష్టి ద్వారా అద్భుతం. రెండవ నెంబర్ - శ్రేష్ఠ మాట ద్వారా అద్భుతం జరిగినవారు. మూడవ నెంబర్ - వ్యాపారస్తునితో వ్యాపారం చేసినట్లుగా విలువను మాటిమాటికీ తెలుసుకుని ఆ తర్వాత మరజీవ అయినవారు. నాలుగవ నెంబర్ - కొంచెం ప్రాప్తి, స్నేహం, సాంగత్యం, పరివర్తన ఆధారంగా ఇప్పుడే సంశయం మరలా ఇప్పుడే నిశ్చయం ఇలా ఉన్నవారు. ఈరోజు


Created by Universal Document Converter

శక్తి అనుభవమౌతాయి. ఒకవేళ ఏదైనా లోపంగా ఉంటే 14 కళలవారిగా రెండవ తరగతిలోకి వస్తారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితంగా ఉండిపోతారు మరియు భవిష్యత్తులో కూడా సత్వప్రధాన ప్రాప్తికి బదులు సతో ప్రాప్తినే పొందుతారు. అంటే రెండవ తరగతి అయిపోయింది కదా! మొదటి తరగతి వారు సత్వప్రధానమైన రాజ్యం మరియు ప్రకృతి యొక్క సుఖం పొందుతారు. కానీ సతో ప్రాప్తి కాదు. అందువలన ఇప్పుడు ఆలోచించుకోండి ఏమి తీసుకోవాలో? సత్వప్రధాన ప్రాప్తియా లేక సతో ప్రాప్తియా? సర్వప్రాప్తుల అనుభూతి కావాలా? లేక కొన్ని ప్రాప్తుల అనుభూతి కావాలా? ఇది స్వయానికి స్వయమే నిర్ణయించుకోండి. అప్పుడు ధర్మరాజు దగ్గరకు వెళ్ళక్కరలేదు. అర్థమైందా? సత్యత యొక్క రీవి ఎలా ఉంటుందో? ఇంకా రీవి యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. మంచిది.

**ఈవిధంగా రీవిగా ఉండేవారికి, సదా సర్వప్రాప్తుల అనుభూతి స్వరూపులకి, ప్రతి కర్మ చరిత్రగా అంటే శ్రేష్ఠంగా చేసేవారికి, ఒక్క సెకనులో నాలుగు ధామాలను అనుభవం చేయించేవారికి, శ్రేష్ఠ అదృష్టవంతులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ప్రతీ కల్పంలో అతి సమీప ఆత్మల యొక్క రూపం, రేఖ మరియు వేళ. 21-12-78

సర్వుల భాగ్యవిధాత అన్నీ తెలిసిన శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ పిల్లలతో మధుర కలయిక జరుపుకుంటూ, నాలుగువైపుల ఉన్న పిల్లలను చూసి పరస్పరం ఒక విశేషమైన విషయంపై ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏ విషయం గురించి? ప్రతీ బిడ్డ యొక్క దివ్యజన్మ యొక్క రూపురేఖలు లేదా జన్మించిన ఘడియని అనగా వేళని చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి వేళ మరియు రూపురేఖల ఆధారంగా వర్తమాన సంగమయుగీ జీవితం మరియు భవిష్య జీవితం ఆధారపడి ఉంది. రూపంలో ఏమి చూశారు? జన్మిస్తూనే శక్తిరూపం యొక్క మెరుపు ఉందా; వియోగం నుండి యోగం యొక్క రేఖ ఉందా అంటే చాలా దప్పికతో ఉన్న రూపం ఉందా మరియు సేవాధారి స్వరూపం ఉందా, రాగానే సదా అతీంద్రియ సుఖం యొక్క రూపం ఉందా అని చూశారు. వాటితో పాటు రేఖలు ఏమి ఉన్నాయి? వస్తూనే సంపూర్ణ దీపపుపురుగుల యొక్క రేఖ ఉందా? లేదా పురుషార్థి రేఖ ఉందా? వరదాని రేఖ ఉందా? ధైర్యం మరియు ఉల్లాసం యొక్క రేఖ ఉందా లేక జన్మ తీసుకుంటూనే సహయోగం ఆధారంగా నడిచే రేఖ ఉందా అని చూస్తున్నారు. అలాగే వేళని కూడా చూస్తున్నారు. సెకనులో నిశ్చయబుద్ధి అయ్యారా? ఏడు రోజుల కోర్సు తర్వాత అయ్యారా లేక చాలా సమయం తర్వాత నిశ్చయబుద్ధి అయ్యారా లేక సంశయం మరియు నిశ్చయం యొక్క యుద్ధం జరుగుతూ జరుగుతూ నిశ్చయబుద్ధి అయ్యారా లేక ఇప్పటికీ ఇంకా యుద్ధమే జరుగుతుందా? ఒక సెకనులో నిశ్చయం అంటే దృష్టి ద్వారా అద్భుతం. రెండవ నెంబర్ - శ్రేష్ఠ మాట ద్వారా అద్భుతం జరిగినవారు. మూడవ నెంబర్ - వ్యాపారస్తునితో వ్యాపారం చేసినట్లుగా విలువను మాటిమాటికీ తెలుసుకుని ఆ తర్వాత మరజీవ అయినవారు. నాలుగవ నెంబర్ - కొంచెం ప్రాప్తి, స్నేహం, సాంగత్యం, పరివర్తన ఆధారంగా ఇప్పుడే సంశయం మరలా ఇప్పుడే నిశ్చయం ఇలా ఉన్నవారు. ఈరోజు

Created by Universal Document Converter

బాప్‌దాదా ప్రతీ బిడ్డలో ఈ మూడు విషయాలను చూసి ఆత్మిక సంభాషణ చేసుకున్నారు 1. మరజీవ జీవితంలో సదా నిర్విఘ్నంగా తీవ్ర పురుషార్థంలో వెళ్ళేవారు. 2. ప్రాప్తి ద్వారా అనుభవీమూర్తులుగా అయ్యే పురుషార్థీ జీవితం. 3. ఎక్కటం, దిగటం ఈ వేగంతో నడిచే జీవితం. ఈ మూడు జీవితాలు రంగు, రూపు, వేళపై ఆధారపడి ఉన్నాయి.

ఎవరైతే ప్రతి కల్పం యొక్క అతి సమీప ఆత్మలు లేదా పదమాపదభాగ్యశాలి ఆత్మలు ఉంటారో వారి రూపం, రేఖ మరియు వేళ ఏమి ఉంటాయో తెలుసా? అటువంటి వారు సెకనులో చేరుకుంటారు మరియు బాబా వారిగా అయిపోతారు. కల్పపూర్వ భాగ్యం యొక్క ప్రేరణ ఆధారంగా జన్మతోనే బ్రాహ్మణులుగా అవ్వటం కాదు, మేము బ్రాహ్మణులమే, మొదట కూడా ఉన్నాము, ఇప్పుడు కూడా ఉన్నాము అని అనుభవం చేసుకుంటారు. సెకనులో మనది అనేది అనుభవం అవుతుంది. చూసారు మరియు తెలుసుకున్నారు. ఇటువంటి వేళ వారి రూపం, రేఖ ఎలా ఉంటుంది? మొదటి నెంబర్ వారి వేళ గురించి ఇప్పుడు చెప్పాను. వారి రూపం ఏమి ఉంటుంది? జన్మతోనే ఒకే రూపంలో ఉంటారు. శక్తి, శాంతి మరియు సుఖమే కాదు జన్మతోనే అన్ని వారసత్వాలకు అధికారిగా ఉంటారు. ఇలా అన్ని స్వరూపాల యొక్క అధికారం యొక్క అనుభూతిని చేసుకుంటారు. ఎలా అయితే బీజంలో మొత్తం వృక్షం యొక్క సారం నిండి ఉంటుందో అలాగే నెంబర్‌వన్ అంటే బాబా సమాన సమీప ఆత్మలు లేదా నెంబర్‌వన్ వేళ కలిగిన ఆత్మలు సర్వ స్వరూపాల యొక్క ప్రాప్తి యొక్క ఖజానాలను వస్తూనే అనుభవం చేసుకుంటారు. ఇదే స్వరూపం నిజ స్వరూపం అని అనుభవం చేసుకుంటారు. సుఖం యొక్క అనుభవం అవుతుంది, శాంతి అనుభవం అవ్వటంలేదు, శాంతి అనుభవం అవుతుంది కానీ సుఖం, శక్తి యొక్క అనుభవం అవ్వటంలేదు ఇది మొదటి నెంబర్ వేళ వారి అనుభవం కాదు. సెకనులో వారసత్వం తీసుకోవటమనేది వారి వేళ మరియు స్వరూపం.

ఇప్పుడు రేఖ ఏమి ఉంటుంది? నిశ్చయబుద్ధిగా అవ్వాలి, నిశ్చయం చేసుకోవాలి అనేది సంకల్పమాత్రంగా ఉండదు. జన్మతోనే స్వతహాగా నిశ్చయబుద్ధి యొక్క రేఖ ఉంటుంది. ఎలా, అలా అనే విస్తారంలోకి వెళ్ళరు. అలా ఉండేవారము అనే దానిలో ఇలా, అలా అనే ప్రశ్నలే రావు. ఇలా జీవితమంతా తెగిపోని నిశ్చయబుద్ధి యొక్క రేఖ ఇతరాత్మలకు కూడా స్పష్టంగా కనిపిస్తుంది. నిశ్చయ రేఖ యొక్క లైన్ అఖండంగా ఉంటుంది. మధ్య,మధ్యలో ఖండితం అవ్వదు. ఇటువంటి రేఖ కలిగిన వారి మస్తకంలో అంటే స్మృతిలో సదా విజయం యొక్క తిలకం కనిపిస్తుంది. ఇటువంటి రేఖ కలిగిన వారు ఎలా అయితే బ్రాహ్మణుల యొక్క భవిష్య రూపమైన శ్రీకృష్ణుడిని కిరీటధారిగా చూపించారో అలాగే జన్మతోనే సేవ యొక్క బాధ్యతా కిరీటధారులుగా ఉంటారు. సదా జ్ఞానరత్నాలతో ఆడుకునేవారిగా ఉంటారు. సదా స్మృతి మరియు సంతోషమనే ఊయలలో ఊగుతూ జీవితం గడిపేవారిగా ఉంటారు. సదా ప్రతి కర్మలో వరదానీ హస్తం తమపై ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు. ప్రతి దినచర్యలో తమతో సర్వ సంబంధాలతో సమీపంగా మరియు సాకార రూపంలో తోడుని అనుభవం చేసుకుంటారు. స్వతహా యోగులుగా మరియు సహజయోగులుగా ఉంటారు. ఇది నెంబర్ వన్ రూపం, రేఖ, వేళ వారి గుర్తులు. స్వయాన్ని పరిశీలించుకోండి. మొదటి నెంబర్ రూపం, రేఖ, వేళ కలిగిన వారు ఎంతమంది ఉంటారు? 8 మందా లేక 108 మందా? మీరందరు ఎక్కడ ఉన్నారు? ఇప్పుడు కూడా పరివర్తన చేసుకోవచ్చు. చివర వచ్చినా ముందుకు వెళ్ళిపోవచ్చు. ఇప్పుడు కూడా పరివర్తనకు అవకాశం ఉంది. ఇప్పుడింకా

Created by Universal Document Converter

బాగా ఆలశ్యమనే బోర్డ్ పెట్టలేదు.గుప్త పురుషార్థులు రాత్రి, పగలు ఒకే ధృడసంకల్పంతో పురుషార్థం చేసి హైజంప్ చేయగలరు అందువలన ఇప్పుడు కూడా మీ భాగ్యాన్ని నెంబర్‌వన్ చేసుకునేటందుకు పురుషార్థం యొక్క లాటరీ వేస్తే నెంబర్ వస్తుంది. ఏమి చేయాలో అర్థమైందా? చివరి అవకాశం అందువలన జరిగిపోయిందేదో జరిగిపోయింది కనుక భవిష్యత్తుని శ్రేష్టంగా చేసుకోండి అందువలన బాప్‌దాదా అందరికీ మరలా అవకాశం ఇస్తున్నారు ఇక మరలా నిందించకండి. మేము చేయగలము కానీ చేయలేదు, సమయం లభించలేదు, పరిస్థితులు అనుకూలించలేదు అని. ఇప్పుడు కూడా దయాహృదయుడైన బాబా యొక్క దయ అనే చేయి అందరిపైన ఉంది కనుక స్వయంపై స్వయం కూడా దయాహృదయులుగా అవ్వండి. మంచిది.

**ఇలా సదా బాబా యొక్క వరదాలనే హస్తం మీపై ఉన్నట్లు అనుభవం చేసుకునేవారికి, సదా స్వయంపై మరియు సర్వులపై దయాహృయులు, తెగిపోని, అఖండ నిశ్చయబుద్ధి, అఖండ యోగులకు, సదా విజయీ తిలకధారులకు, జన్మతోనే కిరీటధారులకు, ఇలా సదా సింహాసనాధికారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఇష్టదేవతల విశేషతలు......26-12-78

సదా పరమపూజ్యుడు మరియు ఆత్మలను పూజారి నుండి పూజ్య దేవతగా
తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క ఒకే సమయంలో నాలుగు రూపాల యొక్క వంశాన్ని చూస్తున్నారు. మొదటిది, శివవంశం, రెండవది, బ్రహ్మావంశం,మూడవది, దేవతావంశం, నాల్గవది, ఇష్టదేవ వంశం.ప్రతి ఒక్కరి నాలుగు వంశాల యొక్క రూపం బాప్‌దాదా ఎదురుగా స్పష్టంగా ఉంది. భక్తిమార్గంలో శ్రేష్టాత్మలైన మీరే రకరకాల రూపాలలో భక్తులకు ఇష్టదేవతగా అవుతారు. ఈ సమయంలో కూడా మీ భక్తులు మీ ఇష్ట దేవీ,దేవతలన పిలుస్తున్నారు. ఎంతెంతగా ప్రత్యక్షతా సమయం స్పష్టంగా మరియు సమీపంగా వస్తుందో అంతగా మీ అందరి దేవవంశం అంటే రాజ్యవంశం మరియు ఇష్టవంశం ప్రత్యక్షం అవుతూ ఉంటుంది. మేమే ఇష్టదేవతగా అయ్యి అనేక భక్తాత్మల మనోకామనలను పూర్తి చేయాలి అని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే రాజ్యవంశంలో నెంబర్‌వారీగా ఉంటారో అలాగే పూజ్య రూపంలో కూడా నెంబర్‌వారీగా ఇష్టదేవతగా అవుతారు. మేము ఏ ఇష్టదేవత? అనేది మీకు జ్ఞాపకం ఉందా? ఏ దేవీ రూపంలో మీకు పూజ జరుగుతుంది? మీ భక్తిమాలను తెలుసుకుంటున్నారా? ఇప్పుడు ఎవరైతే మీకు సేవలో సహయోగిగా, తోడుగా అవుతారో వారిలో కొద్దిమంది రాజ్యవంశంలోకి వస్తారు, కొద్దిమంది ప్రజలలోకి వస్తారు. ఈ సమయంలో సేవా సహయోగులు మరియు సమీప సహయోగులు మరియు భవిష్యత్తులో ఉన్నత కుటుంబీకులు మరియు ప్రజలు మరియు భక్తిలో ఇష్టవంశీయులు మరియు భక్తులుగా అవుతారు. ఇష్టదేవ వంశావళిని కూడా చూపిస్తారు. మేము రాజ్యవంశీ నుండి ఇష్టవంశీయులమేనా? అని స్వయాన్ని అడగండి. ఏ నెంబర్ యొక్క ఇష్టదేవతలు? కొంతమంది ఇష్టదేవతలకు రోజు పూజ జరుగుతుంది, కొంతమందికి అప్పుడప్పుడు జరుగుతుంది, కొంతమందికి నియమానుసారం యుక్తీయుక్తంగా జరుగుతుంది, కొంతమందికి ఎప్పుడు వస్తే, ఎలా వస్తే


Created by Universal Document Converter

బాగా ఆలశ్యమనే బోర్డ్ పెట్టలేదు.గుప్త పురుషార్థులు రాత్రి, పగలు ఒకే ధృడసంకల్పంతో పురుషార్థం చేసి హైజంప్ చేయగలరు అందువలన ఇప్పుడు కూడా మీ భాగ్యాన్ని నెంబర్‌వన్ చేసుకునేటందుకు పురుషార్థం యొక్క లాటరీ వేస్తే నెంబర్ వస్తుంది. ఏమి చేయాలో అర్థమైందా? చివరి అవకాశం అందువలన జరిగిపోయిందేదో జరిగిపోయింది కనుక భవిష్యత్తుని శ్రేష్ఠంగా చేసుకోండి అందువలన బాప్‌దాదా అందరికీ మరలా అవకాశం ఇస్తున్నారు ఇక మరలా నిందించకండి. మేము చేయగలము కానీ చేయలేదు, సమయం లభించలేదు, పరిస్థితులు అనుకూలించలేదు అని. ఇప్పుడు కూడా దయాహృదయుడైన బాబా యొక్క దయ అనే చేయి అందరిపైన ఉంది కనుక స్వయంపై స్వయం కూడా దయాహృదయులుగా అవ్వండి. మంచిది.

**ఇలా సదా బాబా యొక్క వరదాలనే హస్తం మీపై ఉన్నట్లు అనుభవం చేసుకునేవారికి, సదా స్వయంపై మరియు సర్వులపై దయాహృయులు, తెగిపోని, అఖండ నిశ్చయబుద్ధి, అఖండ యోగులకు, సదా విజయీ తిలకధారులకు, జన్మతోనే కిరీటధారులకు, ఇలా సదా సింహాసనాధికారులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఇష్టదేవతల విశేషతలు......26-12-78

సదా పరమపూజ్యుడు మరియు ఆత్మలను పూజారి నుండి పూజ్య దేవతగా
తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క ఒకే సమయంలో నాలుగు రూపాల యొక్క వంశాన్ని చూస్తున్నారు. మొదటిది, శివవంశం, రెండవది, బ్రహ్మావంశం,మూడవది, దేవతావంశం, నాల్గవది, ఇష్టదేవ వంశం.ప్రతి ఒక్కరి నాలుగు వంశాల యొక్క రూపం బాప్‌దాదా ఎదురుగా స్పష్టంగా ఉంది. భక్తిమార్గంలో శ్రేష్టాత్మలైన మీరే రకరకాల రూపాలలో భక్తులకు ఇష్టదేవతగా అవుతారు. ఈ సమయంలో కూడా మీ భక్తులు మీ ఇష్ట దేవీ,దేవతలన పిలుస్తున్నారు. ఎంతెంతగా ప్రత్యక్షతా సమయం స్పష్టంగా మరియు సమీపంగా వస్తుందో అంతగా మీ అందరి దేవవంశం అంటే రాజ్యవంశం మరియు ఇష్టవంశం ప్రత్యక్షం అవుతూ ఉంటుంది. మేమే ఇష్టదేవతగా అయ్యి అనేక భక్తాత్మల మనోకామనలను పూర్తి చేయాలి అని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే రాజ్యవంశంలో నెంబర్‌వారీగా ఉంటారో అలాగే పూజ్య రూపంలో కూడా నెంబర్‌వారీగా ఇష్టదేవతగా అవుతారు. మేము ఏ ఇష్టదేవత? అనేది మీకు జ్ఞాపకం ఉందా? ఏ దేవీ రూపంలో మీకు పూజ జరుగుతుంది? మీ భక్తిమాలను తెలుసుకుంటున్నారా? ఇప్పుడు ఎవరైతే మీకు సేవలో సహయోగిగా, తోడుగా అవుతారో వారిలో కొద్దిమంది రాజ్యవంశంలోకి వస్తారు, కొద్దిమంది ప్రజలలోకి వస్తారు. ఈ సమయంలో సేవా సహయోగులు మరియు సమీప సహయోగులు మరియు భవిష్యత్తులో ఉన్నత కుటుంబీకులు మరియు ప్రజలు మరియు భక్తిలో ఇష్టవంశీయులు మరియు భక్తులుగా అవుతారు. ఇష్టదేవ వంశావళిని కూడా చూపిస్తారు. మేము రాజ్యవంశీ నుండి ఇష్టవంశీయులమేనా? అని స్వయాన్ని అడగండి. ఏ నెంబర్ యొక్క ఇష్టదేవతలు? కొంతమంది ఇష్టదేవతలకు రోజు పూజ జరుగుతుంది, కొంతమందికి అప్పుడప్పుడు జరుగుతుంది, కొంతమందికి నియమానుసారం యుక్తీయుక్తంగా జరుగుతుంది, కొంతమందికి ఎప్పుడు వస్తే, ఎలా వస్తే


Created by Universal Document Converter

అలా చేసేస్తారు.కొంతమంది చాలా వైభవంగా రకరకాలైన వైభవాలతో పూజ జరుగుతుంది, కొంతమందికి అప్పుడప్పుడు వైభవంగా చేస్తారు. కొంతమంది భక్తుల మాల చాలా పెద్దగా ఉంటుంది, లెక్కలేనంత మంది భక్తులు ఉంటారు మరియు కొంతమందికి కొద్దిమందే భక్తులు ఉంటారు.కానీ బ్రాహ్మణ వంశం నుండి రాజ్యవంశీయులు చిన్న లేదా పెద్ద ఇష్టదేవతగా తప్పకుండా అవుతారు.మీరందరు భక్తులకు ఇష్టులు.

బాప్‌దాదా ఈరోజు అందరినీ ఇష్టదేవీ లేదా ఇష్టదేవ్ రూపంలో నా పిల్లలు ఎంత పూజ్యులు అని చూస్తున్నారు. మీ పూజ్య స్వరూపాన్ని కూడా సదా ఎదురుగా ఉంచుకోండి. ఇష్టదేవతగా అయ్యేటందుకు విశేషంగా 8 విషయాలు స్మృతి ఉంచుకోండి. ఎలా అయితే అష్టశక్తులు స్మృతి ఉంటాయో అలాగే ఇష్టులుగా అయ్యేటందుకు 8 విశేషతలు ఉండాలి. వీటి గురించి మంచిగా తెలుసుకుంటున్నారు కదా! మీ స్మృతిచిహ్న చిత్రాలలో కూడా ఈ విశేషతలు అనుభవం అవుతాయి.

మొదటి విశేషత - ఇష్టదేవతలు సదా దయాహృదయులుగా ఉంటారు. ఏ దయ? ప్రతి ఆత్మను భ్రమించడం నుండి మరియు బికారీ స్థితి నుండి రక్షించే దయ చూపిస్తారు. ప్రతి ఒక్కరిపై దయ చూపిస్తారు. నిష్కామ దయాహృదయులుగా ఉంటారు.కొందరిపై దయ చూపించటం, కొందరిపై చూపించకపోవటమనేది ఉండదు అంటే బేహద్ రూపంలో దయాహృదయులుగా ఉంటారు. వారి దయా సంకల్పంతో ఇతరాత్మలకు తమ ఆత్మికరూపం మరియు ఆత్మ యొక్క గమ్యం సెకనులో స్మృతి వస్తుంది.వారి దయా సంకల్పంతో బికారీలకు సర్వ ఖజానాల మెరుపు కనిపిస్తుంది. భ్రమించే ఆత్మలకు ముక్తి లేదా జీవన్ముక్తి యొక్క ఒడ్డు లేదా గమ్యం ఎదురుగా కనిపిస్తుంది ఇలా దయాహృదయులుగా ఉంటారు.

రెండవ విశేషత - ఇష్టదేవాత్మ సదా సర్వులకు దు:ఖహర్త, సుఖకర్త యొక్క పాత్రను అభినయిస్తుంది. ఇతరుల దు:ఖాన్ని తమ దు:ఖంగా భావించి సహించకుండా ఉండలేరు.దు:ఖాన్ని మరిపించే లేదా దు:ఖీలను సుఖీగా చేసే యుక్తి లేదా సాధనం సదా వారి దగ్గర గారడీ మంత్రంలా ఉంటుంది.

మూడవ విషయం - సదా సంకల్పం, మాట, కర్మ ద్వారా పవిత్రత యొక్క వ్యక్తిత్వం కనిపిస్తుంది.

నాల్గవ విషయం - సదా స్వభావంలో, సంస్కారంలో, నడవడికలో సాధారణంగా ఉంటారు కానీ శ్రేష్టంగా కనిపిస్తారు.

ఐదవ విషయం - ఎలా అయితే మీ జడచిత్రాలను సదా శృంగారంతో చూపిస్తారో అలాగే సర్వగుణాల శృంగారంతో సదా అలంకరించబడి ఉన్నట్లు కనిపిస్తారు.ఒక గుణం యొక్క శృంగారం కూడా లోపంగా ఉండదు.

ఆరవ విషయం - అటువంటి ఇష్ట దేవతల ముఖకవళికలు స్వయం కూడా కమల సమానంగా ఉంటాయి మరియు ఇతరాత్మలను కూడా కమల సమానంగా అతీతంగా మరియు ప్రియంగా చేస్తారు.

ఏడవ విషయం - సదా స్థితిలో అచంచలంగా, అఢోల్‌గా ఉంటారు. ఎలా అయితే మూర్తిని స్థాపితం చేస్తారో అలాగే చైతన్య మూర్తులైన వారు ఏకీరస స్థితిలో ఉంటారు.


Created by Universal Document Converter

ఎనిమిదవ విషయం - వారు సదా సంకల్పం మరియు మాటలో సర్వాత్మల పట్ల వరదానిగా ఉంటారు.నింద లేదా ఫిర్యాదులు చేసేవారికి కూడా వరదానిగా ఉంటారు. నిందించేవారిపై కూడా ఓహో, ఓహో అనే పుష్పాల వర్షం కురిపించేవారిగా ఉంటారు.దీనికి ఫలితంగా ఇష్టదేవతల రూపంలో పూలవర్షం కురిపించుకుంటారు.మహిమ చేసేవారి మహిమ చేయటం సాధారణమైన విషయం కానీ నిందించేవారి మెడలో గుణమాల వేయటమనేది జన్మజన్మలకు వారిని భక్తులుగా నిశ్చితం చేసుకోవటం మరియు వెనువెంట వర్తమాన సమయంలో కూడా సదా సహయోగిగా చేసుకోవటం. ఇది నిశ్చితం అయిపోతుంది.

ఎలా అయితే ఈ రోజుల్లో విశేషాత్మలను స్వాగతం చేసేటప్పుడు మెడలో స్థూల మాల వేస్తారు.మరి మీరు ఏమి చేస్తున్నారు? వేసినవారికి తిరిగి మాల వేస్తారు కదా! అలాగే నిందించేవారికి కూడా మీరు గుణమాల వేయండి అప్పుడు వారు స్వతహాగానే మీ గుణమాల వారు తిరిగి వేస్తారు.ఎలా అయితే మీరు బాబా యొక్క ప్రతి అడుగు, ప్రతి కర్మ యొక్క గుణగానం చేస్తున్నారో అలాగే ఇష్టదేవతలు మరియు మహాన్ ఆత్మలైన మీ యొక్క గుణాలు సదా గానం చేస్తూ ఉంటారు. అంటే ఈ ఇవ్వటమనేది అనేక సార్లు తీసుకోవటం అవుతుంది. ఇష్టదేవతల విశేషతలు అర్థమయ్యాయా? ఇప్పుడు అందరు స్వయాన్ని పరిశీలించుకోండి - ఇష్టదేవ స్వరూపం ఎంత వరకు తయారయ్యింది?అని. మూర్తి తయారైపోయిన తర్వాత పరదా తెరుస్తారు.ఇప్పుడు అందరు తయారైపోయారాలేక కొద్దిమంది తయారవుతున్నారా? మీ భక్తులు సగ సాక్షాత్కారం అయితే రాజీ అవ్వరు అందువలన మీ ఇష్టదేవతా స్వరూపాన్ని సదా అలంకరించుకుని ఉంచుకోండి.ఇప్పుడు ఏం చేయాలో అర్థమైందా?

**ఇలా సదా అలంకరించబడి ఉండే మూర్తులకు, రాజ్యవంశి నుండి ఇష్టవంశి సర్వాత్మలకు, సదా శ్రేష్ట సంకల్పాల ద్వారా వరదానం ఇచ్చేవారికి, సర్వాత్మల పట్ల దయాహృదయులుగా అయ్యి గమ్యాన్ని చూపించేవారికి, ఇలా మహాదాని, వరదాని ఇష్టదేవ శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పరమాత్మ ప్రత్యక్షతకు ఆధారం - సత్యత.....28-12-78

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు...

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని శక్తిసేన మరియు పాండవసేన రూపంలో చూస్తున్నారు.సేనాపతి తన సేనను చూసి హర్షిస్తున్నారు కూడా మరియు వెనువెంట తన సేన యొక్క మహారథీలు మరియు గుఱ్ఱపు సవారీలు ఇద్దరి కర్తవ్యం కూడా చూస్తున్నారు.మహారథీలు ఏమి చేస్తున్నారు మరియు గుఱ్ఱపు సవారీలు ఏమి చేస్తున్నారు అని. ఇద్దరు ఎవరి పాత్ర వారు అభినయిస్తున్నారు. ఇప్పటి వరకు డ్రామానుసారం ప్రతి ఒక్కరు ఏ పాత్ర అభినయించారో అది నెంబర్‌వారీగా మంచిగా ఉంది కానీ ఇప్పుడు ఏమి చేయాలి? మహారథీలు ఇప్పుడు తమ యొక్క ఏ మహావీరతను చూపించాలి? బాప్‌దాదా విశేషంగా మహావీరనీలు మరియు మహావీరుల సేవా పాత్రను చూస్తున్నారు.ఇప్పటి వరకు సేవా క్షేత్రంలో ఎంత వరకు చేరుకున్నారు అని. ఎలా అయితే స్థూల సైన్యం యొక్క సేనాధిపతి దేశపటం ఆధారంగా సేన ఎంత వరకు చేరుకున్నారు,



Created by Universal Document Converter

ఎనిమిదవ విషయం - వారు సదా సంకల్పం మరియు మాటలో సర్వాత్మల పట్ల వరదానిగా ఉంటారు.నింద లేదా ఫిర్యాదులు చేసేవారికి కూడా వరదానిగా ఉంటారు. నిందించేవారిపై కూడా ఓహో, ఓహో అనే పుష్పాల వర్షం కురిపించేవారిగా ఉంటారు. దీనికి ఫలితంగా ఇష్టదేవతల రూపంలో పూలవర్షం కురిపించుకుంటారు. మహిమ చేసేవారి మహిమ చేయటం సాధారణమైన విషయం కానీ నిందించేవారి మెడలో గుణమాల వేయటమనేది జన్మజన్మలకు వారిని భక్తులుగా నిశ్చితం చేసుకోవటం మరియు వెనువెంట వర్తమాన సమయంలో కూడా సదా సహయోగిగా చేసుకోవటం. ఇది నిశ్చితం అయిపోతుంది.

ఎలా అయితే ఈ రోజుల్లో విశేషాత్మలను స్వాగతం చేసేటప్పుడు మెడలో స్థూల మాల వేస్తారు. మరి మీరు ఏమి చేస్తున్నారు? వేసినవారికి తిరిగి మాల వేస్తారు కదా! అలాగే నిందించేవారికి కూడా మీరు గుణమాల వేయండి అప్పుడు వారు స్వతహాగానే మీ గుణమాల వారు తిరిగి వేస్తారు. ఎలా అయితే మీరు బాబా యొక్క ప్రతి అడుగు, ప్రతి కర్మ యొక్క గుణగానం చేస్తున్నారో అలాగే ఇష్టదేవతలు మరియు మహాన్ ఆత్మలైన మీ యొక్క గుణాలు సదా గానం చేస్తూ ఉంటారు. అంటే ఈ ఇవ్వటమనేది అనేక సార్లు తీసుకోవటం అవుతుంది. ఇష్టదేవతల విశేషతలు అర్ధమయ్యాయా? ఇప్పుడు అందరు స్వయాన్ని పరిశీలించుకోండి - ఇష్టదేవ స్వరూపం ఎంత వరకు తయారయ్యింది? అని. మూర్తి తయారైపోయిన తర్వాత పరదా తెరుస్తారు. ఇప్పుడు అందరు తయారైపోయారా లేక కొద్దిమంది తయారవుతున్నారా? మీ భక్తులు సగ సాక్షాత్కారం అయితే రాజీ అవ్వరు అందువలన మీ ఇష్టదేవతా స్వరూపాన్ని సదా అలంకరించుకుని ఉంచుకోండి. ఇప్పుడు ఏం చేయాలో అర్ధమైందా?

**ఇలా సదా అలంకరించబడి ఉండే మూర్తులకు, రాజ్యవంశి నుండి ఇష్టవంశి సర్వాత్మలకు, సదా శ్రేష్ఠ సంకల్పాల ద్వారా వరదానం ఇచ్చేవారికి, సర్వాత్మల పట్ల దయాహృదయులుగా అయ్యి గమ్యాన్ని చూపించేవారికి, ఇలా మహాదాని, వరదాని ఇష్టదేవ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పరమాత్మ ప్రత్యక్షతకు ఆధారం - సత్యత.....28-12-78

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు...

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని శక్తిసేన మరియు పాండవసేన రూపంలో చూస్తున్నారు. సేనాపతి తన సేనను చూసి హర్షిస్తున్నారు కూడా మరియు వెనువెంట తన సేన యొక్క మహారథీలు మరియు గుఱ్ఱపు సవారీలు ఇద్దరి కర్తవ్యం కూడా చూస్తున్నారు. మహారథీలు ఏమి చేస్తున్నారు మరియు గుఱ్ఱపు సవారీలు ఏమి చేస్తున్నారు అని. ఇద్దరు ఎవరి పాత్ర వారు అభినయిస్తున్నారు. ఇప్పటి వరకు డ్రామానుసారం ప్రతి ఒక్కరు ఏ పాత్ర అభినయించారో అది నెంబర్‌వారీగా మంచిగా ఉంది కానీ ఇప్పుడు ఏమి చేయాలి? మహారథీలు ఇప్పుడు తమ యొక్క ఏ మహావీరతను చూపించాలి? బాప్‌దాదా విశేషంగా మహావీరనీలు మరియు మహావీరుల సేవా పాత్రను చూస్తున్నారు. ఇప్పటి వరకు సేవా క్షేత్రంలో ఎంత వరకు చేరుకున్నారు అని. ఎలా అయితే స్థూల సైన్యం యొక్క సేనాధిపతి దేశపటం ఆధారంగా సేన ఎంత వరకు చేరుకున్నారు,


Created by Universal Document Converter

ఎన్ని స్థానాలలో విజయీగా అయ్యారు! అస్త్ర, శస్త్రాలు మరియు సామాగ్రి యొక్క స్టాక్ ఎంత ఉంది, ఇక ముందు లక్ష్యం ఏమిటి! లక్ష్యం యొక్క గమ్యానికి ఎంత దూరంలో ఉన్నారు,ఏ వేగంతో వెళ్తున్నారు అనేది చూస్తారో అలాగే ఈరోజు బాప్‌దాదా కూడా ఆది నుండి ఇప్పటి వరకు చేసిన సేవాపటాన్ని చూస్తున్నారు.ఫలితం ఏమి చూసి ఉంటారు! మహావీర్ లేదా మహావీరినీలు సేవా క్షేత్రంలో ముందుకు వెళ్తున్నారు, అందరి వెంట శస్త్రాలు కూడా ఉన్నాయి, స్థానాలు కూడా పెంచుకుంటూ వెళ్తున్నారు కానీ ఇప్పటి వరకు ఆత్మిక బాంబ్ వేసారు కానీ ఇప్పుడు పరమాత్మ బాంబ్ వేయాలి. ఆత్మిక సుఖం లేదా ఆత్మిక శాంతి యొక్క అనుభూతి, ఆత్మీయత యొక్క అనుభూతి యొక్క రకరకాలైన శస్త్రాలు నెంబర్‌వారీగా సమయానుసారం కార్యంలో ఉపయోగించారు కానీ చివరి బాంబ్ పరమాత్మ బాంబ్ అంటే పరమాత్మ ప్రత్యక్షత యొక్క బాంబ్ వేయాలి. ఎవరు చూసినా, సంపర్కంలోకి వచ్చి విన్నా వారి ద్వారా బాబా వచ్చారు, స్వయంగా సర్వశక్తివంతుని కర్తవ్యం నడుస్తుంది అనే మాట రావాలి.ఇది అంతిమ బాంబ్ దీని ద్వారా నలువైపుల నుండి ధ్వని వస్తుంది ఇప్పుడు ఈ కార్యం మిగిలి ఉంది. ఇది ఎలా జరుగుతుంది మరియు ఎప్పుడు జరుగుతుంది? పరమాత్మ ప్రత్యక్షతకు ఆధారం - సత్యత. సత్యతయే ప్రత్యక్షత. ఒకటి, స్వయం స్థితి యొక్క సత్యత మరియు రెండు సేవలో సత్యత. సత్యతకు ఆధారం- స్వచ్ఛత మరియు నిర్భయత. ఈ రెండు ధారణల ద్వారా సత్యత ద్వారానే ప్రత్యక్షం అవుతుంది.ఏ రకమైన అస్వచ్ఛత అంటే కొద్దిగా అయినా సత్యత మరియు స్వచ్ఛత యొక్క లోపం ఉంటే కర్తవ్యం యొక్క సిద్ధి, ప్రత్యక్షత జరుగదు.

సత్యత మరియు స్వచ్ఛత. సత్యత అంటే ఎవరు, ఏవిధంగా ఉంటామో ఆ స్వతహా స్వరూపంలో స్థితులవ్వాలి, అంటే ఆత్మ యొక్క స్వతహా సత్వప్రధాన స్థితిలో స్థితులవ్వాలి. రజో మరియు తమో ప్రధాన స్థితులు సత్యత యొక్క స్వతహా స్థితులు కాదు.ఇవి సాంగత్యదోషం యొక్క స్థితులు. ఎవరి సాంగత్యం? రావణుడు లేదా మాయ యొక్క సాంగత్యం. ఆత్మ యొక్క సత్యత - సత్వప్రధాన స్థితి. ఇది మొదటి సత్యత. రెండవ విషయం - మాట మరియు కర్మలో కూడా సత్యత అంటే సత్యత యొక్క స్థితి సత్వప్రధానంగా ఉందా లేక రజో మరియు తమో ప్రధానంగా ఉందా? సత్యత అనేదా స్వతహా సంస్కారంగా ఉందా లేక పురుషార్థంతో సత్యతా స్థితిని ధారణ చేయవలసి వస్తుందా? ఎలా అయితే బాబాని సత్యం అని అంటారో అలాగే వాస్తవిక ఆత్మిక స్వరూపం కూడా సత్యం. సత్యతను సత్వప్రధాన స్థితి అని అంటారు ఇటువంటి సత్యత ఉందా!

శుభ్రత అంటే స్వచ్ఛత.కొద్దిగా కూడా సంకల్పం ద్వారా కూడా అశుద్ధత అంటే చెడుని లేదా అవగుణాలను టచ్ చేయకూడదు.ఒకవేళ బుద్ధి లేదా సంకల్పం ద్వారా అయినా స్వీకరించారు అంటే ధారణ చేసారు అంటే దానిని సంపూర్ణ శుభ్రత అని అనరు.ఎలా అయితే స్థూలంగా కూడా ఏ రకమైన మురికిని చూడటం కూడా ఇష్టమనిపించదు, చూడటంతోనే తొలగించేస్తారు అలాగే చెడుని ఆలోచించటం కూడా చెడుని టచ్ చేయటం అవుతుంది. వినటం, మాట్లాడటం మరియు చేయటం ఇలా స్వయమే చెడుని ధారణ చేస్తున్నారు.శుభ్రత అంటే స్వచ్ఛత. సంకల్పంలో కూడా అశుద్ధత ఉండకూడదు.దీనినే సత్యత మరియు శుభ్రత అంటే స్వచ్ఛత అంటారు.రెండవ విషయం, నిర్భయత. నిర్భయత యొక్క పరిభాష కూడా చాలా గుహ్యమైనది.


Created by Universal Document Converter

మొదటి విషయం - మీ స్వభావ, సంస్కారాలలో విజయీగా అవ్వటంలో నిర్భయత. ఏం చేయము, అవ్వటంలేదు, చాలా ప్రబలంగా ఉంది ఇలా అనటం కూడా నిర్భయత కాదు.సంబంధం మరియు సంపర్కంలో సంస్కారాలు కలుపుకోవటం మరియు ఇతరాత్మల సంస్కారాలను పరివర్తన చేయటంలో కూడా నిర్భయంగా ఉండాలి. నడవగలమో లేదో తెలియదు, నిలుపుకోగలమో లేదో, అంగీకరిస్తారో, అంగీకరించరో ఇలా భయంతో ఉండటాన్ని కూడా నిర్భయత అని అనరు. మూడవ విషయం - విశ్వసేవలో అంటే సేవాక్షేత్రంలో వాయుమండలాన్ని మరియు ఇతరాత్మల సిద్ధాంతాల యొక్క పరిపక్వతను చూసి సంకల్పంలో అయినా వారి పరిపక్వత లేదా వాయుమండలం యొక్క ప్రభావం పడటం కూడా భయం.వారు గొడవ చేస్తారు, అలజడి అయిపోతుంది ఇలా కూడా ఆలోచించకూడదు దీనిలో కూడా నిర్భయంగా ఉండాలి. ఆత్మ జ్ఞానులైన మీ కాండం ద్వారా వచ్చిన శాఖలు వారు తమ అల్పజ్ఞ మాన్యతలలో నిర్భయంగా ఉంటున్నారు, అల్ప మతాన్ని ప్రత్యక్షం చేయటంలో నిర్భయంగా ఉంటున్నారు. అసత్యాన్ని సత్యంగా ఋజువు చేయటంలో అటలంగా, అచంచలంగా ఉంటున్నారు. మరి సర్వజ్ఞుడైన బాబా యొక్క శ్రేష్ఠమతం లేదా అనాది,ఆది సత్యాన్ని ప్రత్యక్షం చేయటంలో సంకోచించటం కూడా భయం. శాఖలు చలించేవిగా ఉంటాయి కానీ కాండం స్థిరంగా ఉంటుంది. శాఖలు నిర్భయంగా ఉంటున్నాయి, కాండం చలిస్తుంది అంటే దీనిని ఏమంటారు! అందువలన ప్రత్యక్షతకు ఆధారమైన స్వచ్ఛత మరియు నిర్భయతను పరిశీలించుకోండి. దీనినే సత్యత అని అంటారు. ఈ సత్యత ఆధారంగానే ప్రత్యక్షత జరుగుతుంది. అందువలనే అంతిమ శక్తిశాలి బాంబ్ పరమాత్మ ప్రత్యక్షత ఇంకా ప్రారంభం అవ్వలేదు.ఇప్పటి వరకు ఫలితంలో రాజయోగి ఆత్మలు శ్రేష్ఠం, రాజయోగం శ్రేష్ఠం, కర్తవ్యం శ్రేష్ఠం, పరివర్తన శ్రేష్ఠం అనేది ప్రత్యక్షం అయ్యింది కానీ నేర్పించేవారు డైరెక్ట్ సర్వశక్తివంతుడు, జ్ఞానసూర్యుడు సాకార సృష్టిపై ఉదయించారు ఇది కూడా ఇప్పుడు గుప్తంగా ఉంది. పరమాత్మ బాంబ్ యొక్క ఫలితం ఏముంటుంది!

విశ్వంలో సర్వాత్మలకు అల్పకాలిక తోడులన్నీ సమాప్తి అయ్యి ఒకే బాబా యొక్క తోడు అనుభవం అవుతుంది.ఎలా అయితే విజ్ఞాన సాధనాలైన బాంబుల ద్వారా దేశ, విదేశాలు సమాప్తి అయిపోయి మొదటి దృశ్యం ఏదీ కనిపించదు.అన్నీ సమాప్తి అయిపోతాయి అలాగే ఈ అంతిమ బాంబ్ ద్వారా సర్వ అల్పకాలిక సాధన రూపి సాధనాలు సమాప్తి అయ్యి ఒకే యదార్థ సాధన అయిన రాజయోగం ద్వారా ప్రతి ఒక్కరి మధ్యలో బాబా ప్రత్యక్షం అవుతారు. విశ్వంలో విశ్వపిత స్పష్టంగా కనిపిస్తారు.ప్రతి ధర్మంలో ఆత్మ ద్వారా మా తండ్రి హిందువులకు, ముస్లింలకు తండ్రి కాదు, అందరికీ తండ్రి అనే మాట వస్తుంది.దీనినే పరమాత్మ బాంబ్ ద్వారా అంతిమ ప్రత్యక్షత అని. ఇప్పుడు ఏమి చేస్తున్నారు మరియు ఏమి చేయాలి అనే ఫలితం విన్నారు కదా! ఇప్పుడు ఈ సంవత్సరం పరమాత్మ బాంబ్ వేయండి. బాబాని స్వచ్ఛత మరియు నిర్భయత ఆధారంగా సత్యత ద్వారా బాబాని ప్రత్యక్షం చేయండి. మంచిది.

**సదా బాబాని విశ్వం ముందు ప్రత్యక్షం చేసేవారికి, సదా నిర్భయులుగా, సదా ఒకే ధ్వనిలో నిమగ్నమై ఉండే సహజ రాజయోగులకు,అంతిమ సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేవారికి అంటే సర్వాత్మల మనోకామనలను పూర్తి చేసేవారికి, బాబా సమానంగా దయాసాగరులుగా ఉండేవారికి, దయాహృదయులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter